తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
19-8-2017 శనివారం సంపుటి :23 సంచిక : 199 పేజీలు :12 వెల : 5.00

అవినీతి తగ్గింది!

ఎన్‌సిఐఆర్‌ఎ 2017 సర్వేలో 19వ ర్యాంకు

కొత్త మద్యం, ఇసుక పాలసీలపై ప్రజల్లో సంతృప్తి

ఉద్యోగాల కల్పనలో ముందడుగు

ప్లానింగ్ కమిషన్ వైస్‌చైర్మన్ కుటుంబరావు వెల్లడి



విజయవాడ, ఆగస్టు18 ప్రభాతవార్త: రాష్ట్రంలో అవినీతి గణనీయంగా తగ్గిందని, ఎన్‌సిఐఆర్‌ఎ 2017 సర్వేలో దేశంలో ఏపీ 19స్థానంలో నిలించిందని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు తెలిపారు. సచివాలయంలోని 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో, పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి అడ్డుకట్ట వేస్తూ, పారదర్శకతకు, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇదే విషయం ఎన్‌సిఆర్‌ఐఆర్ సర్వేలో వెల్లడించిందన్నారు. ఈ సర్వేలో ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచిందన్నారు. వచ్చే ఏడాది ఈ ర్యాంకు మరింత తగ్గి 24స్థానానికి ఏపీ వచ్చే అవకాశం ఉందన్నారు. పరిష్కార వేదిక 1100 పేరుతో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు రాష్ట్రంలో అవినీతికి అడ్డుకట్ట వేసిందన్నారు. అయితే, ఎన్‌సిఐఆర్‌ఎ 2016లో ఏపీకి 3వ ర్యాంకు వచ్చిందన్నారు. 12నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, 4నెలల టీడీపీ ప్రభుత్వ పాలన ఆధారంగా ఆ ర్యాంకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకున్న అవినీతి కారణంగా 2016లో ఏపీకి 3వ ర్యాంకు వచ్చిందన్నారు. ఈ విషయం పట్టించుకోకుండా కేవలం అవినీతిలోఏపీకి 3వ ర్యాంకు వచ్చిందంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు, పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రప్రసాద్ లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపణలు చేశారన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి 19వ ర్యాంకు రావడంపై ఎందుకు ఆ పార్టీ స్పందించడంలేదని కుటుంబరావు ప్రశ్నించారు. అవినీతిలో ఆయా రాష్ట్రాలకు నేతలపై ఉన్న కేసులు, పాలనలో ఉన్న అవినీతి తదితర అంశాలను పరిగణలోనికి తీసుకుని ర్యాంకులు కేటాయిస్తారన్నారు. 2017లో 19వ ర్యాంకు కంటే ఏపీకి మరింత తక్కువ ర్యాంకు వచ్చి ఉండేదన్నారు. జగన్‌పై ఉన్న కేసులతో పాటు రాష్ట్రంలో అమలవుతున్న పలు ప్రాజెక్టులపై ప్రతిపక్ష నేతలు లేఖలు రాయడం వల్ల ర్యాంకు పెరిగిందన్నారు. ఆర్థిక ఉగ్రవాదానికి అంబాసిడర్‌గా ప్రతిపక్షనేత జగన్ ఉన్నారన్నారు. అభివృద్ధికి అంబాసిడర్‌గా సీఎం చంద్రబాబు ఉన్నారని, ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పెద్దలు కూడా గ్రహించారన్నారు. చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలిగాయన్నారు. ప్రతిపక్ష నేతల సిఫార్సుల మీద కూడా ఎందరో ఉద్యోగాలు పొందారన్నారు. దీన్ని మరిచి, ఉద్యోగాలు రాలేదని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రతిపక్ష నేతలను ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతికి అడ్డుకట్ట వేయడంలో భాగంగా ప్రజా పరిష్కార వేదిక 1100ద్వారా వచ్చే ఏడాది రాష్ట్రంలో అవినీతి మరింతగా తగ్గే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో 1100వచ్చే ఫిర్యాదుల సమస్యల పరిష్కారానికి గడువు విధించనున్నామన్నారు. గడువులోగా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపకుంటే, సిటిజన్ ≫2

నిర్ణీత సమయానికి 'పోలవరం' రెడీ

ప్రాజెక్టు పనులు సంతృప్తికరమన్న పార్లమెంటరీ కమిటీ

పోలవరం, ఆగస్టు 18 ప్రభాతవార్త : రాష్ట్రంలో జరుగుతున్న పోలవరం ప్రాజెక్టు పనులు సంతృప్తికరంగావున్నాయని 2019నాటికి రాష్ట్రం నిధులు, జలాలను సాధించి ఘనత పొందుతుందని జలవనరుల పార్లమెంటరీ స్టాడింగ్‌కమిటీ చైర్మన్ హుకుంసింగ్ అన్నారు. శుక్రవారం కమిటీ సభ్యులు 9మంది పట్టిసీమ, పోలవ రంప్రాజెక్టులను సందర్శించారు. పోలవరం ప్రాజెక్టు పనులను ≫2



శుక్రవారం పోలవరం ప్రాజెక్టుగేట్ల వద్ద పరిశీలన జరుపుతున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసభ్యులు

నీటి నిర్వహణ భేష్



శుక్రవారం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రాజెక్టుల నిర్మాణాలు సంతృప్తికరం

సిఎం చంద్రబాబు ముందుచూపు అందరికి ఆదర్శం

పోలవరం పనులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సంతృప్తి

విజయవాడ, ఆగస్టు18 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో నీటి నిర్వహణకు చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు అద్భుతమని పోలవరం ప్రాజెక్టు పనుల్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన జలవనరుల విభాగం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కొనియాడింది. జలవనరుల సంరక్షణ, సమర్థ వినియోగం విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుచూపు దేశానికే ఆదర్శమని కితాబిచ్చింది. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రితో హుకుంసింగ్ నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. పోలవరం పనులు సాగుతున్న తీరు, ప్రాజెక్టు పురోగతిపై కమిటీ సభ్యులకు జలవనరులశాఖ అధికారులు వివరించగా, ప్రతి సోమవారం పోలవరంపై సమీక్ష నిర్వహిస్తున్నామని, ప్రతి నెలా మూడో సోమవారం ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలి స్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పోలవరం నిర్మాణం శరవేగంగా ముందుకు సాగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలవరం పనులపై పార్లమెంటరీ కమిటీ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి పర్సునల్ ఇన్‌స్పెక్షన్ జరిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులను ముఖ్యమంత్రి కోరారు. తాము అధికారంలోకి వచ్చాక దేశంలోనే తొలిసారిగా నదుల అనుసంధానికి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీకారం చుట్టామని చెప్పిన ముఖ్యమంత్రి ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు భారతదేశంలో అన్ని నదుల అనుసంధానం జరగాల్సి వుందన్నారు. నదుల అనుసంధానంతో రాష్ట్రాల మధ్య జలవివాదాలకు తెరపడుతుందని, ఇందుకోసం పార్లమెంటరీ కమిటీ కృషి చేయాలని సూచించారు. అలాగే దేశమంతా భూగర్భ జలాల పెంపుపై దృష్టిపెట్టాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ జలాల పెంపు కోసం దేశంలో ఎక్కడా లేనట్టుగా సుమారు 5లక్షల వరకు పంటకుంటలు ఏర్పాటు చేశామని, మరో 5లక్షల ≫2



పళని, పన్నీర్ మధ్య ఇక సయోధ్య

విలీనానికి సిద్ధమైన అన్నాడిఎంకె వర్గాలు

పదవుల పంపకాలు పూర్తి

తమిళ రాజకీయం కొత్త మలుపు

చెన్నై, ఆగస్టు 18 ప్రభాతవార్త: తమిళనాడు రాజకీయాలు క్లైమాక్స్‌కు చేరాయి. జయలలిత నివాసమున్న పోఎస్ గార్డెన్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని స్మారక కేంద్రంగా ప్రకటించాలనే పన్నీర్ డిమాండ్‌ను తమిళనాడు మఖ్యమంత్రి అంగీకరించి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మంత్రులు పన్నీరు సెల్వం స్వగృహానికి వెళ్ళి చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి కూడా పార్టీ నేతలు, మంత్రులతో సమావేశమై విలీన ప్రక్రియకు వారిని సన్నద్ధం చేశారు. కాగా పన్నీరు ≫2

విద్యుత్ నష్టాలకు కాలం చెల్లు

నష్టాల అదుపులో మన రాష్ట్రం ఆదర్శం

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ భవానీప్రసాద్

ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో ఎనర్జీ ఎఫీషియన్సీ విధానం

రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్

విశాఖపట్నం, ప్రభాతవార్త విద్యుత్ సరఫరా నష్టాలను అదుపులో పెట్టడంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ జి.భవానీ ప్రసాద్ పేర్కొన్నారు. ఏ.పి.ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపుపై ఏర్పాటుచేసిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా భవానీప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ ఆదా నిమిత్తం అనేక సంస్కరణలను చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా తక్కువ విద్యుత్ ఖర్చయ్యే వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నదన్నారు. ఎల్‌ఈడి బల్బులను వినియోగదారులందరికీ పంపిణీ చెయ్యడం, స్టార్ రేటింగ్ ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు, ట్యూబ్‌లైట్లును వినియోగించేలా ప్రచారం చేయడం జరుగుతుండడం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సౌకర్యం



శుక్రవారం సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్

అందాలనేది విద్యుత్ నియంత్రణ మండలి ధ్యేయమన్నారు. ఇందుకోసం విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తాము ఆదేశించామన్నారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రోత్సహించడం వల్ల నేడు అందరికీ విద్యుత్ పథకం విజయవంతంగా ముందుకు సాగుతున్నదన్నారు.

విద్యుత్ పొదుపు మార్గాలను అనుసరించడం, ప్రోత్సహించడం ద్వారా అందరికీ అన్ని వేళలా విద్యుత్ సరఫరా చేసే అవకాశం కల్గుతుందని అన్నారు. దీనిని అమలు చేసేందుకు ఈస్ట్రన్ పవర్, సధరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమైనవన్నారు. విద్యుత్ సేవలు పూర్తిస్థాయిలో అందేందుకు సిబ్బంది అవసరం మరింత ఉందన్నారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ మాట్లాడుతూ మహా విశాఖ నగరపాలకసంస్థ పరిధిలో సుమారు 90 వేల ≫2



విశాల్ సిక్కా

ఇన్ఫోసిస్‌లో ముసలం!

విశాల్ సిక్కా రాజీనామా

30వేల కోట్ల నష్టం

మార్కెట్లను కుదిపేసిన ఇన్ఫీ వివాదం

తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలకు రాజీనామాతో ఇన్ఫోసిస్ సిఇఒ విశాల్ సిక్కా జవాబు చెప్పారు. శుక్రవారం హటాత్తుగా తాను రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తేలడం ఆయన ఇన్ఫోసిస్ బోర్డు డైరెక్టర్లకు పంపించిన ఈమెయిల్ రాజీనామా ఆమోదం పొందడం చకచకా జరిగిపోయాయి అంతేకాకుండా కంపెనీ లో ఇకపై ఆయన ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నట్లు కూడా కంపెనీ ప్రకటించింది.

వివరాలు 3లో

అర్చకుల వేతనాలు తగ్గవు

అపోహలు సృష్టించే శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

అర్చక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు18 ప్రభాతవార్త: అర్చకుల సంక్షేమానికి తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని, ఇందులో ఎటువంటి అపార్థాలు, అపోహలు అవసరంలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం తనను కలిసిన అర్చక ప్రతినిధులతో మాట్లాడుతూ ఎవరి వేతనాలనూ తగ్గించే సమస్యే లేదని, ఇందుకు తాను భరోసా ఇస్తున్నానని, అర్చకుల్లో, ధార్మిక ఉద్యోగుల్లో ప్రభుత్వం మీద అపోహలు సృష్టించే శక్తులపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. రూ.10వేల వేతనం పొందుతున్న ధార్మిక సిబ్బందికి వేతనం తగ్గించే సమస్యేలేదని, అసలు వేతనాలు తగ్గించాలన్న ఆలోచనే తమకు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పనిగట్టుకుని ఇటువంటి ప్రచారాలు చేస్తున్న శక్తులను ఓ కంట కనిపెట్టి ఉండాలని చంద్రబాబు అన్నారు. దైవాలకు నైవేద్యాలు సమర్పిస్తూ, దూపదీపాలతో ఆరాధిస్తూ జన శ్రేయస్సు కోరే అర్చకులు పేదరికంలో ఉండటం తమను కలిచివేసిందన్నారు. అందుకే తాము చొరవ తీసుకుని రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మాదాయశాఖ పరిధిలో అర్చకులకు నెలకు కనీసం రూ.5,000లకు తగ్గకుండా కనీస వేతనం చెల్లించే విధంగా జీవో తెచ్చిన అంశాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అర్చక, ఉద్యోగుల జీతం, పారితోషిక నిధికి సంబంధించి మూలనిధిపై వచ్చిన వడ్డీనుంచి చెల్లించామన్నారు. తిరిగి గత ఏడాది జనవరి నుంచి వేతనాలను రూ.10,000కు పెంచినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 923మంది ధార్మిక సిబ్బందికి పారితోషిక నిధి నుంచి నెలకు రూ.10వేల వేతనాన్ని చెల్లిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఆదాయవనరులు ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న 535మంది ధార్మిక సిబ్బందికి దేవాలయ నిధుల నుంచి నెలకు రూ.10,000కనీస వేతనం చెల్లించాలని ఆదేశించామన్నారు. రూ.10వేల వేతనం పొందుతున్న ధార్మిక సిబ్బంది రాష్ట్రంలో 1,458మంది ఉన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయ వనరులు లేక కనీస వేతనం పొందని ధార్మిక సిబ్బంది విషయంలో దూపదీప నైవేద్య పథకం ద్వారా లేదా, పారితోషిక నిధి నుంచి రూ.5,000చెల్లించడంపై మాత్రమే గతంలో అర్చకులతో చర్చలు జరిగాయన్నారు. ఇదిలా ఉంటే తమకు ఆరోగ్యకార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అర్చక ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన అర్చక ప్రతినిధులతో అత్తలూరి అక్షయలింగ శర్మ, వైఎస్‌ఆర్‌కె ప్రసాద్, అంగర రాంబాబు ఉన్నారు.



ఎడారిగా దర్శనం ఇస్తున్న స్వర్ణముఖి బ్యారేజి

ఎడారిగా మారిన స్వర్ణముఖి బ్యారేజి

ఆందోళనలో రైతన్నలు

2లో

నీటి నిర్వహణ భేష్

≫ పంటకుంటలు తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. సాంకేతిక సాయంతో రాష్ట్రంలో భూగర్భజలాలు, వర్షపాతం, వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, అందుకు అనుగుణంగా సమర్థవంతమైన జలవనరుల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో కోటి ఎకరాల్లో ఉద్యానవనాల సాగును చేపట్టాలని, కోటి ఎకరాలకు సూక్ష్మ సేద్యాన్ని అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సిద్ధాంత్‌మొహాపాత్ర అపరూప పొద్దార్, వి,సత్యభాను, రాపోలు ఆనందభాస్కర్, ప్రదీప్ తంటా బలీ ్వందర్ సింగ్ భుందేర్, ఏపీ సింగ్, హర్షవర్ధన్ సింగ్ దుంగార్పూర్, జలనవరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీలు మాగంటి మురళీ మోహన్, మాగంటి వెంటేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం కమిటీ సభ్యులు విజయవాడ నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయల్దేరి వెళ్లారు. పోలవరం ప్రాజెక్టు పనులతోపాటు పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం తోటపల్లి ప్రాజెక్టు సందర్శించి, సమీక్ష నిర్వహించనున్నారు.

'పోలవరం' రెడీ

≫ చూసాక హుకుంసింగ్ మాట్లాడారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఆయన ముందుచూపు దేశానికి ఎంతో ఆదర్శమన్నారు. కమిటీ ఈ ప్రాజెక్టును సందర్శించే సమయంలో విపరీతంగా వర్షం ఉండడంతో కొంత ఇబ్బంది పడ్డారు. రాజమండ్రి ఎంపి మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ కమిటీ సభ్యులకు ముందుగా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టు పనులకు సంబందించి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. స్వయంగా ప్రాజెక్టును సందర్శించాక కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసారని తెలిపారు. ప్రాజెక్టు 2019 నాటికి పూర్తి కాగలదని 2018లో కొంత మేర గ్రావిటీ ద్వారా నీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ముఖ్యమంత్రి చూపిన శ్రద్ధను వివరించారు. ప్రాజెక్టును సిఎం 37 సార్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించారని 18 సార్లు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని స్వయంగా వచ్చి పరిశీలించడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోది, కేంద్ర జలవనరుల శాఖా మంత్రి ఉమా భారతి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును నిర్ణీత గడువుకు పూర్తిచేయాలని సమున్నత లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ప్రాజెక్టు ఉద్యోగులు కూడా ఇదే దృక్పదంతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రాజెక్టులో స్పిల్‌వే కాంక్రీటు పనులను, రేడియల్ గేట్ల తయారి పనులను పార్లమెంటరీ కమిటీ సభ్యులు చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ బృందం ఆంధ్రప్రదేశ్‌తో పాటు పంజాబ్, ఛండీఘర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో క్షేత్ర పరిశీలన చేసి వివిధ జలవనరుల ప్రాజెక్టులను పరిశీలించడం జరుగుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రావల్సిన నిధులను మంజూరు చేయడంలో స్టాడింగ్ కమిటీ పర్యవేక్షణ ఎంతో ఉపయోగపడుతుందని మాగంటి వెంకటేశ్వరరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు భూసేకరణకు సంబందించి సమాచారాన్ని నిర్వాసుతుల విషయంలో తీసుకున ్న చర్యలను జిల్లాకలెక్టర్ కాటంనేని భాస్కర్ వివరించారు. కమిటీ సభ్యులు వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్టును సందర్శించారు. కమిటీ వెంట చైర్మన్ హుకుంసింగ్, మాగంటి మురళీధర్, వి. సత్యభామ, అపూరూపకొద్దార్, సర్దార్ బల్వీందర్, యస్. గుహందర్, హర్షవర్ధన్ సింగ్ దుంగార్ పూర్, రాపోలు ఆనంద భాస్కర్, ప్రదీప్ తమటా, డాక్టర్ సిద్దాంత్ మహోపాత్ర, రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖా మంత్రి పీతాని సత్యనారాయణ, ఏలూరు పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి తగ్గింది!

≫ చార్టర్ మాదిరిగా సదరు అధికారిని హెచ్చ రికలు జారీ చేస్తామన్నారు. అధికారుల్లో జవాబు దారీతనం పెరిగేలా చర్యలు తీసుకుం టామన్నారు. ఇకపై ప్రభుత్వం చేస్తున్న సర్వే వివరాలను బహిరంగం పర్చాలని, మీడియా కూడా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశిం చారన్నారు. మద్యం, ఇసుక పాలసీలపై ప్రజలు సంతృప్తి కరంగా ఉన్నారని 1100ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయం ద్వారా వెల్లడించారన్నారు.

ఇక సయోధ్య

≫ వర్గం కూడా ప్రత్యేకంగా సమావేశమై తాజా పరిస్థితిపై సమిక్షించారు. తమ డిమాండ్లను ముఖ్యమంత్రి అంగీకరించినందున స్వర్గీయ జయలలిత విధానాలను తమిళనాడులో కొనసాగించేందుకు రెండు వర్గాలు విలీనం కావడమే ప్రధానమని తన సహచర నేతలకు పన్నీర్ సెల్వం వివరించడంతో అందరూ ఈ నిర్ణయానికి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరో వైపు ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులతో సమావేశమైన తర్వాత అందరిని జయ సమాధి వద్దకు రమ్మని చెప్పారు. ఇరువర్గా నేతలు మెరినా బీచ్‌కు చేరుకున్నారు. ఇదిలాఉండగా శశికళ వర్గం కూడా ఈ విలీన ప్రక్రియను ఒకవైపు గమనిస్తూ పావులు కదిపింది. తమకు మద్దతిచ్చే నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. అంతకు ముందు శశికళ సమీప బంధువు అయిన దినకరన్ జైలు వెళ్లి మధ్యాహ్నం శశికళతో సమావేశమయ్యారు. అధికారపార్టీ చేసిన నిర్ణయాలను శశికళకు ఆయన వివరించినట్లు తెలిసింది. శశికల నాలుగు సంవత్సరాల పాటు అవినీతి కేసులో జైలు శిక్ష అను భవించాల్సి ఉంది. దాదాపు 19 మంది ఎమ్మెల్యేలు ప్రైవేటు హోటల్‌లో సమావేశమై శశికళకు మద్దతుగా నిలవాలని నిర్ణయించినట్లు ప్రచారం జరిగింది. శుక్రవారం శశికళ 62వ జన్మదినోత్సవం జైలులోనే జరుపుకుంది.' మా వ్యూహాలను బహిరంగపర్చం, మా శాసనసభ్యులు తగిన సమయంలో చురుకుగా తమ కార్యక్రమాలను నిర్వర్తి స్తారు అని దినకరన్ బెంగళూరులో విలేకరులకు తెలిపారు.

వారం - వర్జ్యం
19-8-2017 శనివారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
త్రయోదశి తె. 3.56
పునర్వసు రా. 7.31
రా. ఉ. 9.00-10.30
వ. ఉ. 8.14-9.44
వ. తె. 3.02-4.32

విద్యుత్ నష్టాలకు కాలం చెల్లు

≫ వరకు ఎల్ఈడి వీధిదీపాలను అమర్చే ప్రాజెక్టు చేపట్టగా 40 శాతం వరకు విద్యుత్ ఛార్జీలు ఆదా అయ్యాయన్నారు. దేశంలోనే తొలిసారిగా ఈ ఎల్ ఈడి బల్బుల వీధిదీపాల పథకాన్ని విశాఖలో చేపట్టడం జరిగిం దన్నారు. ఇక్కడ చక్కని ఫలితాలను అందుకోగల్గామని తెలిపారు. వ్యవసాయ సోలారు పంపుసెట్ల పథకానికి చక్కని స్పందన లభి స్తున్నదన్నారు. కోట్లాది రూపాయలు, విద్యుత్ ఆదా అవుతున్న దన్నారు. ఈ విధానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఎనర్జీ ఎఫీషి యన్సీ కార్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ కార్యదర్శి పంకజ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సలహాదారులు రంగ నాథన్‌లు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, ఎనర్జీ ఎఫీషియన్సీ వస్తు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెంచడం అవస రమన్నారు. విద్యుత్ పొదుపుతోనే దేశ ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుంది. కావున దీనిపై ఎప్పటికప్పుడు సమిష్టి సమీక్షలు అవసరమన్నారు. ఈస్టన్ పవర్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎం.నాయక్ ఎనర్జీఎఫీషియన్సీలో సంస్థ సాధిస్తున్న ప్రగతిని గురించి వివరించారు. ఏ.పి.కన్సర్వేషన్ మిషన్ చీఫ్ ఎగ్జిక్యుటీవ్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో బిఇఇ డైరెక్టర్ జనరల్ అభయభక్రీ, మేఘాలయ ఎనర్జీ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.రావు, ఈపీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేషుకుమార్, టివిఎస్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యుత్ నిపుణులు హాజరైన ఈ సదస్సులో విద్యుత్ పొదుపు గురించి వేసిన లఘుచిత్రాలు తమిళభాషలో ఉండడంతో అత్యధిక శాతం ప్రతినిధులకు సారాంశం పూర్తి స్థాయిలో అర్థంకాక తెల్లమొహం వేశారు.

23న నంద్యాల నియోజకవర్గ పరిధిలో వేతనంతో కూడిన సెలవు

సిఎస్ దినేష్‌కుమార్

విజయవాడ, ఆగస్టు18 ప్రభాతవార్త: ఈ నెల 23వ తేదీన కర్నూల్ జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అదేశాలను అనుసరించి ఆ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 23వ తేదీ బుధవారం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఆ నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, ఇతర సంస్థలు పనిచేసే ఉద్యోగులు వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఆరోజున వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ ఆయన ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్ ఎక్స్ట్ర ఆర్డినరీ గెజిట్‌లో కూడా ప్రచురించడం జరుగుతుందని సిఎస్ దినేష్‌కుమార్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎడారిగా మారిన స్వర్ణముఖి బ్యారేజి

నెల్లూరు (వాకాడు),ఆగస్టు 18 ప్రభాతవార్త: గలగలపారే నీటి శబ్దాలతో పచ్చని పైరుచేలు రైతన్నలకు ఎంతగానో ఆశాజనకంగా వున్న వాకాడు స్వర్ణముఃబ్యారేజి నేడు ఎండిపోయి ఎడారిని తలపిస్తూ అన్నదాతలకు కన్నీరు తెప్పి స్తోంది. వాకాడు స్వర్ణముఖి బ్యారేజి సుమారు 10వేల ఎకరాలు ఆయకట్టుగా వుంది. దీని ద్వారా కోట, వాకాడు మండలాల రైతులు మూడు పంటలు పుష్కలంగా పండించుకునేవారు. దీంతో రైతన్నలు సుఖసంతోషాలతో వుండేవారు. అదే రైతన్నలు నేడు నెలకొన్న తీవ్రవర్షాభావం, కరువు పరిస్థితి దృష్ట్యా కొన్నేళ్లుగా మూడు పంటలు కాదుగదా కనీసం ఒక పంటను కూడా పండించలేని స్థితి దాపురించింది. దీంతో అన్నదాతలు అప్పుల బాధతో దిగాలు చెందుతున్నారు. అప్పట్లో ఈప్రాంత రైతన్నలు, పల్లె ప్రాంతాలు పచ్చగా ఉండాలన ్న సంకల్పంతో వాకాడు గ్రామానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి డ్రీమ్ ప్రాజెక్టుగా నాటి రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా తొలిప్రాజెక్టుగా ఈ బ్యారేజి కం బ్రిడ్డి నిర్మాణం 2007లో పూర్తిచేసి అన్నదాతలకు అంకితం చేసారు. దీని వల్ల కోట, వాకాడు మండలాలకు చెందిన వేల ఎకరాలు బీడు భూములు సైతం పంటభూములగా మారాయి. ఎటు చూసినా భూమికి పచ్చని రంగువేసినట్లుగా పంట పొలాలు కన్పించాయి. గత మూడేళ్లుగా ఈ ప్రాంత రైతులు అష్టకష్టాలు పడి వ్యవసాయం చేస్తున్నా సరైన దిగుబడిలేక నష్టాలు బారిన పడుతున్నారు. రాను రాను వర్షాభావ పరిస్తితులు తీవ్ర రూపం దాల్చడంతో స్వర్ణముః నదిలోకి వచ్చి చేరే చిత్తూరు, నెల్లూరు జిల్లాలో వర్షాలు పడడం తగ్గిపోయాయి. సహజంగా స్వర్ణముః నది పుట్టిన చిత్తూరు జిల్లాలోనే వర్షాలు పడకపోవడంతో నదిలో ప్రవాహం లేక వెలవెలపోతుంది. స్వర్ణముఖి బ్యారేజి ఏర్పాటు చేసి కనీసం తెలుగుగంగ నీటిని స్వర్ణముఖి నదిలో మళ్లించే విధంగానిర్ణయాలు తీసుకున్నప్పటికీ ప్రస్తుతం తెలుగుగంగలో నీటినివదలడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఫలితంగా స్వర్ణముః నదిలో నీటి చుక్క కూడా లేకుండా మోడు బోతుంది. ఒక నాడు నీటి ప్రవాహం సమయంలో పచ్చగా వుండే రైతులు ప్రవాహం లేక వ్యవసాయానికి సరైన సాగు నీరు అందక రైతులునానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో కూడా కరువు తప్పదన్నట్లుగా వుట్టిపడుతుంది. స్వర్ణముఖిబ్యారేజిలో నీరు ప్రవాహంతో గలగలాడాల్సి వుండగాప్రస్తుతం పిచ్చిపిచ్చిమెక్కలు, గడ్డితో నిండిపోయి వుంది.. దీంతో సేద్యపు నీటి కోసం రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాలతీరప్రాంతాలలో కనీసం సాగు నీరు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక నైనా తెలుగుగంగ నీటిని వాకాడు బ్యారేజికి అనుసందానం చేసిన ప్రక్రియ వేగవంతం చేసి సేద్యపు నీరు అందించాల్సిందిగా ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



శుక్రవారం నంద్యాలలో ఎన్నికల ప్రచారం చేస్తూ అభిమానులతో సెల్ఫీ దిగుతున్న వైఎస్సార్సీ అధినేత జగన్

బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గంటా

అమరావతి, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా విజయనగరం పట్టణానికి చెందిన గంటా హైమావతి నియమితులయ్యారు. ఆమెతో పాటు కమిషన్ సభ్యులుగా మరో ఆరుగురిని నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పి.వి.వి.ప్రసాద్ (శ్రీకాకుళం), వి.ఎస్.వి.కృష్ణకుమార్ (విజయవాడ), వి.గాంధీబాబు (తూర్పుగోదావరి జిల్లా), కేసలి అప్పారావు (విజయనగరం), వై.రాజేశ్వరమ్మ (నంద్యాల), పి.పద్మలత (గుంటూరు) సభ్యులుగా నియమితులయ్యారు. వీరంతా బాలల హక్కుల కోసం కృషి చేస్తున్నవారే.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం పెంపు

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ శుక్రవారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా సింగరేణి పరిధిలో పని చేసే 14,921మంది అవుట్ సోర్సింగ్ కార్మికులకు లబ్ధి చేకూరనుంది. దీంతో సింగరేణి సంస్థకు నెలకు దాదాపు రూ.2.07కోట్ల మేర అధనంగా వ్యయం కానుంది.

తెలంగాణలో మరో 1500 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

నవంబర్ 14 నుంచి ప్రారంభించాలని నిర్ణయించిన సర్కార్

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: డిజిటల్ లిటరసీలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలుపేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఇందులో భాగంగానే మరో విడత ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా 1500 పాఠశాల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చే యాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై విద్యాశాఖ మంత్రి కడియం శుక్రవారం సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కడియం మాట్లాడుతూ డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ప్రారంభించే పాఠశాలల వివరాలను జిల్లాల వారీగా తయారు చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, ఇక్విప్‌మెంట్లతో పాటు ఇతరత్రా చేపట్టాల్సిన రిపేర్లను పాఠశాలల వారీగా రూపొందించాలని సూచించారు. డిజిటల్ క్లాసులు ప్రారంభించే పాఠశాలల్లోని టీచర్లకు అవసరమైన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. నవంబర్ 10వ తేదీలోగా శిక్షణను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన సబ్జెక్టు కాంటెంట్‌ను సైతం ఆయా పాఠశాలలకు అందించాలన్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు హిందీ మినహా మిగిలిన 5 సబ్జెక్టులలో ఎస్‌సీఈఆర్‌టీ రూపొంది ంచిన సబ్జెక్ట్ కాంటెంట్‌ను విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌రూమ్ ద్వారా బోధించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో దశల వారీగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చే యాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు. ఎంపిక చేసిన 1500 పాఠశాలల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, మన టీవీ ద్వారా డిజిటల్ తరగతులపై శిక్షణనివ్వనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించడానికి అ న్ని జిల్లాల్లో కళాశాలలను కూడా గుర్తించామన్నారు. దీనికనుగుణంగానే షెడ్యూల్‌ను రూపొందించుకోవాలని సూచించారు. సాంఘిక, బీసీ, గిరిజన, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన శాఖలు సూక్ష్మస్థాయి ప్రణాళికలను రూపొందించుకొని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్, ఆచార్య, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి సోమేష్‌కుమార్, సాంఘిక సంక్షేమ కార్యదర్శి బెనహర్ మహేష్ దత్‌ఎక్కా, ఐటీశాఖ కార్యదర్శి జయే ష్ రంజన్, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఓమర్ జలీల్, మనటీవీ సీఈఓ శైలేష్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కిషన్, రెసిడెన్షియల్ స్కూల్స్ డైరెక్టర్ శేషుకమారి, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ డైరెక్టర్ షఫిఉల్లా పాల్గొన్నారు.

ఏ భూమి ఎవరిది?

సర్వేలో భూ రికార్డుల అప్‌డేట్ చేసి ఆన్‌లైన్‌లోకి
కెసిఆర్‌తో కేంద్ర గ్రామీణాభివృద్ధి సంయుక్త కార్యదర్శి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు18: ఈనెల 20న ప్రగతి భవన్‌లో సమగ్ర భూ సర్వేపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చ జరుగుతుంది. ఇప్పటికే కొందరు కలెక్టర్లు, సీనియర్ రెవెన్యూ ్య అధికారులతో కూడిన బృందం సర్వే సందర్భంగా చేయాల్సిన పనులకు సంబంధించిన అధ్యయనం చేస్తున్నారు. వారిచ్చే నివేదికపై కూడా చర్చ జరుగుతుంది. ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే అత్యంత విప్లవాత్మకమైన కార్యక్రమమని, మిగతా రాష్ట్రాలకు ఆదర ్శంగా నిలుస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి(భూ వనరులు)శాఖ సంయుక్త కార్యదర్శి హుకుమ్ సింగ్ అన్నారు. దీనికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందుతాయని హామీ ఇచ్చారు. ప్రగతి భవన్‌లో శుక్రవారం ఆయన తన బృందం సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుతో సమావేశమయ్యారు. తెలంగాణ రా ష్ట్రంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేపై ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వ అధికారులకు వివరించారు.' 1932-36 మధ్య నిజాం హయాంలో భూ సర్వే జరిగింది. తర్వాత మళ్లీ ఎప్పుడూ సర్వే జరగలేదు. భూ వివరాలు సరిగ్గా లేకపోవడం వల్ల అనేక అనర్థాలు, వివాదాలు జరుగుతున్నాయి. ఏ భూమి ఎవరి యాజమాన్యంలో ఉందనే విష యంలో గొడవలు జరుగుతున్నాయి. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రతీ ఎకరానికి ఏడాదికి రూ.8వేల చొప్పున పెట్టుబడి అందించే కార్యక్రమం తీసుకుంది. రైతులకు పెట్టుబడి పథకం సరిగ్గా అమలు కావాలంటే, ఏ భూమి ఎవరి అధీనంలో ఉందో తెలియాలి. కాబట్టి భూ సర్వే చేస్తున్నాం, రాష్ట్రంలోని 10,875 రెవెన్యూ ్య గ్రామాల పరిధిలో గ్రామం యూనిట్‌గా ఈ సర్వే జరుగుతుంది. ఒకో ్క గ్రామంలో నెల రోజుల పాటు అధికారులు ఒడి రైతుల సహకారంతో భూ రికార్డులను అప్‌డేట్ చేస్తారు. వాటిని ఆన్‌లైన్‌లో ఉంచుతారు. రికార్డులనీ ్న సరిచేసిన తర్వాత కొత్త పాస్ పుస ్తకాలు ఇస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా సంస్కరణలు తెస్తున్నాం. పారదర్శకంగా ఉండే రిజిస్ట్రేషన్ విధానం తెస్తున్నాం. రిజిస్ట్రర్ అయిన రోజే మ్యుటేషన్ చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఇవన్నీ పనులు జరగడానికి భూ వివరాలు సరిగ్గా ఉండటమే చాలా ముఖ్యం. తెలంగాణ ఏర్పడక ముందు ఏ వివరాలు సరిగ్గా ఉండేవి కాదు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి ఏది ఎలా ఉంది అనే విషయంలో అవగాహన వచ్చింది. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడానికి నిర్దిష్ట ప్రాతిపదిక ఏర్పడింది. అలాగే ఇప్పుడు భూ సర్వే ద్వారా అటు రైతులకు పెట్టుబడి పథకం, ఇటు రిజిస్ట్రేషన్ల వ్యవహారం సక్రమంగా జరుగుతుందని ఆశిస్తున్నాం. పెద్ద ఎత్తున చేపట్టే ఈ కార్యక్ర మానికి కేంద్ర ప్రభుత్వం తరఫున సహకారం కావాలి. తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరిగాక, దేశ వ్యాప్తంగా కూడా నిర్వహించడానికి ఇక్కడి అనుభవం పనికొస్తుంది. త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి కేంద్రానికి పంపుతాం' అని ముఖ్యమంత్రి చెప్పారు.

దీనికి హుకుమ్‌సింగ్ బదులిస్తూ, దేశ వ్యాప్తంగా కూడా ఇలాంటి భూ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దార ్శనికత వల్ల ఇప్పుడు తెలంగాణలో ఈ సర్వే జరగడం సంతోషమన్నారు. సమగ్ర భూ సర్వే ఓ విప్లవమని, మిగతా రాష్ట్రాలకు ఆదర్శమని హుకుమ్ సింగ్ అన్నారు. ఈ పథకానికి కావాల్సిన ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రాజెక్టు రిపోర్టు రాగానే కేంద్రం తరఫున అందించ గలిగే ప్రతీ సహాయం అందిస్తామన్నారు.

రాజకీయ సంకల్పంతో ప్రజలు, రైతుల భాగస్వామ్యం కూడా ఉన్నందున తెలంగాణలో ఈ కార్య క్రమం నూటికి నూరుశాతం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ఈ విషయంలో కూడా తమ సహకారం ఉంటుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 25 ఏజెన్సీలు కూడా సర్వే నిర్వహించడానికి సిద్ ్ధంగా ఉన్నా యని, వాటి సహకారం కూడా తీసుకోవచ్చని చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, రెవన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార ్యదర్శి బిఆర్ మీనా, సిఎంతో ముఖ ్యకార్యదర్శి ఎస్.నర్సి ంగ్‌రావు, కార్యదర్శి స్మితా సభర్వాల్, కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి భూ వనరుల విభాగం టెక్నికల్ డైరెక్టర్లు గౌతమ్ పొత్రు, దినేష్‌కుమార్, డిఎస్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:114 DrawDate on:18/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 920318
2nd Prize Rs.7.000/- 43793
3rd Prize Rs.3.500/-
04867 08028 27359 28251 29087
50526 60669 69704 72760 98839
4th Prize Rs.200/-
1953 3039 3760 3904 4071 6023 6992
8191 8245 9052
5th Prize Rs.100/-
0793 1033 2584 4020 4944 5347 5692
6463 7076 8047
6th Prize Rs.50/-
0076 2155 3054 5390 6807 7832 9485
0163 2242 3463 5597 6936 7973 9586
0253 2258 3696 5628 6969 8005 9620
0335 2343 3992 5766 7115 8107 9637
0588 2351 4148 5767 7246 8167 9698
0706 2447 4386 5795 7276 8255 9731
0719 2466 4423 5809 7314 8257 9783
0844 2491 4472 5840 7469 8265 9929
0900 2495 4636 6169 7480 8692 9949
1270 2765 4826 6237 7506 8855 9954
1336 2784 4979 6290 7553 9080
1491 2796 5108 6369 7613 9178
1530 2812 5146 6328 7645 9181
1664 2859 5199 6701 7767 9372
1865 2944 5203 6765 7828 9450

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 140218
2nd Prize Rs.7.000/- 40586
3rd Prize Rs.3.500/-
14164 25479 33661 42633 44398
55481 71577 74077 86646 96059
4th Prize Rs.200/-
0896 1820 1988 2542 2561 2799 4002
4374 6039 9960
5th Prize Rs.100/-
1094 1641 2070 3125 4178 5534 7503
7977 9268 9766
6th Prize Rs.50/-
0001 1606 3266 4289 5783 7300 9166
0106 1632 3290 4407 5817 7362 9232
0243 1728 3536 4431 5880 7422 9400
0257 1739 3702 4443 5893 7424 9437
0272 1759 3755 4474 5922 7533 9566
0348 2010 3808 4870 6247 7589 9687
0379 2071 3836 4889 6252 7656 9688
0554 2461 4027 4983 6322 8199 9745
0672 3025 4139 5200 6824 8643
0754 2536 4048 5007 6470 8326 9832
0758 2982 4102 5188 6805 8327 9940
1215 3042 4143 5255 7073 8739
1241 3098 4241 5325 7078 8878
1325 3102 4249 5477 7203 8905
1601 3176 4272 5555 7242 9046

ROSA DEER GOLD FRIDAY
Draw No:114 DrawDate on:18/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 595118
2nd Prize Rs.7.000/- 83943
3rd Prize Rs.3.500/-
06176 13728 21040 22866 24838
57776 72226 89327 91667 92265
4th Prize Rs.200/-
0133 0813 1520 2090 4222 5259 7903
7938 8004 8121
5th Prize Rs.100/-
0653 0723 1590 3788 4832 5180 5995
6087 7573 9615
6th Prize Rs.50/-
0023 1662 3779 4794 6685 7989 9520
0062 1794 3820 4957 6690 8012 9544
0266 2028 3908 5062 6820 8033 9669
0342 2212 3953 5181 7077 8250 9716
0942 2754 4129 5202 7158 8377 9778
0962 2884 4190 5254 7182 8821 9816
1112 2922 4265 5300 7244 8945 9861
1134 2954 4288 5333 7277 8968 9865
1166 3047 4391 5542 7284 9109 9937
1375 3070 4483 5775 7328 9209
1433 3075 4488 5837 7544 9286
1459 3110 4659 6043 7813 9324
1546 3162 4674 6260 7874 9505
1646 3412 4732 6427 7923 9510

DEER SERIES
1st Prize Rs.10.000/- D 085276
2nd Prize Rs.7.000/- 00825
3rd Prize Rs.3.500/-
31609 32630 36220 50608 58732
59876 69497 76546 84794 92355
4th Prize Rs.200/-
0020 1789 2371 3084 4450 6621 7700
7858 7952 9030
5th Prize Rs.100/-
1319 1714 5245 6422 6855 6882 7651
8553 8922 9647
6th Prize Rs.50/-
0034 1113 2662 4029 5265 6919 9177
0066 1392 2856 4030 5285 7037 9312
0162 1446 2952 4065 5484 7702 9387
0212 1786 3056 4069 5977 7794 9409
0217 1806 3065 4202 5999 7965 9440
0268 1851 3250 4247 6075 7966 9579
0278 1945 3297 4338 6121 8023 9619
0407 2112 3458 4447 6221 8063 9746
0410 2148 3468 4512 6307 8177 9888
0469 2149 3491 4672 6325 8391 9992
0676 2175 3557 4765 6424 8400
0720 2207 3753 5023 6609 8677
0724 2216 3878 5208 6779 8798
0811 2337 3941 5216 6800 9061
0869 2390 4022 5229 6889 9159

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:114 DrawDate on:18/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 565175
2nd Prize Rs.7.000/- 15093
3rd Prize Rs.3.500/-
18662 22049 31676 32829 54859
61652 66712 73666 85118 88023
4th Prize Rs.200/-
0069 0486 1824 2544 3217 6217 6279
6354 6898 7950
5th Prize Rs.100/-
0083 0144 0831 3021 3344 3986 4895
5090 6445 6871
6th Prize Rs.50/-
0065 1686 3431 4822 6938 8230 9330
0372 1769 3505 4840 7109 8235 9410
0479 1859 3671 5080 7222 8376 9413
0607 1910 3768 5266 7339 8487 9497
0755 1932 3876 5284 7699 8491 9605
0842 1982 3976 5437 7732 8521 9652
0870 2178 4170 5544 7743 8527 9694
1110 2252 4204 5835 7758 8802 9820
1120 2261 4310 5856 7819 8838 9868
1199 2639 4331 6017 7843 8872 9946
1273 2860 4408 6132 7866 9104
1356 2956 4514 6359 8018 9125
1400 3033 4602 6444 8094 9220
1564 3254 4778 6597 8154 9261
1589 3430 4788 6722 8207 9291

NALLANERAM SERIES
1st Prize Rs.10.000/- N 039687
2nd Prize Rs.7.000/- 73973
3rd Prize Rs.3.500/-
27718 33924 37716 41430 45535
67805 71985 75168 88362 93406
4th Prize Rs.200/-
0978 1370 1758 2032 3233 4349 4354
6727 6915 7069
5th Prize Rs.100/-
0792 1345 1389 1398 5234 5781 6434
6476 7548 8999
6th Prize Rs.50/-
0094 1868 3020 4373 5747 7769 9338
0181 1876 3041 4430 5806 7810 9357
0291 1994 3124 4444 5930 8045 9461
0304 2061 3165 4510 6098 8096 9591
0452 2103 3209 4729 6124 8135 9593
0610 2273 3277 4751 6172 8448 9632
0845 2299 3378 4754 6464 8450 9670
0929 2407 3473 4892 6623 8517 9697
1039 2563 3656 4959 6717 8694 9887
1124 2577 3689 4996 6932 8818 9939
1186 2590 3714 5055 7243 9130
1295 2606 4047 5204 7514 9140
1580 2789 4076 5226 7525 9163
1840 2892 4112 5322 7650 9175
1854 2996 4165 5551 7666 9313

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:114 DrawDate on:18/08/17

KUMARAN SERIES
1st Prize Rs.10.000/- K 753965
2nd Prize Rs.7.000/- 07622
3rd Prize Rs.3.500/-
03557 08297 17939 22381 27069
36591 55260 58344 69515 93919
4th Prize Rs.200/-
0561 0674 4068 4209 6494 6937 6993
9558 9655 9924
5th Prize Rs.100/-
1011 1514 1576 3117 6619 6808 7401
9026 9151 9904
6th Prize Rs.50/-
0124 1615 2858 5054 6446 8163 8979
0126 1735 2921 5128 6526 8271 9069
0137 1770 3119 5133 6535 8284 9205
0197 1815 3155 5152 6545 8287 9419
0411 1935 3317 5169 6589 8360 9421
0433 1965 3474 5201 6617 8423 9447
0841 2074 3582 5360 6675 8426 9459
0979 2096 3744 5387 6679 8466 9536
1080 2150 3861 5438 6809 8551 9775
1229 2159 4453 5490 6879 8665 9815
1278 2221 4599 5513 6965 8705
1284 2349 4737 5730 7088 8850
1442 2377 4829 5901 7118 8852
1462 2382 4878 5947 7141 8863
1570 2718 4950 6155 7684 8965

VISHNU SERIES
1st Prize Rs.10.000/- V 705043
2nd Prize Rs.7.000/- 82824
3rd Prize Rs.3.500/-
03438 04153 15899 19896 40525
44182 58419 70558 78314 90860
4th Prize Rs.200/-
0414 0601 2167 3120 3885 6531 8408
8788 9345 9637
5th Prize Rs.100/-
1041 1057 1288 1645 2315 3220 3322
4459 6060 6364
6th Prize Rs.50/-
0087 1374 3385 5185 6368 7761 8914
0172 1474 3439 5194 6410 8104 8980
0178 1496 3525 5220 6542 8126 8995
0166 1592 3889 5240 6606 8132 9097
0174 1804 3998 5251 6667 8176 9144
0232 1969 4144 5288 6740 8210 9301
0242 2060 4234 5385 6802 8269 9574
0309 2087 4377 5539 6869 8323 9830
0312 2425 4469 5770 6958 8500 9913
0615 2514 4509 5886 7110 8503 9993
0768 2638 4641 5970 7218 8515
0827 2687 4761 5987 7259 8658
0927 2891 4986 6116 7351 8775
1153 3216 4989 6202 7375 8784
1265 3367 5065 6328 7740 8845

ఇన్ఫోసిస్‌లో ముసలం

- సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా - రూ. 30 వేల కోట్ల నష్టం

- మార్కెట్లను కుదిపేసిన ఇన్ఫీ వివాదం - వ్యక్తిగత విమర్శలే బాధించాయి: విశాల్ సిక్కా

ముంబయి, ఆగస్టు 8: తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలకు రాజీనామాతో ఇన్ఫోసిస్ సిఇఒ విశాల్ సిక్కా జవాబుచెప్పారు. శుక్రవారం హటాత్తుగా తాను రాజీనామా చేయాలనినిర్ణయించుకున్నట్లు తేలడం ఆయన ఇన్ఫోసిస్ బోర్డు డైరెక్టర్లకు పంపించిన ఈమెయిల్ రాజీనామా ఆమోదం పొందడం చకచకా జరిగిపోయాయి అంతేకాకుండా కంపెనీలో ఇకపై ఆయన ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నట్లు కూడా కంపెనీ ప్రకటించింది. కేవలం కంపెనీ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎన్ఆర్ నారాయణమూర్తి ఇటీవల సిఇఒ విశాల్ సిక్కాపై చేసిన అభియోగాలు, విమర్శలు, ఆరోపణలతో సిక్కా ఇక తాను పనిచేయడం అనవసరమని భావించుకున్నట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామా వార్త బయటకురాగానే స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఐటిరంగంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఇన్ఫోసిస్ వివాదం తాజాగా ఒక్కసారిగా కంపెనీ మార్కెట్ విలువలు రూ.30వేఉల కోట్లవరకూ పతనం అయ్యాయని అంచనా. తనపై అనవసర వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేయడంవల్లనే తానురాజీనామా చేయాల్సి వచ్చిందని, గడచినమూడేళ్లుగా కంపెనీనిపురోభవృద్ధి బాటలో పయనిపచేసిన అంశాన్ని విశాల్‌సిక్కాగుర్తుచేసారు. అంతేకాకుండా ఆయనకు ఇచ్చిన వేతనపెంపు ప్యాకేజి, మరికొందరు ఉద్యోగులకు ఇచ్చిన వీడ్కోలు ప్యాకేజిలపై కూడా ఇటీవలికాలంలో పెద్ద ధుమారమే లేచింది. అంతేకాకుండా నారాయణమూర్తి ఇటీవల సిఇఒగా సిక్కా సరిపోరని సిటిఒగా అయితే సరిపోతారని కొందరు స్వతంత్ర డైరెక్టర్లుతనతో చెప్పినట్లు చేసిన వ్యాఖ్యలు మరింతగా సిక్కాను బాధించాయని అంటున్నారు. కంపెనీ షేర్లు మరికొంతకాలం వృద్ధిలోనికి వస్తాయని భావించలేమని మరికొంతకాలం ఈ అనిశ్చితి తప్పదంటూ జియోజిత్,యేంజెల్ వంటి సంస్థలు విశ్లేషించాయి. కంపెనీ ముందురోజే రూ.13వేల కోట్ల విలువైన షేర్లను బైబాక్ చేస్తుందని ప్రకటించారు. 19వ తేదీ ఈ బైబాక్‌పై డైరెక్టర్లబోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం కూడా ప్రకటించాల్సి ఉన్న నేపథ్యంలో సిక్కారాజీనామా ఒక్కసారిగా కంపెనీ షేర్లను దెబ్బకొట్టిందనే చెప్పాలి. మోహన్‌దాస్‌పాయ్, బాలకృష్ణన్ వంటి ఉద్యోగులు కంపెనీ యాజమాన్యంపై నిరసనగళాలు విప్పారు. దీనితో వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని విశాల్‌సిక్కా కతనను ఎక్కడ గౌరవిస్తారో, తనకు ఎక్కడ సముచిత స్థానం లభిస్తుందో అదే వేదికగా చేసుకుంటానని చెపుతూ రాజీనామాకే నిర్ణయించినట్లు వెల్లడించారు. సెన్సెక్స్ అప్పటికప్పుడే 400 పాయింట్లు నష్టపోయింది నిఫ్టీ కూడా 9800 మార్కునుంచి దిగజారింది. మార్కెట్లలో ఇన్ఫోసిస్



అమ్మకాల వత్తిడిపెరిగింది. ఇతర ఐటిరంగ సూచీలు కూడా ప్రకంపనలకు గురయ్యాయి. ముందురోజు ఇన్ఫోసిస్ మార్కెట్ విలువలు 2,34,554.78 కోట్ల వరకూ ఉంటే శుక్రవారం సిక్కా రాజీనామా వార్త తర్వాత 2,07,553.84 కోట్లకు పడిపోయింది. ఇదే తీరు మరికొంతకాలం కొనసాగుతుందని చెపుతున్నారు. ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు ఎక్కువయినందుననే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు మూవింగ్‌ఆన్ పేరిట సిక్కా తన బ్లాగ్‌లో వెల్లడించారు. కొత్తసవాళ్లకు తానెప్పుడూ స్వాగతిస్తానని చెపుతూ అలాంటి చోటనే పనిచేస్తానని స్పష్టంచేసారు.

నాకేమీ సొమ్ములు అధికారం అవసరంలేదు: నారాయణమూర్తి

ఇదిలా ఉంటే సిక్కా సిఇఒగాకంటే సిటిఒగానే సరిపోతాడని పలువురు ఇన్ఫీ సీనియర్లు తనవద్ద చెప్పారని, లోపాలను ఎత్తిచూపి సరిదిద్దుకునేందుకు మాత్రమే తాను వ్యాఖ్యానించానని, ఎవరిపైనా తనకు వ్యక్తిగత ధ్వేషం ఉండదన్నారు. వాస్తవానికి విశాల్ సిక్కాతో గడిపినంతసేపూ తాను ఎంతో ఆనందించానని ఆయన అన్నారు. ఇన్ఫోసిస్ బోర్డు తనపై చేసిన ఆరోపణలను ఆయన శుక్రవారం తిప్పికొట్టారు. తన పిల్లలకుకానీ, తనకుకానీ సొమ్ము అవసరం లేదని, తనకుకూడా ఎలాంటి చోదకశక్తి అవసరం లేదని, అంటే అధికార హోదా కోరుకోవడం లేదన్నారు. విశాల్ సిక్కా రాజీనామా తర్వాత బోర్డు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఇన్ఫోసిస్ బోర్డుచేసిన విమర్శలు తన హోదాకు తగవని తన హుందాతనానికి భంగం కలిగించాయని అన్నారు. 2014లో తానే స్వచ్ఛందంగా బోర్డు నుంచి వైదొలిగానని, తనకు ఎలాంటి సొమ్ము, అధికారం అవసరం లేదని నారాయణమూర్తి వెల్లడించారు. ఇన్ఫోసిస్‌లో కార్పొరేట్ సుపరిపాలన క్షీణిస్తున్నదనే తన బాధని, ఈ అంశంపైనే మాట్లాడానని అన్నారు. ఇన్ఫోసిస్ బోర్డుకుసైతం పదేపదే ఇదే అంశం తీసుకువచ్చానని మూర్తి గుర్తుచేశారు. అంతకుముందు ఇన్ఫోసిస్ బోర్డు కంపెనీ సుపరిపాలన దిశగా పటిష్టం చేసేందుకు నారాయణమూర్తి కీలక పాత్ర పోషిస్తారంటే.. తమకు చిన్నతనమేమీ లేదని, ఆయన్నుసైతం ఆహ్వానిస్తామని ప్రకటించింది. కంపెనీ కో-ఛైర్మన్ రవి వెంకటేశన్ మాట్లాడుతూ ఇటీవలి కొద్ది వారాలుగా కంపెనీ బోర్డు తనకు, సిక్కాకు మద్దతు ఇవ్వాలని పదేపదే కోరామని అన్నారు. తన తాజా లేఖతోనే ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు మూర్తి నిరంతరంగా సిక్కాపై విమర్శలను సంధించినట్లు తెలిసింది.

ఇన్ఫోసిస్ ఛైర్మన్‌గా నందన్ నీలేకని

ఇదిలా ఉండగా కొన్ని భారీ ఇన్వెస్టింగ్, బ్రోకరేజి, రేటింగ్ సంస్థలు ఇన్ఫోసిస్ కొత్త ఛైర్మన్‌గా ఒకప్పటి సహ వ్యవస్థాపకుడైన నందన్ నీలేకని రావచ్చని అంచనా వేస్తున్నాయి. కంపెనీ నాన్‌ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నీలేకనివస్తే వివాదం సద్దుమణుగుతుందని చెపుతున్నాయి. అయితే ఇందుకు ఇన్ఫోసిస్ బోర్డు ఆయనకు పూర్తిసమాచారంతో వివరించి బోర్డులోకి ఆహ్వానించాల్సిన తరుణం ఇదేనని ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజరీ సంస్థ ఐఐఎ ప్రకటించింది. నీలేకని ఇన్ఫోసిస్‌కు 2002 నుంచి ఏప్రిల్ 2007 వరకూ సిఇఒగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్‌కు అత్యుత్తమ సిఇఒ ప్రస్తుత పరిస్థితుల్లో నీలేకని ఒక్కరేనని ఐఐఎస్ వెల్లడించింది. వీటిపై పిసిజి హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ హెడ్‌వికె శర్మ మాట్లాడుతూ సిక్కా హయాంలో ఐటి రంగంలో ఇన్ఫోసిస్ మంచి పనితీరు చూపించిందన్నారు. 2020 నాటికి సిక్కా ఇన్ఫోసిస్‌ను 20 బిలియన్ డాలర్ల కంపెనీగా మారుస్తామనిసైతం ప్రకటించారన్నారు. మరికొందరు స్టాక్‌బ్రోకర్లయితే ఇది తాత్కాలికమేనని, రానున్న కాలంలో కంపెనీ మరింత వృద్ధిలోకి వస్తుందని చెపుతున్నారు. ఏంజెల్‌బ్రోకింగ్ విపిఐటి శరబ్ జీత్ కౌర్ నంగ్రా మాట్లాడుతూ కంపెనీకి కొంతకాలం ఇది ఒక విఘాతంలాంటిదేనన్నారు. సింఘిఅడ్వయిజర్స్ మహేష్‌సింగి మాట్లాడుతూ కంపెనీ బోర్డులోకి వైస్‌ఛైర్మన్‌గా సిక్కా వస్తున్నారంటే.. కంపెనీ విజయాలకు నిదర్శనమని, వ్యూహాత్మక ప్రణాళికలో భాగంగానే జరిగిందన్నారు.

టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన మరో నైజీరియన్

- 20 గ్రాముల కొకైన్ స్వాధీనం - పిడి అమలుకు రంగం సిద్ధం

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: నగరంలో మాదకద్రవ్యాలు అమ్ముతున్న నైజీరియన్ల అరెస్టుల పర్వం కొనసాగుతూనేవుంది. ఇప్పటికే అనేక మంది నైజీరియ న్లను అరెస్టు చేసి, వారి నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు తాజాగా గోల్కొండ వద్ద మరో నైజీరియన్‌ను కొకైన్ కలిగివుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి 20 గ్రాముల కొకైన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నైజీరియా దేశానికి చెందిన ఉగోచుక్ చుక్వెబుకా గాడ్ పవర్ అలియాస్ గాడ్ పవర్ (25) రెండేళ్ల క్రితం బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడు. దుస్తుల వ్యాపారం పేరిట ఇండియాకు వచ్చిన ఇతను అడ్డదారి తొక్కి మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు



డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ నైజీరియన్

పాల్పడసాగాడు. ఢిల్లీలోని తన దేశానికి చెందిన కొం దరితో కలిసివుంటూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేస్తున్న ఇతను ముంబాయి, గోవాల నుంచి కొకైన్‌ను తక్కువ ధరకు కొని, అనంతరం దానిని ఎక్కువ ధరకు హైదరా బాద్‌తో పాటు ఇతర నగరాలలో మాదకద్రవ్యాల అలవాటు వున్న వారికి అమ్ముతుంటాడు. ఇదే క్రమంలో హైదరాబాద్‌లోని అనేక మందికి గాడ్ పవర్ కొకైన్‌ను అమ్మేవాడు. ఈ నేపథ్యంలోనే బంజారాహిల్స్, గోల్కొండ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఇతను రెండుసార్లు పట్టుబడ్డాడు. బంజారాహిల్స్‌లో నమోదైన కేసులో ఇటీవలే చంచ ల్‌గూడ జైలు నుంచి బెయిలుపై విడుదలైన గాడ్ పవర్ మళ్లీ మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడసాగాడు. ఇతనిపై మొదటి నుంచి అనుమానం వున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నిఘా వుంచగా గురువారం సాయంత్రం గోల్కొండలోని పర్యాటక కేంద్రం వద్ద 20 గ్రాముల కొకైన్‌తో వుండగా దొరికిపోయాడు. గోల్కొండ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి ఇతన్ని పట్టుకున్నారు. ఇతని వద్ద 20 గ్రాముల ఒకైన్‌తో పాటు మూడు సెల్‌ఫోన్లు లభ్యమయ్యాయి. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం గోల్కొండ పోలీసులకు అప్పగించారు. కాగా గాడ్ పవర్‌పై పిడి అమలు చేసేందుకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేశారు. వరుసగా మూడుసార్లు మాదకద్ర వ్యాల కేసులో ఇతను అరెస్టవడంతో పిడి అమలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. గాడ్ పవర్‌ను తాజా కేసులో చంచల్‌గూడ జైలుకు తరలిం చగా అతనిపై పిడి అమలు చేసి అక్కడే ఏడాది పాటు నిర్బంధించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ఆదేశాలు వెలువడే అవకాశాలున్నాయి.

తెలంగాణ రెవెన్యూ పెంచే దిశగా ప్రభుత్వం

రాష్ట్ర గూడ్స్, సర్వీస్ యాక్ట్ రూపకల్పన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇటీవల సాధారణ వస్తు సేవల పన్ను అమలులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దానికి అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో ఈ బిల్లులో కొన్ని సవరణలు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ గూడ్స్, సర్వీసెస్ టాక్స్ (సవరణలు)-2017కు రూపకల్పన చేసింది. ఇది కూడా గత నెల నుంచే అమలులోకి వచ్చినట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ టాక్స్‌కు బదులుగా రాష్ట్రంలో సెంట్రల్ ట్యాక్స్, స్టేట్ టాక్స్, యూనియన్ టెరిటరీ టాక్స్‌గా వ్యవహరిస్తారు. ఎక్స్‌పోర్ట్స్, ఇంపోర్ట్స్‌కు సంబంధించి రిజిస్టర్ అయిన వ్యక్తి ఇంటిగ్రేటెడ్ సర్వీస్ రూల్స్ ఆధారంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇన్వాయిస్ విడుదలైన తేదీ నుంచి 15 రోజుల్లోగా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం లేదా విదేశాలకు ఎగుమతి చేసే వ్యవహారాన్ని పూర్తి చేయాలి. అలాగే, జాయింట్ కమిషనర్ స్థాయి అధికారికి వ్యాపారం చేసే వ్యక్తి తమ వ్యాపారం చేసే వివరాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నులను సవివరంగా సమర్పించాలి. సీజ్ చేసిన వస్తువుల విడుదలకు సంబంధించి బాండ్, సెక్యూరిటీ వివరాలను వ్యక్తిగతంగా సమర్పించాలి. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర, యూనియన్ టెరిటరీలలో ఏ పన్ను విధానం అమలు అవుతుందో స్పష్టంగా తెలియజేయాలి. వస్తువులను ఎక్కడ సీజ్ చేశారు ? వాటికి గల కారణాలు ఏమిటి ? అనే అంశాలను అందులో స్పష్టంగా పొందుపరచాలి. వీటికి సంబంధించి నిర్ధారిత పన్నులను ఎక్కడ చెల్లిస్తున్న విషయాన్ని సైతం స్పష్టంగా సంబంధిత అధికారికి వివరించాలి. ఇక మూడో వ్యక్తి నుంచి సరుకులను స్వాధీనం చేసుకునే విషయానికి సంబంధించి సెక్షన్-79 ప్రకారం ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం చెల్లింపులు జరపాలి. స్వాధీనం చేసుకున్న వస్తువులకు సంబంధించి ఏవైనా న్యాయపరమైన చిక్కులు ఉన్నట్లయితే, వాటికి సంబంధించిన పన్నులను స్థానిక సివిల్ కోర్టులో జమచేసి సంబంధిత అధికారి నుంచి వాటిని తిరిగి తీసుకోవాలి.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి నైపుణ్యత శిక్షణను అందించనున్నట్లు సీపెట్ హైదరాబాద్ డైరెక్టర్ వి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 ఉంచి 30 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీ కులాలకు చెందిన అభ్యర్థు లకు వయస్సు సడలింపు ఉంటుందని తెలిపారు. ఎనిమిది నుంచి పదవ తరగతి లేదా ఐటీఐ ఆపైన విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని వి జ్ఞప్తి చేశారు.

ఈ శిక్షణలో ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు దానికి సంబంధించిన యంత్రాలును ఆపరేట్ చేయడం, ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ మెషిన్ అపరేటర్, అసిస్టెంట్, సీఎన్‌సీలైతే మిల్లింగ్ మెషిన్ అపరేటర్, అ సిస్టెంట్ కోర్సులలో శిఓణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హతను బట్టి మూడు నుంచి ఆరు నెలల కాలం పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉచిత వసతి కూడా కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు పేరు మోసిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలుంటాయని ఆయన వివరించారు. మరిన్ని వివరాల కోసం 9959333416, 9640259995 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్నవారికి తగిన గౌరవం కల్పిస్తాం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం

- కాంగ్రెస్‌కు పట్టినగతే టిఆర్ఎస్‌కు పడుతుంది: బిజెపి తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్



శుక్రవారం హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం, బిజెపి అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరిన టిఆర్ఎస్, కాంగ్రెస్ తదితర పార్టీల నేతలు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్నవారి వివరాలను గ్రామ స్థాయిలో సేకరించి వారికి తగిన గౌరవం కల్పిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం హామీ ఇచ్చారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజలను ఏరకంగా హింసించారో మన మహిళల ఆత్మగౌరవాన్ని ఎలా దెబ్బతీశారో చరిత్ర చెబుతోందని ఆయన గుర్తు చేశారు. మా పూర్వీకులు ఇక్కడి వారేనని, వారికి ఇక్కడి నిజాం పాలన ఎలా ఉండేదో తెలుసునన్నారు. నిర్మల్, వరంగల్, ప్రాంతాల్లో వారి ఆరాచకాలకు ఎందరో బలయ్యారన్నారు. సెప్టెంబరు 17ను అధికారిక విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కేంద్ర మంత్రి కోరారు. తాము దేశభక్తులం అని చెప్పుకునే కాంగ్రెస్ ఇలాంటి త్యాగాలు చేసిన వారికి ఏంగౌరవం ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. తరుచుగా తాను తెలంగాణకు వస్తానని.. పార్టీ పటిష్టపరిచే కార్యక్రమంలో పాల్గొంటానని హన్స్‌రాజ్ గంగారాం వెల్లడించారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ టిఆర్ఎస్‌కు కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టినగతే పడుతుందని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. సెప్టెంబరు 17ను అధికారంకంగా నిర్వహించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఉద్యోగాల భర్తీపేరుతో నిరుద్యోగులను ప్రభుత్వం మభ్యపెడతున్నదన్నారు. తొలుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన టిఆర్ఎస్‌కు చెందిన గుగులోత్ రాంచంద్ నాయక్, భూక్యా తారాప్రసాద్, కాంగ్రెస్‌కు చెందిన సంజీవ్‌రెడ్డి, న్యూడెమోక్రసీకి చెందిన బిందా కుటుంబరావు, సిపిఐఎంఎల్‌కు చెందిన సుజిత పాషీ, సిపిఐకి చెందిన వీరుకొండ ప్రసాద్ తదితర నాయకులు, వారి అనుచరులు హన్స్‌రాజ్ గంగారాం, లక్ష్మణ్‌ల సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్. ఇంద్రసేనారెడ్డి, మీడియా కన్వీనర్ సుధాకర్‌శర్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు యాదగిరి గుట్టలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు శనివారం యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని యాదగిరి గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోఖ్ అద్యక్షతన జరిగే ఈ సమావేశానికి మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. కె.లక్ష్మణ్ ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మార్గదర్శనం చేస్తారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ఇన్‌ఛార్జిలు పాల్గొంటారు.

కాకతీయ ప్రధాన కాలువ పనులకు నిధులు విడుదల

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి స్థిరీకరణకోసం చేపట్టిన పనుల్లో భాగంగా కాకతీయ ప్రధాన కాలువ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈమేరకు రూ.65లక్షలను విడుదలచేస్తూ ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె.జోషి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకతీయ ప్రధాన కాలువ మొదటి నుంచి చివరి వరకు (జీరో కిలోమీటర్ నుంచి 284 కిలోమీటర్ వరకు) ఆధునీకరణ, అభివృద్ధి పనులను మంజూరుచేసి నిధులను కేటాయింపు జరిగింది. ఇందులో భాగంగా జీరో కిలోమీటర్ నుంచి 3.5కిలోమీటర్ వరకు అవసరమైన నిర్మాణాల కోసం ఈ నిధులను విడుదల చేశారు.

ఎన్నికల కమిషన్‌కు టిడిపి, వైఎస్సార్సీ పరస్పర ఫిర్యాదులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో డబ్బులు పంచుతున్నారనీ, అక్రమాలకు పాల్పడుతున్నారనీ అధికార తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్సీ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రధానంగా నంద్యాల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారిపై టిడిపి ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని నానిలు ఫిర్యాదు చేశారు. నంద్యాలలో సర్వేలు వద్దని రిటర్నింగ్ అధికారి ఎలా చెబుతారు..విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు సర్వే చేయొద్దనీ ఎలా అంటారనీ, ఒపీనియన్ పోల్స్, సర్వేలు నిషేధించే అధికారం ఇసికిల లేదని వారు పేర్కొన్నారు. సర్వేలు నిషేధిస్తూ ఉత్వర్వులు జారీచేసే పరిధి రిటర్నింగ్ అధికారికి లేదన్నారు. నంద్యాల రిటర్నింగ్ అధికారి ఆదేశాలు చట్టవ్యతిరేకమని నారాయణ, నానిలు ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు నంద్యాలలో అధికార తెలుగుదేశం పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని ఎన్నికల ప్రధాన అధికారి అనూప్‌సింగ్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు చేసింది. టిడిపి విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ చేసో_ందని ఆఫిర్యాదు పార్టీ నాయకులు పేరొ ్కన్నారు. టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ బహిరంగంగానే డబ్బులు పంచారనీ ఫిర్యాదు చేశారు. టిడిపికి ఓటు వేయకపోతే ప్రభుత్వ పథకాలు కట్‌చేస్తామని బెదరిస్తున్నారనీ, స్థానిక డిఎస్పీని విధుల్లో నుంచి తప్పించి..ఎన్నికల పరిశీలకుడిగా ప్రత్యేక అధికారిని నియమించాలని వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఎన్నికల ప్రధాన అధికారికి అనూప్ సింగ్‌ను కోరారు.

డిసెంబరు నాటికి డ్రగ్స్ కేసులో ఛార్జిషీట్ల దాఖలు

సినీ ప్రముఖులు నిందితులా, సాక్షులా? అనేది ఇప్పుడే చెప్పలేం: అకున్ సబర్వాల్



హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మాదకద్రవ్యాల మాఫియాకు సంబంధించి నమోదైన అన్ని కేసుల్లో డిసెంబరు నెలాఖరుకు ఛార్జిషీట్లు దాఖలు చేస్తామని అబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్ తెలిపారు. ఈ మాఫియా వ్యవహారంలో విచారణకు హాజరైన సినీప్రముఖులు సాక్షులా, నిందితులా? అనే దానిపై ఇప్పుడేమీ చెప్పలేమని ఆయన వెల్లడించారు. శుక్రవారం ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ మాదకద్రవ్యాల మాఫియాకు సంబంధించి ఇప్పటి వరకు 11 కేసులు నమోదు చేయగా, 22 మందిని అరెస్టు చేశామని చెప్పారు. ఇదే సమయంలో పెద్ద మొత్తంలో అ నేక రకాల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. అరెస్టయిన వారిలో విదేశీయులతో పాటు స్వదేశీయులు కూడా వున్నారని ఆయన తెలిపారు. డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో సాక్షుల విచారణ వేగంగా కొనసాగుతోందని, ప్రతిరోజూ కొందరిని విచారిస్తున్నామని, ఇదే సమయంలో కేసు విచారణ కూడా అంతే వేగంగా జరుగుతోందని ఆయన తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన కేసుల్లో ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక కీలకంగా మారనుందని, ఇది ఇంకా తమకు అందాల్సి వుందని అకున్ సబర్వాల్ పేర్కొన్నారు. ఫోరె న్సిక్ నివేదిక అందగానే విచారణను మరింత వేగం చేస్తామని ఆయన చెప్పారు. డ్రగ్స్ కేసులో విచారిస్తున్న సిట్‌కు సర్కారు నుంచి పూర్తి మద్దతు వుందని, ఇదే సమ యంలో అన్ని అధికారాలు కూడా ఇచ్చిందని అకున్ సబర్వాల్ వెల్లడించారు. వచ్చే సెప్టెంబర్, అక్టోబర్ నాటికి డ్రగ్స్ కేసు విచారణ ఓ కొలిక్కి వస్తుందని, ఆ తరువాత ఛార్జిషీట్ల ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కేసులో విచారణకు హాజరైన వారిని ఎలా పరిగణించాలనే దానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ఆయన వెల్లడించారు. త్వరలోనే ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిలో కొందరు విద్యార్థులు కూడా వుండడం బాధాకరమని చెప్పిన అకున్ సబర్వాల్ వారిని విచారించే క్రమంలో ఎవరికీ నోటీసులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. పాఠశాలల విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులతోపాటు విద్యా సంస్థలు మరింత జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉండే అంశంలో విద్యా సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల నడవడికపై గురువులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కో రారు. అయితే సామాజిక బాధ్యతతోనే మాదకద్రవ్యాల విషయంలో అబ్కారీశాఖ అన్ని వర్గాల్లో చైతన్యం తెచ్చేందుకు తమ వంతుగా కృషి చేస్తోందని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలవల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన తెలిపారు.

బలహీనవర్గాలవారికి హుక్కులుండాలని భావించిన గొప్ప వీరుడు సర్దార్ పాపన్నగౌడ్: స్వామిగౌడ్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 18, ప్రభాతవార్త: బలహీనవర్గాలవారికి హుక్కులుండాలని భావించిన గొప్ప వీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లిలో తెలంగాణ గౌడ సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని పురస్కరించుకుని పాపన్నగౌడ్ విగ్రహాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, లోకసభ సభ్యుడు బురా నర్సయ్యగౌడ్‌లతో కలిసి స్వామిగౌడ్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రజల రక్షణ కోసం 18కోటలు కట్టించారని, ఆయన కట్టించిన కోటల్లో వంటశాలలు తప్ప మరొకటి లేదన్నారు. నగర రోడ్డులోని ట్యాంక్‌బండ్‌పైన, గోల్కొండ కోటలో పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, అందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తి బహుజనులు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలన్నారు. పాపన్న పోరాటం భావితరాలకు చైతన్యం కలిగించే విధంగా ఉందని అన్నారు. పాపన్న విగ్రహాన్ని నగర రోడ్డులో ఏర్పాకటు చేసేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలన్నారు. పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

వార్త

నిన్నటి కంటే నేడు నీ వివేకం పెంచుకోకపోతే నీ జీవితంలో మరొక రోజు వ్యర్థమైందని తెలుసుకో.

-రస్కిన్

స్పెయిన్‌పై పంజా విసిరిన ఉగ్రభూతం


ఉగ్రవాదం మరోసారి పంజా విసిరింది. ఈసారి స్పెయిన్‌లోని బార్సిలోనా నగరంలో అత్యంత రద్దీగా ఉండే రహదారిపై వాహనంతో ఉగ్రవాదులు సృష్టించిన బీభత్సంలో పద్నాలుగు మంది మృతి చెందగా, మరో 50మంది వరకూ క్షతగాత్రులయ్యారు. ఇందులో పదహారు మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు వైద్యవర్గాలు వెల్లడించాయి. గురువారం బార్సిలోనాలోని లస్‌రంబ్లస్ రహదారిలో రద్దీగా ఉన్న సమయంలో పాదయాత్రల పైకి ఒక వ్యానుతో ఉగ్రవాదులు దూసుకువెళ్లి ఈ మారణ హోమాన్ని సృష్టించారు. ఈ దాడికి పాల్పడినట్లుగా అనుమానిస్తున్న వారిలో ఒకరు పోలీసుల కాల్పుల్లో మృతిచెందినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. మరొకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పర్యాటకులు, వీధి ప్రదర్శనకారులతో కిక్కిరిసి ఉండే ఈ రోడ్డుపైకి అత్యంత వేగంగా దూసుకువచ్చిన ఒక వ్యాను జనం పైకి అడ్డదిడ్డంగా వెళ్లింది. వ్యాను తాకిడికి ఎంతోమంది ఎగిరి చిందరవందరగా పడ్డారు. పలురకాలు వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయి. దాదాపు 30 దేశాలకు చెందిన పౌరులు ఈ దాడిలో మరణించడమో, గాయపడటమో జరిగిందని ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ సంఘటనతో ప్రజలు భయాందోళనలతో పరుగులు తీయగా తొక్కిసలాట కూడా జరిగింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తోపాటు వివిధ దేశాల అధినేతలు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. స్పెయిన్‌లో ఇలాంటి దాడులు జరగడం ఇలా మొదటిసారి కూడా కాదు. గతంలో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో 2004 మార్చిలో అల్‌కాయిదా ప్రేరేపిత ఉగ్రవాదులు ప్రయాణికుల రైల్లో ప్రేలుడులకు పాల్పడటంతో 191 మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతోమంది క్షతగాత్రులయ్యారు. ఉగ్రవాదులు తమ వ్యూహాన్ని కాలానుగుణంగా మారుస్తున్నారు. వాహనాలతో దాడిచేయడం లాంటి సరికొత్త వ్యూహాలు రూపొందించి నరమేధం సృష్టిస్తున్నారు. ప్రస్తుతం స్పెయిన్‌లో జరిగిన ఈ దాడి తామే చేసినట్లు ఐఎస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) సృష్టిస్తున్న బీభత్సానికి అనేక దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. సిరియాలో మొదలై పొరుగు దేశాలైన టర్కీలకు విస్తరించింది. చిన్న చిన్న దేశాలే కాదు అమెరికాలాంటి అగ్రరాజ్యాలతోసహా ఫ్రాన్స్, బెల్జియంలాంటి ఐరోపా దేశాలు ఉగ్రవాదుల దాడులతో వణికిపోతున్నాయి. సిరియా అధ్యక్షుడు బషీర్ అల్ అసద్‌కు వ్యతిరేకంగా 2011లో అల్‌ఖైదా 'అరేబియన్ పెనిన్సులా' పేరిట పోరాటం ప్రారంభించి 2013లో సిరియా ఇరాక్ భూభాగాలను ఆక్రమించుకున్నారు. తమ అధీనంలోకి వచ్చిన ప్రాంతాలకు ఇస్లామిక్ స్టేట్ అని పేరుపెట్టి (ఐసిస్) మారణహోమం ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ఐసిస్ దురాగతాల కారణంగా దాదాపు 48 లక్షల మంది సిరియా ప్రజలు శరణార్థులయ్యారు. ఒక్క జర్మనీకే దాదాపు ఏడున్నర లక్షల మంది శరణార్థుల దరఖాస్తులు అందాయి. ఇరాక్‌లో తమ ఇళ్లు వదిలేసి పరారయ్యారు. అమెరికాలోని నేషనల్ సెంటర్ టెర్రరిజం అధ్యయనం ప్రకారం ఐసిస్ మొత్తం 18 దేశాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడైంది. ఐసిస్ దాడుల్లో ఇప్పటివరకూ దాదాపు 90వేల మంది సాధారణ పౌరులతోసహా మూడు లక్షల మంది మరణించినట్లు సమాచారం. ఎక్కడ వీలైతే అక్కడ బీభత్సంసృష్టించేందుకు ఉగ్రవాదులు ఏమాత్రం వెనుకాడటంలేదు. ముఖ్యంగా కొన్ని దేశాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు ఏ రూపంలో ఎక్కడ దాడి చేస్తారోనని ఆందోళనకు గురవుతున్నాయి. ఉగ్రవాదులను ఏరివేసి ఉగ్రభూతాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అమెరికాతోసహా అన్ని దేశాలూ నడుంకడుతున్నాయి. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఏ దేశం వెళ్లినా అక్కడ ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిన అవసరాన్ని పదేపదే చెబుతున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు కలిసికట్టుగా అన్ని దేశాలు కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన పదేపదే చెబుతున్నారు. ఉగ్రవాదాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రోత్సహిస్తున్న దేశాలకు సహకారాన్ని అందించకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కూడా ఎన్నో సందర్భాల్లో సూచించారు. మరోకపక్క ఉగ్రవాదులు కూడా ఆధునిక మాధ్యమాలద్వారా ఈ విషబీజాలను అనేక దేశాలకు విస్తరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది యువకులు రకరకాల కారణాలతో ఉగ్రవాదంపట్ల ఆకర్షితులవుతున్నారు. నిఘా సంస్థలు ఎంత ప్రయత్నించినా, మరెన్ని చర్యలు చేపట్టినా ఉగ్రవాదభూతాన్ని సమూలంగా నిర్మూలించలేకపోతున్నారు. అమెరికా ఆధ్వర్యంలో సంకీర్ణదళాలు 2014 నుంచి జరుపుతున్న దాడుల్లో వేలాది మంది ఉగ్రవాదులు హతమైనా పోరుమాత్రం ఆగడంలేదు. మళ్లీమళ్లీ కొత్త కొత్త వ్యూహాలతో దాడులకు పూనుకుని ప్రపంచాన్ని హడలెత్తిస్తున్నాయి. ఉగ్రవాదం వల్ల నష్టపోతున్న దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. భారత్‌లోని నిఘాసంస్థలు ఎంతటి పటిష్టమైన చర్యలు తీసుకున్నా దేశంలోని పరిస్థితుల కారణంగా ఉగ్రవాదులదాడులను పసికట్టడంలోనూ, నివారించడంలోనూ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఏది ఏమైనా ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాద భూతాన్ని అరికట్టేందుకు కలిసికట్టుగా దేశాధినేతలందరూ నడుంబిగించాల్సిన తరుణమిది. ఈరోజు స్పెయిన్‌లో జరిగింది, రేపు ఎక్కడ జరుగుతుందో, ఎంతమంది అమాయకులను బలి తీసుకుంటారో అనే భయాందోళనలతో ప్రజలు జీవనంసాగించడం ఏమాత్రం సమంజసంకాదు.

"దేశం ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే శాంతి భద్రతల పరిరక్షణ అవసరం."



■ కేంద్రహోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజు

"దేశానికి అసలైన శత్రువులు దేశంలోపలే ఉన్నారు. బ్రిటిష్ వారిని గతంలో తరిమివేసినట్టుగా అంతఃశత్రువులను తరిమివేయాలి."



■ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా

ప్రజావాక్కు

బ్యాంకులలో ఇంకా ఆంక్షలేనా?

ప్రధాని మోడీ అధికారంలోకి రాగానే జిటిని ఉద్దరించే ధ్యామనిపథకాలను బ్యాంకులను అతలాకుతలం చేసారు. ఆంక్షలు ఎత్తేసినా ఇంకా బ్యాంకులు పదివేలకు మించి డబ్బు ఇవ్వటం లేదు. అదేమని అడిగితే క్యాష్ లేదని బోర్డులు పెడుతున్నారు. అంటే తనింత సొమ్ము రిజర్వుబ్యాంకు నుండి కేంద్రం ఆదేశాలతో బ్యాంకులకు పంపించడం లేదని వ్యాపారస్తులు ఎవరూ బ్యాంకు లావాదేవీలు జరిపినే దాఖలాలు లేవు. ఉద్యోగులు, పెన్షనర్లు, చిరువ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకుల నుండి డబ్బును డ్రా చేసుకుంటే ఫ్రీ అని అంతకుమించి లావాదేవీలకు బ్యాంకులు పెనాల్టీ వసూలు చేస్తామని ప్రకటించాయి. బ్యాంకులలో ఏ విధంగానైనా వేసుకున్న సొమ్ము కదలకుండా ఉంటే ఆ సొమ్ముతో బ్యాంకులు వడ్డీ వ్యాపారం చేస్తున్నాయని అనుమానాలు కలుగుతున్నాయి.

■ ఎన్.విజయభాస్కర్, హైదరాబాద్

ఆహారాన్ని వృథా చేయకూడదు

అన్నం పరబ్రహ్మస్వరూపం అనే తత్వం భారతీయ సనాతన సంప్రదాయ జీవనవిధానంలో తరతరాలుగా జీర్ణించుకొనిపోయింది. జీవులన్ని అన్నగత ప్రాణులనేది సకలజీవులకు సమ్మతమే, సకలంలో అన్నం ప్రసాదించే అన్నపూర్ణాదేవి నిత్యం కొలిచే పుణ్యభూమి మనది. అటువంటి ఈ కర్మభూమిలో అన్నం వృథా చేసే మొదటి పది దేశాలలో మనకు చోటు దొరికి తద్వారా ఎనలేని అపకీర్తి మూట కట్టుకున్న ఘనత మనం సొంతంచేసుకున్నాం. దేశంలో ఉత్పత్తి అయ్యే 40 శాతం ఆహార పదార్థాలు, ప్రతి మనిషికి నలభై లీటర్ల నీరు వృథా చేస్తున్నాం. ఆకలి లేక పౌష్టికాహార లోపంతో ప్రతి 10 సెకెండ్లకు ఒక శిశువు మరణిస్తుండగా ప్రతీరోజు 20 కోట్ల మంది భారతీయులు ఒకపూటే తినగలుగుతున్నారు. వదలేసిన ఆహారపదార్థాల కుళ్ళిపోయి దాదాపు 3.3 బిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్‌హౌస్ వాయువులను విడుదలవుతున్నాయి. ఆకలి తీర్చుకోలేని అసాంఘిక కార్యకలాపాలు 20 శాతం పెరిగాయని జాతీయ నేరగణాంకాల సంస్థ ఇటీవల తెలియచేసింది.

■ ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

ఆలయాలలో భగవద్గీత

ఒకప్పుడు భగవద్గీతకు విశేష ఆదరణ ఉండేది. ప్రతి ఇంటా భగవద్గీత పారాయణం జరిగేది. ఆలయాలలో తప్పనిసరిగా భగవద్గీత వినిపించేవారు. ఇంట్లో భగవద్గీత ఉంటే శుభప్రదం అని ప్రతి ఒక్కరూ అనుకునేవారు. రానురాను దానిని మరిచి పోయే స్థితి వచ్చింది. భగవద్గీత ఉపయోగ సందర్భం మారి, చాలా మంది భగవద్గీతపై విముఖత చూపుతున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. ప్రతి ఆలయంలోనూ నిత్యం ఒక్కసారైనా ఘంటసాల భగవద్గీత వినిపించేలా చర్యలు తీసుకోవాలి. రోజుకొకసారి తప్పనిసరిగా ఆలయాలలో భగవద్గీతను వినిపించాలి. మళ్లీ ప్రజాదరణ లభించేలా చేయాలి.

■ సలకొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

సబ్‌మెరైన్ మరమ్మతులు చేపట్టాలి

దక్షిణాసియాలోనే తొలి సబ్‌మెరైన్ మ్యూజియంగా ప్రసిద్ధికెక్కిన విశాఖలోని ఐ.ఎన్.యస్ కురుసుర అధికారుల నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరుకుంటోంది. సుమారు మూడు దశాబ్దాలపాటు రక్షణ రంగంలో దేశానికి విశిష్ట సేవలందించిన సబ్‌మెరైన్ కురుసుర సర్వీసు నుండి విరమించాక 2002లో మ్యూజియంగా ఏర్పాటుచేసారు. రోజూ సుమారు అయిదువందల మంది సందర్శించే ఈ మ్యూజియం వల్ల అత్యధిక ఆదాయం సమకూరుస్తోంది. అయితే సముద్రం ఒడ్డున ఉన్న కారణంగా ఉప్పుగాలి కారణంగా తుప్పుపడుతుండటంతో సబ్‌మెరైన్ శిథిలావస్థకు చేరుకుంది. 70 లక్షలతో శాశ్వత మరమ్మతులు చేపడతామన్న పురపాలకశాఖ హామీ కాగితాలపైనే మిగిలిపోయింది.

■ సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఆస్పత్రుల్లో కనీస అవసరాల కొరత

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యాలు కూడా కరువవుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయడం మంచిదే. కానీ సామాన్యులకు నిత్యం పట్టి పీడించే వివిధ వ్యాధులకు ఆరోగ్యశ్రీలో స్థానం లేకపోవడం దురదృష్టకరం. ఈ ఆస్పత్రుల్లో సర్కారీ దవాఖానాలు మినహా మరోదారి లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచడంతోపాటు అన్ని వేళలా రోగులకు సేవలందించేందుకు గాను వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజలందరికి ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందుతాయి.

■ ఎన్.శ్రీహరి, కరీంనగర్

ధూమపానాన్ని నిషేధించాలి

ధూమపానం,గుట్కా, మద్యం తదితర దురలవాట్లకు లోనైన వారిసంఖ్య గత దశాబ్దంలో గణనీయంగా పెరిగింది. పేద, గొప్ప, గ్రామం, పట్టణ ప్రాంతాల అనే భేదం లేకుండా ఎక్కువ మంది ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారు. యువత ఇతరులను చూసి ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్ తయారైంది. ఈ దురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్లో గుట్కా, ఇతర మత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్నిచోట్ల ఈ అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తుపదార్థాల నుంచి యువతను దూరం చేయలేం.

■ ఎన్.రాజేష్, నల్గొండ

యోగా క్లాసులు నిర్వహించాలి

యోగా తరగతులు నిర్వహించడం పాఠశాలల బాధ్యతగా చేయాలి. కొన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు యోగా నేర్పిస్తున్నారు. పిల్లలు ఈ సమయంలో అలసిపోతారు. ప్రాతఃకాల సమయాన్ని యోగా క్లాసులు నిర్వహించి ప్రతిదినం పిల్లలను మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించాలి. అవగాహన క్లాసులు నిర్వహించాలి. కళాశాలల్లో కూడా యోగా క్లాసులు నిర్వహించాలి.

■ ఆమంచర్ల ఉష, తిరుపతి

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వీగిపోతున్న కేసులు, దిగజారుతున్న ప్రతిష్ట

దామెర్ల సాయిబాబ

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎంతముఖ్యమో శాంతి భద్రతలు కూడా అంతే ముఖ్యం. శాంతిభద్రతల సమస్య విషమిస్తే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా అమలు చేయడం అంత సులభం కాదు. శాంతిభద్రతలు క్షీణించిన నాడు అరాచకం ప్రబలుతుంది. అందుకే గతంలో కొన్ని అరాచక శక్తులు అభివృద్ధికి మోకాలొడ్డిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించే రాజులలో సైతం శాంతిభద్రతలను నిర్లక్ష్యం చేసి కూలిపోయిన వారెందరో ఉన్నారు. అలాగే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా శాంతిభద్రతలు క్షీణించి అదుపు చేయలేక పదవులు పోగొట్టుకున్న పెద్దలు ఎందరో ఉన్నారు. అందుకే శాంతిభద్రతలకు అంత ప్రాముఖ్యత ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల చరిత్రలో శాంతిభద్రతల విభాగం ఏదో ఒకటి రెండు సందర్భాల్లో తప్ప ముఖ్యమంత్రులే స్వయంగా పర్యవేక్షించారు. హోంమంత్రులున్నా శాంతిభద్రతలు లేని శాఖ లేనివారే.రానురాను హోంమంత్రి పదవి దర్జాకు దర్పానికి తప్ప నామమాత్రంగా మిగిలిపోతున్నదనే చెప్పొచ్చు. కానీ ఎక్కడా ఏమూల శాంతిభద్రతలకు విఘాతం కలిగినా హోంమంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ వస్తూనే ఉంటుంది. ఆ సంగతి అలా వదిలిపెడితే. రెండు తెలుగు రాష్ట్రాల్లో పోలీసులు అంతోఇంతో సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారనే చెప్పొచ్చు. దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలు తదితర నేరాలు అరికట్టలేకపోయినా సంఘటనలు జరిగినతర్వాత నిందితులను పట్టుకోగలుగుతున్నారు. కొంత మేరకు దోపిడీకి గురైన సొమ్మును రికవరీ కూడా చేస్తున్నారు. హత్యలు, మానభంగాలు, తదితర కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నిందితులను పట్టుకుంటున్నారు. కానీ సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి కేసులు వీగిపోయే విధంగా రికార్డు తయారు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. పెరిగిన పని ఒత్తిడి, ముఖ్యంగా విఐపిల బందోబస్తుతోనే ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగాలకు ముప్పు తప్పదన్న భావన కిందిస్థాయి అధికారుల్లో పెరిగిపోవడంతో ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవ వైపు మొగ్గుచూపుతున్నారు. సమగ్రమైన దర్యాప్తువైపు దృష్టిసారించలేకపోతున్నారు.

> దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలు తదితర నేరాలు అరికట్టలేకపోయినా సంఘటనలు జరిగిన తర్వాత నిందితులను పట్టుకోగలుగుతున్నారు. కొంత మేరకు దోపిడీకి గురైన సొమ్మును రికవరీ కూడా చేస్తున్నారు. హత్యలు, మానభంగాలు, తదితర కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నిందితులను పట్టుకుంటున్నారు. కానీ సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి కేసులు వీగిపోయే విధంగా రికార్డు తయారు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. పెరిగిన పని ఒత్తిడి, ముఖ్యంగా విఐపిల బందోబస్తుతోనే ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగాలకు ముప్పులు తప్పవన్న భావన కిందిస్థాయి అధికారుల్లో పెరిగిపోవడంతో ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవ వైపు మొగ్గుచూపుతున్నారు. సమగ్రమైన దర్యాప్తువైపు దృష్టిసారించలేకపోతున్నారు.

ఒక్క మాట

సిటీ టాస్క్‌ఫోర్సు కార్యాలయంపై జరిగిన దాడి కేసులో పోలీసుల వాదన వీగిపోయింది. వారందరిని నిర్దోషులుగా న్యాయస్థానం విడుదల చేసింది. 2005 అక్టోబరులో టాస్క్‌ఫోర్సు కార్యాలయంపై ఆత్మాహుతిదాడి జరిగింది. హోంగార్డు సత్యనారాయణ మృతి చెందారు. అప్పట్లో సంచలనం కలిగించిన ఈ కేసును పోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకొని పందొమ్మిది మందిపై అభియోగాలు మోపారు. కేసు విచారణ జరుగుతున్న సమయంలో పాకిస్థాన్‌కు పారిపోయిన ఉగ్రవాద సోదరులు అక్కడ పేలుడులో మరణించగా మరో ఇద్దరు ఇండియాలో వేర్వేరు ప్రాంతాల్లో మరణించారు. పోలీసులకు పట్టబడ్డ పదిమందిలో ఒకరు అనారోగ్యకారణంతో ముందుగానే బెయిల్ పొందగా, మిగిలిన తొమ్మిది మందిపై ఆరోపణలను న్యాయస్థానం కొట్టివేసింది. బాబ్రీమసీదు ధ్వంసం తర్వాత 1993లో హుమయూన్ నగర్ అబిడ్స్ పోలీసు స్టేషన్లపై జరిగిన బాంబుదాడి ఘటనలో దోషులుగా పేర్కొన్న వారంతా నిర్దోషులని కోర్టు తేల్చింది. అలాగే ఒక ప్రముఖ సినీనటుడి ఇంట్లో జరిగిన కాల్పుల ఘటన అప్పట్లో రాజకీయవర్గాల్లో సంచలనం రేపింది. సినీ నిర్మాత తీవ్రంగా గాయపడిన ఆ కేసు న్యాయస్థానంలో వీగిపోయింది. ఇక మక్కామసీదు పేలుడు కేసు పోలీసుల సామర్థ్యాన్ని ఎత్తిచూపిందనే చెప్పొచ్చు. 2007 మే 18న జరిగిన సంఘటనలో పదహారు మంది మరణించారు. ఆ సంఘటనకు ఐఎస్ఐ ప్రేరేపిత లష్కర్-ఎ- తోయిబాతోపాటు దాని అనుబంధ ఉగ్రవాదసంస్థలు కారణమని అప్పట్లో పాతబస్తీకి చెందిన ముప్పై మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అయితే ఊహించని విధంగా ఈ ఘటనకు మరో ఉగ్రవాద సంస్థ కారణమని తేలడంతో దర్యాప్తు సంస్థలే విస్తుపోయాయి. దీంతో 2012లో ఈ కేసు కోర్టులో వీగిపోవడంతో పాటు దోషులుగా శిక్ష అనుభవించిన ముప్పైమందికి అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి మూడు లక్షల రూపాయల నష్టపరిహారం అందచేసి తొలిసారిగా వారందరికి మంచి క్యారెక్టర్ సర్టిఫికెట్ ఇచ్చారు. మక్కామసీదు పేలుళ్ల ఘటనలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించలేదని వ్యాఖ్యానాలు వెలువడ్డాయి.

ఇకపోతే ముంబాయి మాఫియా గ్యాంగ్ బాబారెడ్డి అలియాస్ అజీజ్‌రెడ్డి కేసు విషయంలో పోలీసులు విఫలమయ్యారని చెప్పొచ్చు. మాఫియా కార్యకలాపాలకు దిగి అనేక మంది సినీతారలు, బడా నేతల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి స్మగ్లింగ్‌కు పాల్పడి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. దీంతోపాటు అనేక కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన నిర్దోషిగా విడుదలయ్యాడు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎన్నో కేసులు ఇలానే వీగిపోయాయి, వీగిపోతున్నాయి. ప్రధానంగా అయేష హత్యకేసులో ఎనిమి దేళ్ల అనంతరం నిందితుడిని నిర్దోషిగా విడుదల చేశారు. ఇప్పుడు ఆమె తల్లిదండ్రులుఅసలుదోషులు ఎవరో దర్యాప్తు చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్ న్యాయస్థానం ముందు విచారణకుఉంది. ఇలా ఎన్నో ముఖ్యమైన కేసులు వీగిపోతున్నాయి. చిన్నాచితక కేసుల గురించి చెప్పక్కర్లేదు. ఈ కేసులు వీగిపోవడానికి కారకులు,కారణాలు ఎన్నో ఉన్నాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసి సిఆర్‌పిసి ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసుల అధికారులవాదన కూడా సమంజసమే. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కూడా మరొక కారణం. కేసుల విషయంలో సాక్ష్యం ఎంతోకీలకం. ఏళ్ల తర బడి కేసులు నడవడం, సాక్ష్యాలు తారుమారు కావడం లాంటి కార ణాలు ఎన్నో ఉన్నాయి. చట్టంలో ఉన్నలొసుగులు కూడా నిందితులకు ఉపయోగపడుతున్నాయి. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలుచేస్తున్నారనేది ప్రశ్న. ధనిక,పేద, తేడాలు లేకుండా ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరు పేదలు పోలీసు స్టేషన్‌కువెళ్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలుపెట్టి లక్షలాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులుతిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బునుపోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంద ర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో గత ఐదేళ్లల్లో దాదాపు పదివేల కోట్ల రూపాయలకుపైగా ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అనధికార సమాచారం. ఇందులో రికవరీ మాటఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలులేవు. ఇలా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఇళ్లస్థలాలు, అమ్మకాల్లో ఘరానా మోసం చేసిన పెద్దలు ఎందరో నిర్భయంగా తిరుగుతున్నారు. నిన్న గురువారం ప్రముఖ సినిమా నటుడు, దర్శకుడు ఏకంగా విలేకర్ల సమావేశం పెట్టి పేరు మోసిన పెద్ద కంపెనీ తమను మోసం చేసిందని ఆరోపించారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరు ఏమీ చేయరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్న ది. ఫలితంగా ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయాల్లో కొందరు బాధి తులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయంసంగతి ఎలా ఉన్నా కేసును నమోదు చేసుకోవడానికి కూడా కొన్ని పోలీసు స్టేషన్ అధికా రులు ఇష్టపడటం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్‌కురాకుండా చేసి పంపుతున్నారు. ఇది పూర్తిగాసివిల్ తగాదా అని జోక్యం చేసు కోవడానికి వీలులేదని కోర్టులకు వెళ్లి కేసులు పెట్టి వసూలు చేసుకో మని సలహా ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదుచేయాల్సిఉంటే సాక్ష్యాధారాలు ఉన్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి సంతృప్తి చెందితేనే కేసునమోదుచేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసు వేరే పనిచేయలేరనేవాదనను తోసిపుచ్చలేం. నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ఏదిఏమైనా పాలకులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని వివిధశాఖల మధ్య లోపించిన సమన్వయాన్ని పెంపొందించి న్యాయస్థానాల్లో కేసులు వీగిపోకుండా పటిష్టచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పెన్ను కన్నా గొప్పది కెమెరా కన్ను

గుర్రం రాంమోహన్‌రెడ్డి

'వేయి పదాలు కూడా చెప్పలేని భావాన్ని ఒక ఛాయా చిత్రం చెబుతుంది. గతాన్ని, వర్తమానాన్ని భవిష్యత్ తరాలకు చూపించే అద్భుత కళే ఫొటోగ్రఫీ. కను రెప్పపాటు కాలంలో క్లిక్‌మన్న వెలుతురుతో కూడిన చిరుసవ్వడి' దేశ కాలమాన, ఆర్థిక రాజకీయ పరిణామాలన్నిటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫొటో జర్నలిస్ట్ నిరంతర శ్రామికుడు. తెల్లవారు లేస్తే కాఫీ కప్పు చేతపట్టుకొని చూసే అందుబాటులో ఉన్న దినపత్రికనో,వారపత్రికనో తిరగేసేపాఠకుడిని ముమ్ముందుగా ఆకర్షించేది వార్త చిత్రాలే. లక్షలాది మంది నిత్యం చూసే అలాంటి చిత్రాలను అందించేది ఫొటో జర్నలిస్టులే. సామాన్యుని మొదలుకొని, మేధావుల వరకు ఉత్తేజపరిచే చిత్రం. వేల మాటలతో వర్ణించి చెప్పే దానికంటే ఒక్క ఫొటో చూస్తే అనంతకోటి భావాలు చూపరుల మనసుల్లో ఓలలాడుతాయి. తన ఫొటోలతో అందరినీ ఉత్తేజితుల్ని చేసి ఫొటో జర్నలిజం వృత్తిలో భాగంగా ఎదుర్కొనే ఇబ్బందులు ఎన్నో. శారీరక, భౌతిక దాడులు, మానసిక ఒత్తిళ్లు తట్టుకుని తన పని విజయవంతంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎంతోశ్రమకోర్చి తీసిన ఒక మంచిచిత్రాన్ని పది మందిప్రత్యేకంగా మెచ్చుకున్నప్పుడు కలిగే సంతృప్తి చెప్పగలది కాదు. దశాబ్దాలు, శతాబ్దాల కాలంపాటు శాశ్వతంగా నిలిచిపోయే జ్ఞాపకంగా, అనుభూతిగా మిగిలిపోతుంది.

ఛాయాచిత్రం ఆవిర్భవించి ఈ ఆగస్టు 19నాటికి 178 సంవత్సరాలైంది. ప్రేయసీ ప్రియుల మనోభావాలకు అద్దంపట్టేది ఛాయా చిత్రమే. ఇంతెందుకు పెళ్లి చూపుల కోసం ముందుగా మనం పంపమనేది, పంపించేది చూసేది ఫొటోనే కదా! మన కంటిచూపు చేరని చోట,కెమెరా కన్నుసాయంతో చూడటం. లియొనార్డో డావిన్సీ 1559వ సంవత్సరంలో గుహలాంటి చీకటిగది రూపకల్పనకు శ్రీకారం చుట్టడంతో ఫొటోగ్రఫీకి బీజంపడింది. అప్పటి నుండి శాస్త్రవేత్తలు, అవిరళకృషితోడై చివరికి 1839 ఆగస్టు 19వ తేదీన ఫ్రాన్స్‌లో ఫొటోగ్రఫీ డేగా గుర్తింపు పొందింది. ఆనాడు సాంకేతిక ప్రక్రియగా ప్రారంభమైన ఫొటోగ్రఫీ నేడు వృత్తిగా స్థిరపడింది. బ్రీచ్ జోసఫ్ సిసాఫర్ అనే శాస్త్రవేత్త ఈ ఫొటోగ్రఫీని వెలుగులోకి తెచ్చాడు. ఆ తర్వాత రాజా దీన్ దయాళ్ శర్మ మనదేశంలో వ్యాప్తి చెందడానికి కారణమయ్యాడు. 1854 మే 26వ తేదీన విలియమ్ హీమ్ అనే సోదరులిద్దరూ సూర్యగ్రహాన్ని తొలిసారిగా ఫొటో తీయగలిగారు. నెల్సన్ అనే శాస్త్రవేత్త తల్లిగర్భంలో శిశువు రూపుదిద్దుకునే మార్పుల గురించి పదేళ్లపాటు శ్రమించి ఎన్నో ఫొటోలు తీయగలిగారు. శ్రీపెరంబదూర్‌లో రాజీవ్‌గాంధీని చంపిన హంతకులను గుర్తించేందుకు కీలకమైన సాక్ష్యాలను అందించింది ఫొటోలే. ఈ సంఘటనలో ఫొటోలు తీస్తున్న ఫొటోగ్రఫర్ కూడా బాంబుపేలుడుకు అహుతైపోయాడు. కాని సంఘటనా స్థలంలో కెమెరా పడిఉండటం, అది పోలీసులకు దొరకడం,దీనిద్వారా వచ్చిన ఫొటోలఆధారంగా హంతకులను గుర్తించే మూలాధారాలను కనుగొనడం అందరికీ తెలిసిందే.

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఇంతెందుకు ఉదయాన్నే వార్తాపత్రిక చూస్తున్నప్పుడు ముందుగా మనచూపు వార్తవైపుకంటే ఫొటోల మీదకే వెళ్తుంది. ఫొటోకు అంతటిశక్తి ఉంది. కార్టూన్ వూహా అనుకుంటే వార్తాచిత్రం వాస్తవం. ఫొటోగ్రఫీ 19వ శతాబ్దంలో ప్రసార సాధనాల్లో ఒక ముఖ్యభాగమైంది. 1904లో డైలీ మిర్రర్ అనే బ్రిటిష్ పత్రిక వార్తకు సంబంధించి ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలిపే దృశ్యాన్ని విస్తృతమై పాఠకుల అభిమానాన్ని సంపాదించింది. దీంతో ప్రెస్ ఫొటో ఏజెన్సీలు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడ్డాయి.

ఇంకా చెప్పాలంటే పత్రికలు, వార్తా విలేకర్లతోపాటు ప్రత్యేకించి ఫొటోలు తీయడం కోసం ఫొటోగ్రాఫర్లను నియమించడం మనకు తెలుసు. ఢిల్లీకి చెందినరఘురామ్,ఎస్.పాల్ సోదరులు ముంబాయికి చెందిన ముఖేష్ వంటి ఫొటోగ్రాఫర్లు ఫొటో జర్నలిజం పట్ల ఆసక్తిని పెంచారని చెప్పవచ్చు. దిలీప్ బెనర్జీ, సిప్రాదాస్, శరత్ సక్సేనా, గంగాధర్, రవీందర్‌రెడ్డి గొప్ప ఫొటోగ్రాఫర్లుగా సమాజంలో గుర్తింపు పొందారు. బ్రిటిష్‌కి చెందిన దిరాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ, అమెరికాకు చెందిన ఫొటోగ్రాఫ్ సొసైటీ ఆఫ్ అమెరికా, మనదేశంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్ వంటి సంస్థలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. హైదరాబాద్‌కు చెందిన రవీందర్‌రెడ్డి, బాబ్రీమసీదు విధ్వంసాన్ని తన కెమెరాలో బంధించారు. టైమ్స్ లైఫ్ పత్రికలకు ప్రత్యేక ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్నదయనీత్‌సింగ్ ఫొటోగ్రాఫ్‌లో కొత్త ఒరవడిని తీసుకొచ్చారు. జరిగిపోయిన సంఘటన ఫొటోతీయకపోతే ఆసంఘటన మనకోసం మళ్లీ జరగదుకదా!ఫొటోగ్రాఫ్‌లో పద్మశ్రీపొందిన తొలివ్యక్తి టి.కాశీనాథ్ మన తెలుగువాడు కావడంవిశేషం. మనిషి వేసే ప్రతి అడుగు సమాజం వైపు పురోభివృద్ధి అడుగుగా భావించాలి. హృదయాన్ని కదిలించినా,మనసునురగిలించినా, కొత్తఅనుభూతుల్ని సృష్టించినా, అనంతమైన ఆకాశాన్ని అరచేతికి అందివ్వగల శక్తి కెమెరాకన్నుకే ఉందనడంలో సందేహంలేదు. అలాగే మనరాష్ట్రానికి చెందిన తమ్మా శ్రీనివాసరెడ్డి ఫొటోగ్రఫీలో ఉన్నతశిఖరాలు అధిరోహించారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ బహుమతులు అందుకున్నారు. ఈయన తీసిన ఎన్నోఫొటోలు దేశవిదేశాలకు చెందిన ఎన్నో పత్రికలు నిత్యం ప్రచురిస్తూనే ఉన్నాయి. మచిలీపట్నానికి చెందిన బి.రమణ సునామి సమయంలో మంగినపూడిబీచ్‌లో తీసినఫొటోలు ప్రపంచవ్యాప్తంగా పత్రికలు ప్రచురించాయి. ప్రశంసలందుకున్నాయి. శాస్త్ర పరిశోధనల్లో, వాణిజ్యప్రకటనల్లో జర్నలిజంరంగంలో ఫొటోగ్రఫీ రాణిస్తోంది. కమర్షియల్ ఫొటోగ్రఫీ ఆర్ట్ ఫొటోగ్రఫీ, ఫొటో జర్నలిజం, రిప్రోగ్రఫీ, సైంటిఫిక్ ఫొటోగ్రఫీ, సినిమా టోగ్రఫీ వీడియోగ్రఫీ, అంటూ ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందింది ఫొటోగ్రఫీ, దేశంలో యూనివర్శిటీ ఆఫ్‌మైసూర్ అలహాబాద్ యూనివర్శిటీ జవహర్‌లాల్ టెక్నాలాజికల్ యూనివర్శిటీ వంటి ఎన్నో విశ్వవిద్యాలయాలు ఫొటోగ్రాఫిక్ డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నాయి. ఏకాగ్రత, నిశిత పరిశీలన, కళాదృష్టి,దృశ్యాత్మక ఊహాశక్తి, జ్ఞాపక శక్తి, ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత, ఓర్పు,అప్రమత్తత వీటన్నిటి కలయికే ఫొటోగ్రాఫర్.తెలుగులో ఈయన్ని ఫొటోకారుడుఅనొచ్చు. విశ్వాన్ని సైతం తన పెట్టెలోబంధించే శక్తి కెమెరాకుంది.కొండను సైతం తనలో దాచేసుకుంటుంది. అందుకే క్లిక్-క్లిక్‌లో కిక్ ఉందంటాను.❐

(రచయిత: సీనియర్ రిపోర్టర్)

అవకాశాలు అందిపుచ్చుకునేలా మహిళలకు శిక్షణ

శిరందాసు నాగార్జున

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయ సంఘాలకు పూర్వవైభవం తీసుకురావాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఐదువేల మంది ఉద్యోగులు మహిళా సంఘాల నాయకులు, ముఖ్యసభ్యులతో సమావేశమై వారి ఆదాయం పెంచే మార్గాలపై సమగ్ర కార్యాచరణప్రణాళికలు రూపొందిస్తున్నారు. మరో పక్క డ్వాక్రా మహిళలందరికీ వెంటనే నైపుణ్య శిక్షణ, కనీస విద్య అందించే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయిలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి కుటుంబం నెలకు రూ. 10వేల ఆదాయం సంపాదించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆ ఆదాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. మహిళా స్వయంసహాయ సంఘాలలోని సభ్యుల విద్యార్హతలు,కుటుంబసభ్యులపై ఆధారపడ్డ వారెందరు, వారికి ఉన్న నైపుణ్యాలు ఏమిటి? ఎటువంటి అవకాశాలు వారికి కల్పించవచ్చు. మార్కెట్ వసతులు ఎలా ఉన్నాయి. మొదలైన సమాచారం మొత్తం సేకరించి వారికి ఏయే రంగాలలో చేయూతను అందించాలో సమగ్ర కార్యప్రణాళికలను రూపొందిస్తున్నారు. డ్వాక్రా మహిళలు ఏయే వృత్తులలో ఎంత మంది ఉన్నారో సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) ఒక సర్వే నిర్వహించింది. సుమారు 50 లక్షల మంది వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలోఉన్నట్టుతేలింది. వ్యవసాయరంగంలో ఉన్నమహిళల ఆదాయం పెంచేందుకు భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ (బిఎఐఎఫ్) అనే స్వచ్ఛంద సంస్థ సహకరిస్తోంది. ప్రతి మండలంలో రిటైల్ రంగంలో ఉన్న మహిళల కోసం పతంజలి లాంటి ఏజెన్సీల ద్వారా ఫ్రాంచైజీలు పెట్టించే ఏర్పాటుచేయడమేకాకుండా హస్తకళల వస్తువులను విక్రయించేందుకు ఇ-మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. =

రాష్ట్రంలో ప్రస్తుతం 9,01,567 స్వయం సహాయ బృందాల (సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు)లో 90.81 లక్షల మంది సభ్యులున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 7.11 లక్షల గ్రూపుల్లో 71.75 లక్షల మంది ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 1.91 లక్షల గ్రూపుల్లో 19.06 లక్షల మంది ఉన్నారు. ఈ గ్రూపుల్లో అట్టడుగు వర్గాలకు చెందిన చెంచు, యానాది వంటి కులాలకు చెందిన మహిళలు కూడా ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లోని గ్రూపుల కార్పస్ రూ. 1,162.62 కోట్లు. గ్రామీణ ప్రాంత గ్రూపుల కార్పస్ రూ. 6,627.95 కోట్లతో పాటు సభ్యులు రూ. 4,585.36 కోట్లు పొదుపు చేశారు. 99.47 శాతం మంది అంటే 90,33,342 మంది సభ్యుల ఆధార్ సమాచారాన్ని అనుసంధానం చేశారు. ఈ గ్రూపులను బ్యాంకులతో జతపరచడంలో మహిళలు స్వయం ఉపాధి ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నారు. గత ఏడాది 4,59,815 గ్రూపులు లక్ష్యానికి మించి రూ.14,271 కోట్లు తీసుకున్నాయి. ఈ ఏడాది జూన్ వరకు 26,276 గ్రూపులు రూ.674.76 కోట్లు తీసుకున్నాయి. చంద్రన్న చేయూత మూలధన పెట్టుబడి పథకం కింద ఒక్కో సభ్యురాలికి రూ.10వేల చొప్పున మొత్తం పదివేల కోట్ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 8.2 లక్షల గ్రూపులకు పెట్టుబడి నిధి కింద రెండు విడతలుగా రూ. 4,972 కోట్లు ఇచ్చారు. అంతేకాకుండా 2014 ఫిబ్రవరి నుంచి 2015 ఏప్రిల్ వరకు గ్రూపులకు వడ్డీ రాయితీ కింద రూ. 1842 కోట్లు విడుదల చేశారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి రూ. 700 కోట్ల మేరక వడ్డీ రాయితీని గ్రామీణ, పట్టణప్రాంతస్వయం సహాయక సంఘాలకు విడుదల చేయనున్నారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని ఏడు లక్షల స్వయం సహాయ సంఘాలకు లబ్ధి చేకూరుతుంది. మహిళా సంఘాల ద్వారా అమలు అవుతున్న ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, పండ్లతోటలు, ఎవెన్యూప్లాంటేషన్ తదితర కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి.

వీటన్నిటికీ తోడు స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ద్వారా వివిధపథకాల కింద పేద మహిళా గ్రూపులకు రుణాలు అందచేస్తున్నారు. స్త్రీనిధి ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ 30 వరకు 22,271 గ్రూపులకు చెందిన 99,126 మందికి రూ. 213.84 కోట్ల రుణాలు అందచేశారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో 42,883 ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది. ఆరున్నర లక్షల పశుగ్రాసం కోసం 65వేల ఎకరాల్లో పశుక్షేత్రాల ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రతి పంచాయితీకి పశుమిత్రు లుగా డ్వాక్రా సభ్యులను నియమించి వారికి నెలకు రూ. 2,500 ఆదాయం వచ్చే ఏర్పాటు చేయనుంది. ❐

రెండు పార్టీలకూ అసమ్మతి సెగ!

బెంబేలెత్తుతున్న 'నేతలు'

కాకినాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి: అధికార టిడిపి, ప్రతిపక్ష వైఎస్సార్సీ మధ్య కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు ఒకవైపు తీవ్ర ఉత్కంఠను రేపుతుంటే, మరోవైపు ఈ రెండు పార్టీలను అసమ్మతి వెంటాడుతోంది. ఎన్నికల కమిషన్ జోక్యంతో ఏడేళ్ల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికలను ఈ రెండు ప్రధాన పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్నికల బరిలోకి దిగాయి. ఈ రెండు పార్టీలను ఇప్పుడు టిక్కెట్లు దక్కని ఆశావహుల నుంచి అసమ్మతి రాగం వెంటాడుతోంది. అధికార తెలుగుదేశం పార్టీ అయితే ఏకంగా తొమ్మిది డివిజన్లను మిత్రపక్షమైన భాజపాకు కట్టబెట్టడం ఇప్పటికీ ఆ పార్టీ నేతలు కొంత మందికి మింగుడు పడని అంశంగా మారింది. ఈ తొమ్మిది డివిజన్లలో ఎన్నో ఏళలు పెట్టుకుని పార్టీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన పార్టీ సీనియర్ కార్యకర్తలు ఇప్పుడు తెదేపా ముఖ్యనేతలపై కారాలు మిరియాలు నూరుతున్నారు. టిక్కెట్ దక్కని ఆశావహులు చాలా మంది ఆయా డివిజన్లలో తెదేపా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు. మేయర్ అభ్యర్థి విషయంలో కూడా తెదేపాలో తీవ్ర గందరగోళమే నెలకొందని చెప్పాలి. మేయర్ పదవికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచించిన అభ్యర్థిని గాకుండా పార్టీ ముఖ్యనేతలు వేరోక అభ్యర్థిని ఎంపిక చేయడంపై పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీ ముఖ్యనేతలు ఎవరికి వారే టిక్కెట్లు తమ అనుచరగణానికి కట్టబెట్టుకున్నారనే ప్రచారం కూడా జోరుగానే ఉంది. ఈ నేపధ్యం టిడిపిలో నేతల మధ్య విభేదాలుకాస్తా కార్చిచ్చులా రగులుతూనే ఉన్నాయి. నేతల మధ్య విభేదాలు ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదన్న అభిప్రాయాన్ని రాజకీయ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇకపోతే ప్రతిపక్ష వైఎస్సార్సీలోకూడా టిక్కెట్లు కేటాయించే విషయంలో గందగోళమే నెలకొంది. పార్టీ ముఖ్యనేతలు ఇక్కడే మకాం వేసి స్థానిక నేతల మధ్య నెలకొన్న విభేదాలను ఎక్కడా బయటకు రానివ్వకుండా జాగ్రత్త పడినప్పటికీ, ఆ వ్యవహారం కాస్త పుకార్లు షికార్లు చేసింది. సిటీ కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ముత్తా శశిధర్ మధ్య టిక్కెట్లు కేటాయింపుపై ఒకింత గందరగోళం నెలకొందన్న ప్రచారం జోరుగానే వినవచ్చింది. ఏకంగా మూడు నాలుగు రోజుల పాటు ఈ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పార్టీ ముఖ్యనేతలు పడరాని పాట్లు పడ్డారు. తన ప్రమేయం లేకుండా కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిధిలో ఉన్న ఆరింటిలో ఒక సీటును వేరొకరికి కట్టబెట్టడంపై వైకాపా జిల్లా అద్యక్షుడు కురసాల కన్నబాబు ఒకింత అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పార్టీలో కూడా నేతలు తమ తమ అనుచరగణానికి టిక్కెట్లు ఇప్పించుకునేందుకు తీవ్రస్థాయిలో కుస్తీపట్టారు. వైకాపాలో టిక్కెట్లు దక్కని ఆశావహులు ఇప్పుడు డివిజన్లలో ఆ పార్టీ అభ్యర్థులకు పైకి అనుకూలంగా ఉన్నట్టు వ్యవహరిస్తూ, వాస్తవానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటున్నారు. ఇదేగనుక కొనసాగితే డివిజన్లలో పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైకాపా అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి ముందస్తుగా 28 డివిజన్లలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. భాజపా-టిడిపి పొత్తు నేపధ్యం భాజపాకు తొమ్మిది డివిజన్లను కేటాయించారు. అయితే వాస్తవానికి భాజపా అభ్యర్థులు తొమ్మిది డివిజన్లలోనే గాకుండా చాలా డివిజన్లలో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. ఇప్పుడు పొత్తు మాటటుంచితే తెదేపాకు వ్యతిరేకంగా టిక్కెట్లు దక్కని భాజపా అభ్యర్థులు విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. భాజపాకు కేటాయించిన తొమ్మిది డివిజన్లలో టిడిపి అభ్యర్థులు కూడా భాజపాకు వ్యతిరేకంగా బరిలో ఉన్నారు. అసమ్మతి రాగంతో ఇప్పుడు అధికార టిడిపి, ప్రతిపక్ష వైఎస్సార్సీ పార్టీల నేతలు మాత్రం బెంబేలెత్తుతున్నారు. ఎన్నిఎలా వున్నా నువ్వా, నేనా అన్న రీతిలో పోరాడేందుకు నగర ఎన్నికలకు ఈ రెండు ప్రధాన పార్టీలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, ఎన్నికల కమిషన్ జోక్యంతో ఏడేళ్ళు అనంతరం జరుగుతున్న ఈ ఎన్నికలను ఈ రెండు పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునా న్నయి. ఎక్కువ సమయం ఇవ్వకుండా నెల రోజుల వ్యవదిలోనే ఎన్నికలు ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించడంతో ఒక్కసారిగా ఈ రెండు పార్టీలు ఉలిక్కిపడ్డాయి. సమయం తక్కువగా ఉన్న నేపథ్యం ఎన్నికలను ఏవిధంగా ఎదుర్కొని గట్టెక్కాలనే దానిపై టిడపి, వైఎస్సార్సీ రెండు పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతున్నాయి.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం

జిజిహెచ్‌లో నూతన డయాలసిస్ వార్డు ప్రారంభం

గుంటూరు మెడికల్, ఆగస్టు 18, ప్రభాతవార్త : రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్‌వార్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర ్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు పిపిపి పద్ధతిలో గత 2009సంవత్సరంలో బిబ్రాన్ కంపెనీ డయాలసిస్ సేవలు అందించే ఒప్పందం ముగియటంతో టెండర్ల పక్రియ ద్వారా హైదరాబాద్‌కు చెందిన నెఫ్రోప్లస్ కంపెనీ టెండర్ దక్కించుకుందన్నారు. నూతన డయాలసిస్‌వార్డులో 19డయాలసిస్ మిషన్లద్వారా ప్రతిరోజు 80మందికి ఉచితంగా డయాలసిస్ చేయించుకునే సదుపాయం కలిగిందన్నారు. ఆసుపత్రి 18ఎకరాల స్థలంలో ఉండగా ఖాళీస్థలాన్ని సద్వినియోగం పరుచుకునేలా ప్రాణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిజిహెచ్‌లో రోజుకు 4000మంది ఔవుట్ పేషెంట్ విభాగంలో వైద్యం పొందుతున్నారన్నారు. ప్రభుత్వాసుత్రుల్లో ప్రశవాల సంఖ్య పెరిగేవిధంగా చర్యలు చేపట్టడంతో రోజుకు 1200 ప్రశవాలు జరుగుతున్నాయన్నారు. జిజిహెచ్‌లో పారిశుద్ధ్యం బాగా మెరుగుపడిందని ప్రజలు ఇక్కడ మెరుగైన వైద్యసేవలు పొందుతున్నారని కితాబిచ్చారు. ఆధార్‌కార్డుతో ఉచిత డయాలసిస్‌సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే కిడ్నీ వ్యాధి గ్రస్తులకు డయాలసిస్ చేయించుకునేవారికి త్వరలో రూ.2500పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోగుల సంఖ్య పెరగటంతో సిబ్బంది సంఖ్య అందుకు తగ్గట్లుగా లేదని అన్నారు. త్వరలో పిజి విద్యపూర్తిచేసిన వైద్యవిద్యార్థులను డైరెక్ట రిక్యూర్ట్‌మెంట్‌ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా విధుల్లోకి తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే వైద్యులకు టైంబౌండ్ ప్రమోషన్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. జిజిహెచ్‌కు నెరవేరని కలగా మిగిలిన ఎమ్మార్ఐ మిషన్‌ను త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. అనంతరం జిజిహెచ్‌లో ఉచిత మోకీళ్లమార్పిడి చేయించుకున్న 11మంది రోగులతో భేటి అయ్యి వారి ఆరోగ్యపరిస్థితి, జిజిహెచ్‌లో పొందిన వైద్యసేవలపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. చివరగా మంత్రి కామినేనిని ప్రభుత్వ వైద్యులసంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు, డిఎంఈ ఎకడమిక్ డాక్టర్ బాబ్జిరావు, డాక్టర్ సుబ్బారావు, ఏపి మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ రాజారావు, గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుబ్బారావు, సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు, ఏవో మాజేటి రత్నరాజు, ఆర్‌ఎంవోలు డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ రమేష్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం ఛైర్మన్ చుక్కా ఏసు రత్నం, డాక్టర్ జి.బాబురావు పాల్గొన్నారు.




శుక్రవారం జిజిహెచ్ డయాలసిస్ వార్డులో రోగులను పరామర్శిస్తున్న మంత్రి కామినేని

డాక్టర్ పోట్ల శివయ్యను అభినందించిన మంత్రి కామినేని

గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల కాలంలో ఉచిత మోకీళ్ళమార్పిడి ఆపరేషన్లు 11వరకు జరిగాయి. ఇందులో 8మందికి జరిగిన క్లిష్టమైన ఆపరేషన్లలో సాంకేతిక సహకారం అందించి ఆపరేషన్లు విజయవంతం కావడంలో తోడ్పడిన శ్రీ రామచంద్ర జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ పోట్ల శివయ్యను మంత్రి డాక్టర్ కామినేని, సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు, ఆర్థోవిభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్‌లు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో పేదరికంలో ఉన్నవారికి ప్రైవేట్ సూపర్‌స్పెషాలిటి వైద్యులు కూడా ముందుకు వచ్చి జిజిహెచ్‌లో మరింతమంది వైద్యులు వైద్యసేవలందించాలని ఆకాంక్షించారు.

స్టేట్ ఫుడ్ కమిషన్‌కు జవసత్వాలు

రైతు బజార్లకు పూర్వవైభవం: సిఎం చంద్రబాబు



విజయవాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆహార బధ్రత కల్పించడమే లక్ష్యంగా స్టేట్ ఫుడ్ కమిషన్‌కు పూర్తి జవసత్వాలు కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. ఆహార భద్రతతోపాటు ధరల నియంత్రణ, నాణ్యత గల పౌష్టికాహారాన్ని అందించడం వంటి బాధ్యతలతో ఈ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఫుడ్ కమిషన్, రైతు బజార్లు, విలేజ్ మాల్స్ వంటి అంశాలపై సమీక్షించారు. జాతీయ ఆహార బధ్రతా చట్టం 2013లోని సెక్షన్ 40ను అనుసరించి రాష్ట్ర ఆహార భద్రత నిబంధనలు, 2017ను రూపొందించారు. జిల్లాల జాయింట్ కలెక్టర్2 ఇక నుంచి డిస్ట్రిక్ట్ గ్రీనియన్స్ రెడ్రస్సల్ అధికారిగా వ్యవహరిస్తారు. రాష్ట్ర స్థాయిలో దీనిపై త్వరలో ఒక కార్యగోష్టిని నిర్వహించనున్నారు. ఇందులో ఫుడ్ కమిషన్ భాగస్వామ్యులు, డీజీఆర్‌వోలు, స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల విద్యాశాఖ అధికారులు పాల్గొంటారు. కమిషన్ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు జరుపుతామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని రైతు బజార్లను పౌరసరఫరాలశాఖకు అనుసంధనం చేయాలన్న ప్రతిపాదనపై సమావేశంలో చర్చించారు. 10వేల జనాభాకు ఒకటి చొప్పున మొత్తం 500రైతు బజార్లను ఏర్పాటు చేస్తున్నట్టు పౌరసరఫరాలశాఖ కమిషనర్ రాజశేఖర్ వివరించారు. నాలుగైదు మాసాల వ్యవధిలో 300రైతు బజార్లను ప్రారంభిస్తామని తెలిపారు. వీటిని క్రమంగా పార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లుగా మారుస్తామని చెప్పారు. 18ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా రైతు బజార్ వ్యవస్థను ప్రవేశపెడితే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు వీటి అసలు లక్ష్యాలను దెబ్బతీశాయని ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. రైతులు పండించిన ఉత్పత్తులకు రైతు బజార్లలో గిట్టుబాటు ధర దక్కేలా చేయడమే గాక, వినియోగదారుడికి ప్రయోజనం కలిగిలే ధరల నియంత్రణ జరిగేదని గుర్తు చేశారు. ఎరువులు, విత్తనాల దగ్గర్నుంచి సమస్తం రైతు బజార్లలో లభ్యమయ్యేలా మళ్లీ వాటికి పునర్ వైభవాన్ని తీసుకురావాలని చెప్పారు. దీనిపై నాలుగు రోజులలో స్పష్టమైన కార్యప్రణాళికతో రావాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో విలేజ్ మాల్స్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు. చిత్తూరు జిల్లాలో అన్ని రకాల ఉత్పత్తులను వినియోగదారుడికి అందించేలా 'స్టోర్ బాక్స్' పేరుతో చేసిన ప్రయోగం అనూహ్య ఫలితాలను సాధించిందని, ఈ తరహాలో విలేజ్ మాల్స్‌ను ఏర్పాటు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళలకు పౌష్టికాహారాన్ని అందించే అన్న అమృతహస్తం ఏడు మాసాల నుంచి మూడేళ్ల వయసు వరకు గల చిన్నాఉలకు ఉద్దేశించిన 'బాలామృతం' పథకాలపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అదికారులతో చర్చించారు. వీటిని మరింత సమర్థంగా నిర్వహించేలా పక్కాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

టిటిడి అవసరాలకు శ్రీవారి సేవకులు కావలెను

భక్తులకు అత్యుత్తమ సేవలకోసం నూతన మార్పులు: జెఇఒ శ్రీనివాసరాజు


శుక్రవారం తిరుమలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి జెఇవో శ్రీనివాసరాజు

తిరుమల, ఆగస్టు 18, ప్రభాతవార్త: శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల టిటిడిలో భక్తులకు అవసరాలకు తగ్గట్లు సేవలందించేందుకు శ్రీవారి సేవకులు రావాలని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిరుమలలో సంవత్సరం పొడవునా శ్రీవారి సేవకులు తమతోటి భక్తులకు ఇతోధికసేవలందిస్తున్నారని తెలిపారు. తిరుమలలోని గోకులం అతిథి గృహంలో శుక్రవారం ఉదయం టిటిడిలోని విభాగాధిపతులతో శ్రీవారి సేవకుల విస్తరణ, మరింత సేవలు వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత ఉన్నతమైన ప్రమాణాలతో అత్యుత్తమ సేవలందించేందుకు శ్రీవారి సేవా విభాగంలో నూతన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. తిరుమల స్వచ్ఛ భారత్‌లో ఎంపికైనట్లే శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంలో 'ఆలయ స్వచ్ఛసేవ' (ఫ్లోర్ క్లీనింగ్)ను ప్రవేశపెట్టేందుకు యోచిస్తున్నామని జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు వెల్లడించారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు త్వరలో ఈ విధానాన్ని అమలుచేసేందుకు చూస్తున్నామని తెలిపారు. ఇందుకు శ్రీవారి సేవకుల నుంచి ముందుగా అంగీకారం తీసుకుని ఈ సేవకు వినియోగిస్తామని పేర్కొన్నారు. సేవకులకు మరింత మెరుగైన బసకల్పిస్తామని, శిక్షణ కార్యక్రమాలు మెరుగుపరుస్తామని చెప్పారు. టిటిడి అవసరాలకు తగ్గట్లు సేవకులు రావాల్సివుందని, భవిష్యత్తులో శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని జెఇవో తెలిపారు. ఆయా విభాగాల్లో శ్రీవారి సేవకులు ఎంతమంది అవసరమో గుర్తించి ఈమేరకు కేటాయిస్తున్నట్లు శ్రీనివాసరాజు వివరించారు. తిరుమలలో సాధారణ రోజుల్లో 1500 మంది సేవకులు భక్తులకు సేవలందిస్తుండగా విశేషమైన, ప్రాధాన్యతవున్న పర్వదినాల్లో 3 వేల మంది సేవకులు భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్నారని వివరించారు. పది మందికి తక్కువగాకుండా బృందంగా ఏర్పడి ఆన్‌లైన్‌ద్వారాగానీ, ఉత్తరాలద్వారాగానీ సేవకు నమోదు చేసుకోవచ్చని జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు. తిరుపతిలోని విష్ణు నివాసంలో ఉన్న శ్రీవారి సేవా కార్యాలయంలో శుక్రవారం నుంచి కంప్యూటర్‌ద్వారా శ్రీవారి సేవకుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని జెఇఒ శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు, డిప్యూటీ ఇవోలు రిసెప్షన్ పి.హరీంద్రనాథ్, అన్నప్రసాదం వేణుగోపాల్, వెంకటయ్య, ఝన్సీరాణి, టిటిడి పిఆర్వో డాక్టర్ టి.రవి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో పెరిగిన నిమ్మ ధరలు

ఆశా నిరాశల మధ్య రైతులు


నిమ్మకాయలను గ్రేడింగ్ చేస్తున్న దృశ్యం

నెల్లూరు (గూడూరు,) ఆగస్టు 18, ప్రభాతవార్త: నిన్న మొన్నటివరకు లూజు నిమ్మ కాయల ధర రూ500లు పలుకుతుండంతో రైతులు పూర్తిగా నిరాశకులోనై ఇక నిమ్మతోటల పెంపకానికి తెరవేసేందుకు దాదాపు సిద్దమయ్యారు. అయితే ఉన్నట్టుండి ఆ ధర మూడురోజులగా మూడువేల రూపాయలకు పెరగడంతో రైతుల్లో ఒక్కసారిగా ఆనందానికి అవదులు లేకపోతున్నాయి. అయితే ఉన్నట్టుండి నిమ్మ ధర పెరిగినందుకు సంతోషిచాలా లేక నిన్న మొన్నటిదాక కేవలం 500రూపాయలు మాత్రమే పలికి కనీసం కూలీలుకూడా గిట్టని పరిస్దితికి బాధపడాలా అన్న మీమాంసలో రైతుల కొట్టు మిట్టాడుతున్నారు. రైతుల వద్ద కాయలు ఉన్నప్పుడు గిట్టు బాటుధర లేదు. వర్షాభావంతో నీళ్ల అందక నిమ్మ చెట్లు ఎండిపోయి దిగుబడి పూర్తిగా తగ్గి పోవడంతో ఉన్నట్టుండి ధర పెరిగింది. అంటే పెరిగిన ధరకూడా రైతులకు అందే అవకాశం లేదన్నమాట. వారం రోజులలో తేలిక పాటి వర్షాలు కురియడంతో ఎండిన నిమ్మ చెటు్ల తిరిగి చిగురిస్తున్నాయి. కాయలు మాత్రం బాగా తగ్గిపోయాయి. ఎప్పుడైతే కాయలు మార్కెట్టుకు అందలేదో అప్పుడే ఈ ధరలు పెరగడం నిమ్మరైతులును సంకటంలో పడవేశాయి. ప్రస్తుతం ఉన్న కాపుకూడా కేవలం 15రోజులు మాత్రమే మార్కెట్టుకు చేరే అవకాశం ఉంది. ఆతరువాత అసలే కాయలు తోటల నుంచి మార్కెట్టుకు రావడం అసాధ్యం. ప్రస్తుతం కురిసిన తేలికపాటి వర్షాల వల్ల చెట్లకు పూసిన పూత పిందెలు సైతం ఇక నవంబరు లేక డిసెంబరుకు కాపుకు రావడం జరుగుతోంది. ఈ మద్యలో ఏదైనా నీటివసతి ఉన్న రైతులు మాత్రమే మార్కెట్టుకు కాయలు తెచ్చే అవకాశం ఉంది. తక్కిన బక్కరైతులంతా నవంబరలో రానున్న కాపుకోసం ఎదురచూడాల్సిందే. ఇలాంటి పరిస్థితిలు ఎదురయ్యే సమయంలో నిమ్మ రైతుల ప్రత్యామ్నాయంకోసం ఎదురు చూసినా ప్రయోజనం కనిపించడంలేదని వాపోతున్నారు. అందువల్లే ప్రత్యామ్నాయం కింద చౌక, జామాయిల్ తదిరుల సాగుకు మొగ్గుచూపించినా వాటి దరలుకూడా ఇక్కడ పూర్తిగా పడిపోయాయి. కనీసం మార్కెటింగ్ సౌకర్యంకూడా లేకపోతోంది. తప్పనిసరిపరిస్థితిలో నిమ్మసాగును కొనసాగించక గూడూరు ప్రాంత రైతులకు తప్పడం లేదు. ఇక వరి పంట విషయం తెలియందికాదు మెట్ట ప్రాంతమైన గూడూరులో నీటి వసతిపై ఇబ్బందులు ఏమాత్రం తగ్గడంలేదు. తెలుగుగంగతో లక్షా 25వేల ఎకరాలు సాగులోకి వస్తాయని రైతుల ఎదురు చూడడంతప్ప జరిగింది లేదు. తెలుగుగంగ కాల్వల పనులన్నీ పూరి్తగాకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విధంగా గూడూరు ప్రాంత రైతులు నష్టాల కాపురాలు చేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గూడూరు ప్రాంతంలో కొనసాగుతున్న నిమ్మసాగుకు మంచిరోజులు వస్తాయని చూస్తే అది ఎంత మాత్రం జరిగే పరిస్థితి కనిపించడం లేదు. నిమ్మతోటలను రైతు పండించిన కాయలు అమ్ముకునేందుకు ఇక్కడ ప్రభుత్వానికి సంబందించిన యార్డు లేకపోవడం పెద్ద ఇబ్బందిగా వుంది. అందు వల్లే ప్రవేటు మార్కెట్లో వ్యాపారస్తులు ఏరేటు చెప్పితే ఆరేటుకు కాయలను రైతులు తెగనమ్ముకుని నష్టపడిపోతున్నారనే వాదన ఒకటి వుంది. పోతే పండించిన నిమ్మకాయులు తక్కువ రోజుల్లోదెబ్బతిన కుండా నిల్వ చేసుకునేందుకు కోల్డుస్టోరేజి లాంటివి ఇక్కడ లేకపోవడం కూడా రైతులకు ఇబ్బంది ఏర్పడుతుంది. అంతే కాకుండా సిట్రస్ పరిశ్రమలు కూడా లేకపోవడం ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకునే అవకాశం కూడా లేకపోవడం శోచనీయం. ఇవ్వన్నీ పరిష్కారం కావాలంటే ప్రభుత్వం నిమ్మరైతులకు కావాల్సిన ఈ సౌకర్యాలన్నీ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. దేశానికి రైతు వెన్నుముకగా చెప్పే ప్రజా ప్రతినిధులు రాజకీయనాయకులు మాటల్లో గాకుండా చేతల్లో చూపించేందుకు ముందుకు వస్తే తమ బతుకులు మెరుగుపడతాయని నిమ్మరైతులు ప్రభుతా ్వన్ని కోరుతున్నారు. రైతులను ఆదుకునే ప్రభుత్వాలు వస్తేగానీ తమ కలలు కార్యరూపం దాల్చలేదని కూడా వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో కొత్తగా 200 పోస్టులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ ఆధ్వర్యంలోని 137 గురుకులాల్లో కొత్తగా 200 ట్రేన్డ్ గ్రాడ్యుయెట్ టీచర్ పోస్టులను మంజూరు చేస్తూ ఎపి ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలల్లో ఈ పోస్టులను మంజూరు చేయడం జరిగింది. రాష్ట్ర విభజన తర్వాత 137 గురుకుల పాఠశాలల్లో 411 అదనపు ట్రేన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను మంజూరు చేయాలని సాంఘీక సంక్షేమ శాఖ ప్రతిపాదించగా ప్రభుత్వం రెండు వందల పోస్టులను మంజూరు చేసింది.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఛైర్‌పర్సన్, సభ్యులను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. కమిషన్ ఛైర్‌పర్సన్‌గా విజయనగరానికి చెందిన గంటా హైమావతిని నియమించారు. సభ్యులుగా పివివి ప్రసాద్ (శ్రీకాకుళం), విఎస్‌వి కృష్ణకుమార్ (విజయవాడ), వి.గాంధిబాబు (తూర్పు గోదావరి), కె.అప్పారావు (విజయనగరం), వై.రాజేశ్వరమ్మ (నంద్యాల), పి.పద్మలత (గుంటూరు)ను నియమించారు. వీరి పదవీకాలం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మూడేళ్లు ఉంటుంది.

పంతం నెగ్గించుకున్న ఛైర్‌పర్సన్ భర్త

- త్వరలో మునిసిపల్ కమిషనర్ బదలీ ఉత్తర్వులు
- కొత్త కమిషనర్‌గా భాగ్యలక్ష్మి

హిందూపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఎలాంటి అధికారులైనా అధికార పక్షం చెప్పినట్లు వినకపోతే బదిలీ వేటు తప్పదని మరోసారి రుజువైంది. మునిసిపల్ ఛైర్‌పర్సన్ భర్త నాగరాజుతో ఉన్న తీవ్ర విభేదాల నేపథ్యంలో కమిషనర్ విశ్వనాథ్‌ను బదిలీ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఒకట్రెండు రోజుల్లో మునిసిపల్ డిఎంఎ నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. గ్రూప్-1 అధికారి అయిన విశ్వనాథ్‌కు త్వరలో పదోన్నతి రానున్నట్లు తెలిసింది. తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) డిప్యూటి ఇఓగా లేదా మరో ముఖ్యమైన పదవిలో పోస్టింగ్ ఇవ్వనున్నట్లు సమాచారం. కాగా తిరుపతి కార్పొరేషన్ డిప్యూటి కమిషనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్న భాగ్యలక్ష్మి హిందూపురం కమిషనర్‌గా ప్రభుత్వం నియమించనుంది. ఇదిలా ఉండగా గతేడాది సెప్టెంబర్ 15న స్థానిక కమిషనర్‌గా విశ్వనాథ్ బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. వచ్చిన కొద్ది రోజులకే ఛైర్‌పర్సన్, కమిషనర్ల మధ్య ప్రారంభమైన స్వల్ప విభేదాలు రానురాను ముదిరి పాకానపడ్డాయి. అనేక అభివృద్ధి అంశాలు, ఉద్యోగుల పోస్టింగ్‌లు, పాలనా పరమైన విభేదాలతో అధికార టిడిపి పక్షం వర్సెస్ కమిషనర్‌గా గొడవలు జరిగాయి. పలుమార్లు ఎంఎల్‌ఎ బాలకృష్ణ వద్ద కూడా పంచాయితీ తరహాలో చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. ఇక వీరిద్దరి మధ్య సమన వ్యయం కుదర్చడం సాధ్యం కాదని ఎంఎల్‌ఎ పిఎ వీరయ్య బాలయ్య దృష్టికి తీసుకురావడంతో ఆయన కూడా తప్పనిసరి పరిస్థితుల్లో బదిలీకి ఒకే చెప్పినట్లు తెలిసింది. నిజాయితీ, సమర ్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న కమిషనర్‌ను బదిలీ చేయడం ఉద్యోగుల్లో నిరుత్సాహం కలిగించిందని కొందరు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

కమిషనర్ బదిలీ ఖాయం కావడంతో 10 నెలల నుంచి కమిషనర్ బదిలీ కోసం దీర ్ఘకాల ప్రయత్నాలు చేసిన ఛైర్‌పర్సన్ భర్త, పలువురు టిడిపి కౌన్సిలర్లు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ప్రతి అభివృద్ధి పనిలోనూ కమిషనర్ అడ్డంపడేవాడని ఇలాంటి అధికారి వల్ల టిడిపి ప్రతిష్ట దెబ్బతిందని ఇకపై పార్టీని అభివృద్ధి చేసి బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం వైస్ ఛైర్మన్ జెపికె రాము, ఛైర్‌పర్సన్ భర్త, టిడిపి నేత నాగరాజు మాట్లాడుతూ ఇకపై హిందూపురాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ సందర ్భంగా వివిధ విభాగాల అధికారులు, సిబ్బందిని పిలిపించి పాలన తీరులో మార్పు రావాలని గట్టిగా హెచ్చరించారు.

ఆకివీడులో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం


శుక్రవారం ఆకివీడులోని లక్ష్మీ హాస్పటల్‌లో ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు శిశువులు

ఆకివీడు, ఆగస్టు 18, ప్రభాతవార్త: ఆకివీడు లక్ష్మీ హాస్పటల్‌లో ఓ మహిళకు ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించిన సంఘటన శుక్రవారం జరిగింది. పాలకొడేరు మండలం మయుప్ప గ్రామానికి చెందిన దామోదర వీరవేణికి తూర్పు గోదావరి జిల్లా రావులపాలెం సమీపాన గల ఊబలంక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కృష్ణతో వివాహం అయింది. వీరవేణి మొదటి కాన్పులో ఒక బిడ్డకు జన్మనిచ్చిందని, ఆ బిడ్డ చనిపోయాడని ఆకివీడు లక్ష్మీ హాస్పటల్ వైద్యురాలు డా॥ కవితను సంప్రదించారు. ఈ క్రమంలో 9 నెలల క్రితం వీరవేణి గర్భం దాల్చింది. ఈ సందర్భంగా శుక్రవారం పురిటి నెప్పులు రావటంతో ఆపరేషన్ చేసి ముగ్గురు మగ శిశువులకు జన్మనిచ్చారు. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నారని వైద్యురాలు కవిత అన్నారు. ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించటంతో వారి కుటుంబంలో ఆనందాలు వెల్లివిరిసాయి.

గతంలో ఆసెంబ్లీ అంటే ప్రతిపక్షాలకు పండుగ

- ప్రస్తుతం ప్రభుత్వం మాట్లాడుతుంటే వినే ఓపిక లేదు
- రైతులకు ఆత్మస్థైర్యం కల్పించేందుకు రుణమాఫీ: మంత్రి కెటిఆర్



శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి పోచారం, ఎంపి వినోద్ తదితరులు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త: గతంలో అసెంబ్లీ వచ్చిందంటే ప్రతి పక్షాలకు పండుగ... ప్రభుత్వం కూడ భయపడేది..కరెంట్ ఉండక పోతుండే... మంచినీళ్లు లేకుండేవి... దీంతో ప్రతి పక్షాలు ఎండిపోయిన మక్కజొన్న, వరిని పట్టుకుని వచ్చేవారు....ఉరితాళ్ళు పెట్టుకొని వచ్చారు...కానీ ప్రస్తుతం ప్రభుత్వం మాట్లాడుతుంటే ప్రతిపక్షాలకు వినే ఓపిక లేకుండ పారిపోతున్నారని మంత్రి కె.తారకరామరావు ప్రతిపక్షాలపై మండి పడ్డారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంబోత్సవంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీలో వ్యవసాయంపై చర్చ జరుగుతుంటే రాత్రి ఒంటిగంటకు వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతుంటే ఒక కాంగ్రెస్ నాయకుడు లేచి సార్ అందరు వెళ్ళిపోయారని కాలుమొక్కుతా బంద్ చేయమని కోరినట్లు కెటిఆర్ తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో ప్రతిపక్షాలపై ఒంటి కాలుతో లేసుందన్నారు. ఇప్పటి వరకు వారు చేసింది..మేం చేసింది చెబుతుంటే మొఖం చాటేసే పరిస్థితి నెలకొందన్నారు. దేశమంత కలిపి కేంద్ర ప్రభుత్వం 55 వేల కోట్ల రుణమాఫీ చేస్తే కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణలో రైతుల కోసం 17 వేల కోట్ల రుణాల్ని మాఫీ చేశామని కెటిఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి 4 వేలు చొప్పున రెండు పంటలకు 8 వేల రూపాయలను పెట్టుబడుల కోసం ఇస్తున్నారని ఇదే విషయాన్ని కేంద్రంలోని మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎంపి వినోద్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం దేశం మొత్తానికి పాఠాలు నేర్పిస్తే కాంగ్రెస్ నాయకులు ఆరడుగుల అందగాళ్ళు తెల్లారి లేవగానే ఇక్కడ లొల్లి లొల్లి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆహార ఉత్పత్తులకు కేంద్రంగా ఉన్న పంజాబ్ రాష్ట్రం నుంచి రైతుల రుణమాఫీ గురించి తెలుసుకోవడానికి అక్కడి సిఎం అధికారుల బృందాన్ని పంపించారని ఇక్కడోళ్లకు మాత్రం సోయి లేకుండ ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎరువుల కోసం లైన్‌లు కట్టేవారని, దొంగాల్లాగా వచ్చే కరంట్ సరఫరాతో రైతులు చనిపోయే వారన్నారు. పోలీస్ స్టేషన్‌లలో ఎరువులు పెట్టి సరఫరా చేసిన రోజులు ఉనా న్నయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సరైన సమయంలో రైతులకు ఎరువుల సరఫరా, అన్నింటికి ముఖ్యమంత్రి పెట్టుబడి ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో భూమిలో నీళ్ళు ఉండడం లేదని రైతులు తెలుపుతున్నారంటే సిఎం కార్యదీక్షత, పనీ తీరుకు నిదర్శమన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటలకు ప్రాదాన్యం ఇవ్వాలని డ్రిప్ ఇరిగేషన్ సబ్సీడీ ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రజలు సుఖంగా ఉండాలని, రైతులు తలెత్తుకుని తిరిగే విదంగా ఉండాలనేనే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. కోటి ఎకరాల మాఘాణి కోసం సిఎం కార్యచరణ రూపొ ందించారని వ్యవసాయాన్ని ఒక పండుగలా చేయలన్నాదే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి వినోద్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ జిందం చక్రపాణి, గ్రామ సర్పంచ్ అగ్గి రాంలు తదితరులు పాల్గొన్నారు.



బ్రిటన్ నుంచి అవార్డు సాధించిన ఐఎస్‌డబ్ల్యు డిఎస్‌పి సదానందరెడ్డిని అభినందిస్తున్న డిజిపి అనురాగ్ శర్మ. చిత్రంలో శాంతి భద్రతల చీఫ్ అంజనీకుమార్ తదితరులున్నారు.

సైక్లింగ్‌లో బ్రిటన్ అవార్డు సాధించిన డిఎస్‌పికి డిజిపి అభినందన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: నిఘా విభాగంలోని ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యు)లో డిఎస్‌పిగా పనిచేస్తున్న వి.సదానందరెడ్డి సైక్లింగ్‌లో బ్రిటన్ దేశం నుంచి ప్రతిష్టాత్మక అవార్డు సాధించినందుకు డిజిపి అనురాగ్ శర్మ అభినందించారు. డిజిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి ఐఎస్‌డబ్ల్యు డిఎస్‌పిని అభినందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. గత జులై 30వ తేదీ నుంచి ఆగస్టు నాలుగవ తేదీ వరకు లండన్ నుంచి ఎడింబర్గ్ వరకు గల 1400 కిలోమీటర్ల దూరాన్ని ఐదు రోజుల వ్యవధలో డిఎస్‌పి సదానంద రెడ్డి అధిగమించి రికార్డు సా ధించారు. ఇందుకుగానూ ఆయనకు బ్రిటన్ దేశం నుంచి అవార్డు లభించింది. తాను సాధించిన అవార్డును సదానంద రెడ్డి డిజిపికి చూపారు. ఈ సందర్భంగా డి జిపి అనురాగ్ శర్మ మాట్లాడుతూ సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్, నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్, ఐఎస్‌డబ్ల్యు ఓఎస్‌డి ఎం.కె సింగ్‌లు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ భూస్థాపితం

కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి డికె.అరుణ



శుక్రవారం పెద్దేముల్‌లో మాట్లాడుతున్న డికె. అరుణ

పెద్దేముల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్‌పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని గద్వాల ఎమ్మెల్యే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి డికే.అరుణ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండలపార్టీ అధ్యక్షుడు మంబాపూర్ ఎస్. నారాయన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ కార్యకర్తల విసృతస్థాయి సమావేశానికి డికే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డికే అరుణ మాట్లాడుతూ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు తదితర వాటిలో కేసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. దళితులను సిఎం చేస్తానన్న ముఖ్యమంత్రి, దళితుడైన డిప్యూటి సిఎంను తీసివేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, పావలవడ్డీ రుణాలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల వరకు రైతురుణమాఫీ, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులతో పాటు అదనంగా మరో ఇళ్ళును ఇచ్చేందుకు కృషిచేస్తామని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కేసిఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని ఎద్దేవా చేశారు. కేసిఆర్ కుటుంబపాలన సాగిస్తు,ప్రాజెక్టు డిజైన్ మార్పులని, మిషన్ కాకతీయ, మిషన్ భగిరథ ద్వారా కోట్ల రూపాయిలు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇసుక మాఫీయాతో కెటిఆర్,కవితలు కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. తాండూరు కాంగ్రెస్‌పార్టీకి కంచుకోట అని, రమేష్ మహరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చేవెళ్ళ పార్లమెంటు ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ విజయదుందుబి మోగించడం ఖాయమని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే యం.నారాయన్‌రావు, పార్టీ ఇంచార్జ్ యం.రమేష్ మాట్లాడుతూ మెమంతా ఒక్కటయ్యాం మీరందరు కూడా ఒక్కటై కాంగ్రెస్‌పార్టీని అత్యధిక మెజారీటితో గెలిపించాలని అన్నారు. తాము బతికున్నంతవరకు పార్టీకి,ప్రజలకు సేవచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ దారాసింగ్, మాజి మునిసిపల్ చైర్మెన్ విశ్వనాథగౌడ్, మాజి జడ్‌పిటిసిలు యం,రాకేష్, గడ్డమీది అంజయ్య, యం.రోహిత్, నగేష్, జనార్దన్‌రెడ్డి, నయ్యూం అప్పు,పిఉత్తంచంద్, అక్బర్‌బాబ, ప్రబాకర్‌గౌడ్, కుమార్, విద్యాసాగర్, శివరాం, బాబుసింగ్, శోభరాణి, జ్ఞానేశ్వర్, గోపాలక్రిష్ణ, లక్ష్మన్‌నాయక్, పి.రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న సర్కార్

కెసిఆర్ నియంతృత్వపాలన ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు: ప్రొ. కోదండరామ్



శుక్రవారం వికారాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న ప్రొ కోదండరామ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: స్వతంత్ర భారతదేశంలో పౌరులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను టీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తోందని రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొ కోదండరాం అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూర్ సభలో పాల్గొనేందుకు వచ్చిన కోదండరాం వికారాబాద్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహం మైధానంలో విలేకర్లతో మాటాడుతూ... ప్రభుత్వాలు, పాలకులు నియంతృత్వ దోరణులు అవలంబిస్తుంటే ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి సమీష్టి కృషి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని దేశ అత్యున్నత పార్లమెంటులో సభాపతిగా పని చేసిన మీరాకుమారి నెరెళ్ళ బాధితులను పరమర్శించేందుకు వస్తే.. 144,151,30 చట్టాల్లోని సెక్షన్లను ఉదహరణలుగా చూపుతూ అడ్డుకోవడం టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. అన్ని అనుమతులు పొంది జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించేందుకు వెల్లిన తమపై ఈ సెక్షన్లను సాకుగా చూపి సభలను సమావేశాలను నిర్వహించవద్దని నిర్బంధం విధించడం దుర్మర్గమైన చర్యగా ఆయన అభివర్ణించాడు. అధికారులు నిబంధనలు ఉల్లఘించి తమను అడ్డుకుంటే తిరిగి వెల్తుండగా తూప్రాన్‌లో అక్రమంగా ఆరెస్టులు చేయడం విడ్డూరమన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలన తీరును సునిశ్చింతగా గమనిస్తున్నారని తుది తీర్పు ప్రజలే వెల్లడిస్తారని ఆయన తెలిపారు. సెమీనార్లు నిర్వహించడంతోనే తాము ఆగిపోమని న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. భౌవిషత్తులో చేపట్టాల్సిన ఉధ్యమ కార్యాచరణ విషయమై శనివారం హైద్రాబాద్‌లోని సోమాజిగూడ ప్రేస్ క్లబ్‌లో అన్ని జేఏసీల సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీలకు, సంఘాలకు అతీతంగా అందరు హాజరవుతారన్నారు. మధ్యాహ్నా 2గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ప్రజలపై పాలకులు ఆంక్షలు విధింపు ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే అంశాలపై చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామన్నారు. పౌరుడి హక్కులను కాలరాస్తే ప్రజాస్వామ్య మనుగడనే ప్రశ్నార్థమౌతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ నియంత పాలనతో ప్రజాస్వామ్య విలువలపై, ప్రజల హక్కుల కోసం పోరాడే వాటి పాలిట గొడ్డలిపెట్టువంటిదని ఆయన అభివర్ణించాడు. ఆయన వెంట జేఏసీ నాయకులు రాంచెందర్, శివప్రసాద్, అనంతయ్య, చిగుర్లపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ నిధికి వంద కోట్లు కేటాయించాం: మంత్రి హారీష్‌రావు

ఒక్క పైసా ఖర్చు లేకుండా జర్నలిస్టులకు ఉచిత వైద్యం: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: జర్నలిస్టుల నిధికి రూ.వంద కోట్లు కేటాయించిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఆదర్శ్‌నగర్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యాలయాన్ని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, డీజీపీ అనురాగ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికే రోల్‌మోడల్‌గా సీఎం కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు రాగానే ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. సమాజంకోసం అహర్నిశలు జర్నలిస్టులు పాటుపడుతున్నారన్నారు. జర్నలిస్టుల సంక్షేమంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉన్నదని ఆయన చెప్పారు. అనంతరం మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకోసం జిల్లా కేంద్రాల్లోనూ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎక్కడాలేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన వివరించారు. సమాజంలో కొన్ని సమస్యలు ఏన్నోఏళ్లుగా పట్టిపీడిస్తున్నాయని, వాటిని నిర్మూలించే పనిలో ప్రభుత్వం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానంగా హెల్త్‌కార్డులను మంజూరు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అల్లం నారాయణ చెప్పారు. నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కూడా త్వరలోనే హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలంంగాణ ప్రభుత్వానికి టీయూడబ్ల్యూజే నాయకులు పల్లె రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో జర్నలిస్టుల సహాయసహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అన్ని కులాలను అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జోగురామన్న

తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి అభినందన సభ

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి కులాలను అభివృద్ధిలో పయనింపజేసి బంగారు తెలంగాణ సాకారం చేసుకోవాలన్న సిఎం కె.చంద్రశేఖరరావు లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం రవీంద్రభారతిలో అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసి కుమ్మర కులస్తుడైన తాడూరి శ్రీనివాస్‌ను చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బిసి కులాల్ని, కులవృత్తులపై ఆధారపడే వారికి క్రితం ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్లే వారి కులవృత్తులు అంతరించిపోయే స్థితికి చేరుకోవడం చాలా బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం వారి పరిస్థితులను గమనించి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. పేదలను అన్నివిధాలా ఆదుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 70 సంవత్సరాలలో ఇతర ప్రభుత్వాలు చేయలేని పనులను తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం 3 ఏళ్లలో చేసి చూపించిందన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు సభాధ్యక్షత వహించారు. సభలో ప్రిన్సిపల్ సెక్రటరీ అశోక్‌కుమార్, ఎంబిసి కార్పొరేషన్ సిఇఒ అలోక్‌కుమార్, పద్మశ్రీ గ్రహీత దర్పల్లి రామయ్య దంపతులు, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి బాలక్రిష్ణ, రాష్ట్రంలోని 31 జిల్లాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు, అధికసంఖ్యలో కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు. జయంత్‌రావు తన అధ్యక్షోపన్యాసంలో రాష్ట్రంలో పదమూడున్నర లక్షలు కుమ్మర్ల జనాభా, 3లక్షల కుటుంబాలు, 8లక్షల ఓటర్లు, లక్షా80 వేల కుటుంబాలు కుమ్మర వృత్తిపై ఆధారపడి బ్రతుకుజీవుడా అన్నట్లు కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర ఫెడరేషన్‌కు 100కోట్లు కేటాయించి, ఫెడరేషన్‌కు కార్యవర్గాన్ని నియమించాలని, ఫెడరేషన్ గ్రూపు ఋణాలు 90శాతం సబ్సిడీపై బ్యాంకుల ద్వారా కాకుండా నేరుగా ఫెడరేషన్ ద్వారా ఇవ్వాలని, కుమ్మరులు పూర్తిస్థాయి వృత్తి నిర్వహించుకోవడానికి 300కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. హైదరాబాద్‌లో సంఘం భవన నిర్మాణానికి 8 ఎకరాల స్థలం కేటాయించి, భవనం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ నిరాదరణకు గురైన కుమ్మర్లకు ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, రెండుపడకల గదులు కేటాయించాలని, కులవృత్తిలో ఉన్న 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ముఖ్యంగా కుమ్మర కులాన్ని బిసి-బి నుండి బిసి-ఎలోకి మార్చాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి జోగురామన్న, ప్రిన్సిపల్ సెక్రట రీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంబి సిలు ఉన్నారన్న విషయం కూడడా ఇంతవరకున్న రాజకీయ నాయకులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. కుమ్మర్లు తమ కులం, కులవృత్తిని కాపాడుకొంటూ చైతన్యవంతుమైతేనే అభ్యున్నతికి చేరుకుంటామని స్పష్టం చేశారు. కుమ్మర్లు తమ సమస్యలను తమ సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని చెప్పారు. గ్రామదేవతల పూజా రులకు 2వేల రూపాయల జీతం, దూపదీప నైవేధ్యాలకు కొంత సొమ్మును ఇవ్వాలని, కుమ్మర కులవృత్తి చేసుకొనేవారికి 3 ఎకరాల స్థలం, అడవుల్లో మట్టి కుమ్మర్లకు చెందే విధంగా జీఓ తీసుకురావాలని, వృత్తులవారికి నైపుణ్య శిక్షణ ఇప్పించాలని, కులవృత్తిలో ఉండి 50 ఏళ్లు దాటిని వారికి పెన్షన్ ఇవ్వాలని మంత్రి జోగురామన్న ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఎంబిసి చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీనిచ్చారు.



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కెసిఆర్ అభినందన సభలో మాట్లాడుతున్న మంత్రి జోగురామన్న తదితరులు

ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ ఖాళీలపై స్పష్టత లేదు

ఖాళీలపై శ్వేతపత్రం జారీ చేయాలి: సిఎంకు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి



హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగాల ఖాళీలపై స్పష్టత లేదని..ఆయా శాఖాధిపతులు, ప్రిన్సిపాల్ సెక్రటరీలు, కమిషనర్లు వారి వారి శాఖల్లోని ఎన్ని ఖాళీలు, రిటైర్‌వల్ల ఏర్పడ్డ ఖాళీలపై స్పష్టమైన వివరాలు అందివ్వడం లేదని ఎమ్మెల్యే, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం మొత్తం ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. లక్షా 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సిఎం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూనే..అలాగే మొత్తం ఖాళీలు ఎన్ని? ఇప్పుడెన్ని భర్తీ చేస్తారో శ్వేతపత్రం ప్రకటించాలని కృష్ణయ్య కోరారు. ప్రధానంగా గత 100 ఏళ్లుగా రిటర్మెంట్ వల్ల ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి? ఎన్ని భర్తీ చేశారు? ఇంకా ఎన్ని భర్తీ చేయాలో స్పష్టమైన వివరాలు సేకరించాలని ఆయన సూచించారు. దీనికోసం శాఖలవారీగా ఉన్నతాధికారులు సమీక్ష సమావేశాలు జరిపి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. 21 కొత్త జిల్లాలు, మండలాలు, ఆర్డీవో ఆఫీసులు, పోలీస్‌స్టేషన్లు పెద్దఎత్తున ప్రారంభించారనీ, ఇందుకోసం ఎన్ని సెక్షన్లు అదనంగా ప్రారంభించారనీ, ఎంత సిబ్బంది పూర్తిస్థాయి ప్రభుత్వ యంత్రంగా కోసం ఎంతమందిని రిక్రూట్ చేయాలో వివరాలు సేకరించి భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో దాదాపు 45 శాఖలున్నాయనీ, శాఖల వారీగా సమీక్ష జరిపి రిటైరె మెంట్ వల్ల ఏర్పడ్డ ఖాళీలు పెరిగిన అవవసరాలు, పనిభారంకు తగ్గట్లు ఎన్ని ఉద్యోగాలు అదనంగా సృష్టంచాలి? అలాగే గ్రూపు 1,2,3,4 సర్వీసు ఉద్యోగాలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, ప్రమోషన్లలో ఎలా భర్తీ చేయాలో పూర్తిస్థాయి సమీక్ష జరపాలనీ, మొత్తం ఖాళీలను సేకరించి భర్తీ చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పాఠశాల టీచర్ల సంఖ్యపై ప్రభుత్వ విధానం సరిగ్గాలేదని విద్యార్థులు-టీచర్ల నిష్పత్తి ఆధారంగా కాకుండా గత ఐదేళ్లుగా రిటైర్‌తో ఏర్పడ్డ ఖాళీల ఆధారంగా లెకి ంచాలన్నారు. ఈ ప్రతిపాదికన 40 వేల టీచర్లు రిటైర్ అయ్యారనీ, వీటిని మొత్తం భర్తీ చేయాలన్నారు. కొత్తగా ఏర్పడ్డ జిల్లాల్లో సిబ్బది లేక ఖాళీ కుర్చిలతో వెలవెలబోతున్నాయనీ, అలాగే టీచర్లు లేక పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. పాఠశాలలో గంట కొట్టడానికి అటెండర్ లేడని, కంప్యూటర్ నేర్పే టీచర్లులేరనీ, హాస్టళ్లలో వంట చేయడానికి వర్కర్లు లేరన్నారు. ప్రతిశాఖలో ఉద్యోగస్తులు లేక ప్రభుత్వ ఆఫీసులు వెలవెలపోతున్నాయని కృష్ణయ్య పేర్కొన్నారు. సిఎం పెద్దఎత్తున ఉద్యోగలు భర్తీ చేయడానికి ముందుకొచ్చారనీ, కావున దీనిపై సమగ్ర సమీక్ష జరిపి పనిభారం, అవసరాలకు తగ్గట్లు ఖాళీలను భర్తీ చేయాలనీ ఆయన కోరారు.

ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు

నీళ్లు, నిధులు, నియామకాలు ఎటుపోయాయి: పొంగులేటి

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: మూడేళ్ల నుంచి ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయా అని నిరుద్యోగులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారని, సిఎం 84వేల ఉద్యోగ ప్రకటన అందని ద్రాక్ష అని ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నీళ్ల ,నిధులు,నియామకాలు ప్రభుత్వం దీన్ని విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగ ప్రకటనల ద్వారా కోచింగ్ సెంటర్లు, స్టడీ సెంటర్లను పెంచిపోషించారని విమర్శించారు. అదిగో డిఎస్సీ, ఇదిగో డిఎస్సీ అంటూ కడియం ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ ప్రకటనలపై అఃల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు ఆడుకోవద్దని సూచించారు. డ్రగ్స్ కేసులో ఒక్క అడుగు ముందుకు పది అడుగుల వెనక్కు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో, ఎన్ని నోటిఫికేషన్‌లు ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా పార్టీలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది సెప్టెంబరు, అక్టోబరులో ప్ర క్రియ ముగుస్తుంది ఈ ప్రక్రియలో భాగంగా ఎఐసిసి, టిపిసిసి పదవులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఆర్‌సి కుంతియా మాటలు ఏ కోణంలో అన్నారని పార్టీలో చర్చిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పిసిసి పదవులు కొనసాగాలన్న, సంస్థాగత ఎన్నికల ప్రకారమే ఎన్నిక కావాల్సిందని, అన్నింటికీ అధిష్టానమే సుప్రీం అని స్పష్టం చేశారు. పార్టీలో విభేదాలున్నా, అంతర్గత వేదికలపై చర్చించి పరిష్కరించుకుంటామని తెలిపారు.

పాలమూరుకు మొదటి శత్రువు మంత్రి జూపల్లి: ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: పాలమూరుకు మొదటి శత్రువు మంత్రి జూపల్లి కృష్ణారావు అని, ప్రజల్లో దోషిగా జూపల్లిని నిలబెడతానని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నీటిని డిండికి తీసుకుపోవడానికి తాము వ్యతిరేకం కాదన్నారు. నల్లగొండ జిల్లాకు నీళ్లు ఇవ్వాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డికి అనుసంధానం కాకుండా డిండికి నీళ్లు తీసుకుపోవాలన్నారు. జీవోను మార్చలేదని చెప్పిన జూపల్లి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తనది తప్పు అయితే మక్కు నేలకు రాస్తానని, లేక పోతే జూపల్లి పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూపల్లికి దము ్మంటే 21వరకు హైదరాబాద్ చర్చకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదరణ తగ్గిందని చెప్పిన నిరంజన్‌రెడ్డి దమ్ముంటే కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రాజీనామా చేయించి పోటీ చేయిస్తే ఆదరణ ఎవరికి ఉంది ఎవరికీ తగ్గిందో తెలుస్తుందన్నారు.

టిఆర్ఎస్ పాలనలో పేదలకు కష్టాలు రెట్టింపు

పెరిగిన జిడిపి సంపదను సామాన్యులకు ఎందుకు చేరడం లేదు?: టిడిపి నేత రావుల

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయం పెద్దఎత్తున పెరిగిందని, జీడీపీ రెట్టింపు అయిందంటూ ప్రకటనలు ఇస్తున్నారనీ, రాష్ట్ర జీడీపీ పెరిగితే రాష్ట్రంలో ఇన్ని ఇబ్బందులెందుకున్నాయని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. సంపద పెరిగితే ఆ సంపద ఎక్కడికి పోతుందని అప్పులు ఎందుకు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం ఎన్టీఆర్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రావుల మాట్లాడుతూ టిఆర్ఎస్ అభివృద్ధి ప్రచారం ఆకాశమంతా..పనులు పాతాళంలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర స్థూల జీడీపీ పెరిగితే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయనీ..ఈఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఎందుకు నిలిపారని నిలదీశారు. కనీసం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా ఎందుకు కల్పించలేకపోతున్నారన్నారు. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని సిఎంనే చెబుతున్నారనీ సంపన్నులకు వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉంటండుదని కానీ దళితులకు పంచేందుకు భూమి లేదు అని ఆయన దుయ్యబట్టారు. రాష్ర ంలో 8 వేలకుపైగా చిన్నతరహా కంపెనీలు మూతపడి లక్షలాది మంది ఉపాధిని కోల్పోయారనీ, టిఆర్ఎస్ మూడేళ్ల పాలనలో 1.36 లక్షల కోట్ల అప్పులు తీసుకొచ్చారని సంపన్న రాష్ట్రంలో మిషన్ భగీరధ. మిషన్ కాకతీయ పథకాలకు వేలకోట్ల అప్పులు తీసుకరావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని రావుల ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా ఇచి ్చన ప్రతిఒక్క హామీని ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాపురానికి వెళ్లనంటోంది?

మనస్విని



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

నమస్తే మేడమ్, ఈ మధ్యనే మా అమ్మాయికి పెళ్లి చేసి, కాపురానికి పంపాం. 10 రోజులకే పుట్టింటికి వచ్చేసి, నేను తిరిగి వెళ్లి కాపురం చేయను, నాకు చాలా అన్యాయం చేసారు అంటుంది. ఏంటి కారణం అని అడిగితే సంవత్సరం క్రితం ఆ అబ్బాయికి ప్రమాదంలో కాలు విరిగితే శస్త్రచికిత్స చేసి, రాడ్ వేసారు, ఆ రాడ్ ఇంకా ఉంది. ఈ విషయం నాకు పెళ్లికి ముందు చెప్పకుండా దాచారు, నాకు చాలా అన్యాయం జరిగింది, నేను ఆ అబ్బాయితో కాపురం చేయను అని మొండిగా ప్రవర్తిస్తుంది. చుట్టుపక్కల వాళ్లు ఏంటి మీ అమ్మాయి కాపురానికి వెళ్లడం లేదు అని గుచ్చిగుచ్చి అడుగుతున్నారు. ఇలా రాడ్ ఉండటం వల్ల ఏమైనా సమస్యగా ఉంటుందా? ఏ నిర్ణయం తీసుకోవాలో, ఎవరికి ఎలాంటి సమాధానం చెప్పాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాం. దయచేసి మీరు మాకు ఒక పరిష్కారమార్గం చూపించగలరని ఆశిస్తున్నాం. - రాధిక, నాగోలు

మీరు తప్పక ఈ సమస్యను పరిష్కరించుకోగలరు. మీరు తప్పక కౌన్సెలింగ్ తీసుకోవాలి. వృత్తినిపుణులు లాభనష్టాలను బేరీజు వేసి సరైన సూచనలు ఇవ్వగలరు. మీకిష్టమైన పరిష్కారమార్గాన్ని సూచిస్తారు. లేనియెడల మీరైనా చక్కగా చర్చించుకొని లాభనష్టాలను చూచుకొని అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని అనుసరించవచ్చు. మీ అమ్మాయికి ఈ విషయాన్ని అర్థమయ్యేలా వివరించండి. ఆమెకిష్టమైన పరిష్కారమార్గాన్ని మీరు సూచించండి. వ్యక్తిగత విషయాలలో, ఆ వ్యక్తుల కిష్టమైన పరిష్కారమార్గానికి ప్రాధాన్యతనివ్వాలి. ఇది ఆమె జీవితానికి సంబంధించిన విషయం. పెళ్లంటే బాధ్యతతో కూడిన వ్యవహారం. ఆమెని ఆలోచించుకోనివ్వండి. ఆమె సూచనలకు, అభిరుచులకు ప్రాధాన్యత ఇవ్వండి. ఆమె జీవన నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వండి. అప్పుడు ఆమె తప్పక తనకి అనువైన పరిష్కారమార్గాన్ని ఎన్నుకోగలదు.



పిల్లలు మాట వినడం లేదు

నమస్తే మేడమ్, మాది ఉమ్మడి కుటుంబం. మాకు ఇద్దరు పిల్లలు, 6వ తరగతి, 5వ తరగతి చదువుతున్నారు. తాత నానమ్మలు, పిన్నీ బాబాయిల గారాభం ఎక్కువ అయిపోతుంది. చదువుమీద సరిగా శ్రద్ధ చూపడం లేదు. చెప్పిన మాట వినటం లేదు. ఎదురు సమాధానాలు ఇవ్వడం ఈమధ్య ఎక్కువ అయిపోతుంది. పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే నాకు చాలా మనోవేదన కలుగుతుంది. పిల్లలు తల్లిదండ్రులు చెప్పిన మాట వింటూ, మంచి ప్రవర్తన కలిగి ఉండాలని నేను ఆశిస్తున్నాను. కానీ ఇది ఉమ్మడి కుటుంబంలో ఉండటం వలన కుదరడం లేదని భావిస్తున్నాను. నా భర్తకు వేరే కాపురం పెట్టడం ఇష్టం లేదు. మా పిల్లలకు సరైన క్రమశిక్షణా మార్గాలు సూచించగలరని కోరుకొంటున్నాను.

- హిమబిందు, కామారెడ్డి

మీరు ఈ సమస్య గురించి సరైన అవగాహన పెంపొందించుకోవాలి. ఏది ఏమైనా పరిష్కార మార్గాలు మీకు అనువైనవి ఎంచుకోవాలి. ఏ కుటుంటం అయినా దానిని వినియోగించుకోవటంలోనే నేర్పరితనం ఉంది. ఉమ్మడి కుటుంబమైనా చక్కగా పయోగించుకోవచ్చు. పిల్లలకు రక్షణగా ఉంటారు. ఇంటి బాధ్యతలు పంచుకొంటారు. అందరి ప్రేమాభిమానాలు పంచుకోవచ్చు. ఇలా అనేక లాభాలుంటాయి. అందువల్ల మీరు మీ ఉమ్మడి కుటుంబాన్ని చక్కగా ఆనందించవచ్చు. పిల్లల్ని చక్కని క్రమశిక్షణలో పెంచుకోవచ్చు. తీవ్రంగా సమస్య వుంటే, వృత్తినిపుణులను సంప్రదించండి. వెంటనే పరిష్కారమార్గాలు చెప్తారు. సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయి. పిల్లలు, మీరు కూడా ఆదరాభిమానాలు పంచుకోవచ్చు. కుటుంబానికి అనుగుణంగా ప్రవర్తనను మార్చుకోవచ్చు. ప్రేమగా ఉంటే ఏ సమస్యలైనా తేలిగ్గా పరిష్కారం అవుతాయి. ఒకరినొకరు తోడుగా ఉంటే జీవితం ఆనందదాయకంగా ఉంటుంది. ❐

ఇవి ఆచరణీయాలే

'ఇవి ఆచరించండి ఆనందంగా ఉండగలుగుతారు' అంటూ ఎవరైనా ఆనందానికి నిర్దిష్టమైన సూత్రాలు చెప్పేస్తే బాగుంటుంది అనిపిస్తుంది కదా ఒక్కోసారి. అందుకే అలా ఎల్లవేళలా ఆనందంగా జీవించే వ్యక్తుల్లో ఉండే కొన్ని గుణాలని గుర్తించారు మానసిక నిపుణులు- అలాంటి ఆనందమంత్రాలు ఐదు ఇవి-

నమ్మకం

మీరు ఏ మతానికి చెందినవారైనా సరే, ప్రార్థన చేయడంలోని మహత్యాన్ని అంగీకరించండి. మీకు ఒకవేళ ఇలాంటివి ఇష్టం లేకపోతే దేవునిమీది భక్తితో దేవుణ్ణి తలచుకుంటూ కాకుండా మానసిక ప్రశాంతత కొరకు మీకు చాలా ఇష్టమైన విషయం మీద మనసు లగ్నం చేసి ప్రార్థన పూర్తి చేయండి.

ఆధ్యాత్మిక నమ్మకం ఉన్నవాళ్లని మిగతావారితో పోల్చితే వారి జీవితకాలం ఎక్కువగా ఉందని, వారు మిగతా వారికంటే ఎక్కువ ప్రశాంతంగా కాలం గడుపుతున్నారని అనేక అధ్యయనాల్లో తేలింది. అంతేకాదు ఇలాంటి వారు డిప్రెషన్‌కు గురయ్యే సందర్భాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయని తేలింది.

ప్రేమ, ఆప్యాయతలు ఇవ్వడం, తీసుకోవడం

ఇది పలురకాలుగా వెల్లడవుతుంది. ప్రేమపూరితమైన చిన్న చిరునవ్వు, పలకరింపు, ఫోన్‌లో మర్యాదపూర్వకంగా మాట్లాడటం ద్వారా ఎదుటి వ్యక్తి మీద కనబరిచే ప్రేమ, ఆప్యాయత ఎదుటి వ్యక్తినీ అలాగే ప్రవర్తించేలా ప్రోత్సహిస్తుంది.

మానసిక ప్రశాంతతతో కూడిన బిజీ

మంచి అభిరుచులు, అలవాట్లు ఉన్న వ్యక్తులు బిజీగా ఉన్న సమయం లోనూ సంతోషంగా గడపగలుగుతారు. అలాగే వీరికి ఉల్లాసంగా ఉండక పోవడానికి, లేదా అశాంతిని దరిచేరనీయడానికి సమయమే ఉండదు. మానసిక ప్రశాంతతతో కూడిన బిజీ, ఒత్తిడితో కూడిన బిజీతో ఏ విధంగానూ సరి సమానం కాదు.

ఆశావహ దృక్పథం ముఖ్యం

జీవితం ఎపుడూ పూలపాన్పులాగే ఉండదు. అపుడపుడూ ముళ్లు కూడా గుచ్చుకుంటుంటాయి. అందుకే ఆశావహదృక్పథాన్ని అలవర్చుకోవడం ముఖ్యం.

ఈరోజు జరిగిన సంఘటనలు మీకు కాస్త బాధ కలిగించేవిగా ఉన్నా 'నాకే ఎందుకు ఇలా జరుగుతుంది?' అని బాధపడే బదులు దానిద్వారా మీరు నేర్చుకోవాల్సింది ఏమైనా ఉందా ఇని ఆలోచించండి. గొప్పగా ఆశించకుండా దేన్నయినా ఉన్నదాన్ని ఉన్నట్లుగా స్వీకరించడం అలవాటు చేసుకోండి.

విలువ తెలియడం

ప్రతి మనిషి పుట్టుకకూ ఏదో ఒక ప్రాముఖ్యత ఉంటుందని, వారి వల్ల జరగాల్సింది ఏదో ఉంటుందని నమ్మినపుడే సంతోషంగా జీవించడాన్ని అలవాటు చేసుకుంటారు. మీ లక్ష్యమేంటో ముందు నిర్ణయించుకోవాలి. తర్వాత దాన్ని సాధించడానికి ప్రయత్నించాలి. అలాగే ఇలాంటి లక్ష్యాలు తెలియని వాళ్లు కూడా ఉంటారు. వారికి కూడా వారి లక్ష్యాలేమిటో తెలియజేయడం చాలా మంచది. మరి మీరు కూడా వీటిని పాటించి పని ఒత్తిడితో ఎదురయ్యే సమస్యల నుండి స్వాంతన పొందండి. ఈరోజే ఈ ప్రయత్నాలను మొదలుపెడతారు కదూ! ❐



సమతుల ఆహారంతో ఆరోగ్యం

సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల ఆహారం ముఖ్యమని ప్రతి ఒక్కరికీ తెలిసిందే. కాని ఆహారం పట్ల పూర్తి పరిజ్ఞానం లేకపోవడం వల్ల సరైన సమతులాహారాన్ని తీసుకోలేక పోతున్నారు. ఏ ఆహారపదార్థాలను తింటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందో తెలుసుకుందాం.

- ◆ జొన్న, సజ్జ, రాగి లాంటి చవకైన తృణధాన్యాలను మార్చి మార్చి లేక కలిపి వాడవచ్చు.
- ◆ మునగ, అవిశలాంటి చవకగా దొరికే ఆకుకూరలను రోజు మార్చి రోజు వాడడం ద్వారా ఎ-విటమిన్, ఇనుము, కాల్షియం లభిస్తాయి.
- ◆ ధాన్యాలు, పప్పులు ఉదా॥జొన్నరొట్టెలు, ఆకుకూర పప్పుతో కలిపి వాడడం ద్వారా బలవర్థకమైన భోజనం అవుతుంది.
- ◆ బొప్పాయి, మామిడి లాంటి ఆయా ఋతువులలో దొరికే పండ్లను తీసుకోవడం ద్వారా ఎ, సి విటమిన్లు లభిస్తాయి.
- ◆ ధాన్యాలను మొలకెత్తించడం, పిండి పులియబెట్టడం, రాగిజావగా తయారుచేయుట ద్వారా పోషక విలువలను పెంచవచ్చు.
- ◆ ఎండు చేపలు, ఎండు ద్రాక్ష మంచి పోషకాలను ఇస్తాయి.



- ◆ కరివేపాకు, కొత్తిమీర లాంటివి పొడులుగా పచ్చళ్లుగా భద్రపరుచుకోవచ్చును.
- ◆ ఆహారాన్ని వేయించుట కన్నా ఉడకబెట్టడం ద్వారా పోషక విలువలను కాపాడవచ్చు.
- ◆ పదార్థాలను నిల్వ ఉంచడం వలన, వాటిలోని పోషక విలువలు తగ్గుతాయి.
- ◆ బియ్యాన్ని పాలిష్ పట్టడం, గట్టిగా పిసికి కడగటం, గంజి వార్చడం వలన దానిలోని పోషక విలువలు తగ్గుతాయి.
- ◆ పదార్థాలను మూతపెట్టి వండటం వలన పోషక విలువలను రక్షించవచ్చు. కూరగాయలను కడిగిన తరువాత ముక్కలు చేయాలి. ముక్కలుగా తరిగాక కడుగకూడదు.
- ◆ పండ్లను రసాలుగా తాగటం కంటే నేరుగా తినటమే మేలు.
- ◆ చక్కెర బదులు వీలైనంత వరకు బెల్లం వాడాలి.
- ◆ స్త్రీలు నెలసరి సమయంలో, గర్భిణీగా ఉన్నప్పుడు ప్రసవానంతరం మంచి పౌష్టికాహారం తీసుకుని తగినన్ని నీళ్లు తాగాలి. పిల్లలకు నాలుగవ నెల నుండి మెల్లిగా పాలతో పాటు ఇతర ద్రవ, ఘన పదార్థాలను అలవాటుచేసి అన్ని రకాల కూరలు తినిపించాలి. ఈ విధమైన సమతుల ఆహారాన్ని రోజు తీసుకుంటూ, జీవితాన్ని ఆనందంగా గడపడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించు కొనవచ్చు. మరి ఈరోజు నుంచి ఆచరిస్తారు కదూ! ❐

బాదం పాలపూరి



కావలసినవి: పాలు-రెండు కప్పులు
చక్కెర-తగినంత, మైదా-ఒక కప్పు
ఉప్మారవ్వ-పావు కప్పు
చక్కెరపొడి-రెండు టేబుల్‌స్పూన్స్
ఉప్పు-పావు టేబుల్‌స్పూన్స్
యాలకులపొడి-ఒక టేబుల్‌స్పూన్
నెయ్యి- రెండు టేబుల్‌స్పూన్లు
నూనె-డీప్‌ఫ్రై కోసం.

తయారుచేసే విధానం

బాదం పలుకుల్ని వేడినీటిలో గంటసేపు నానబెట్టి, పొట్టుతీసి గ్రైండ్‌చేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో మైదా, ఉప్మారవ్వ, యాలకులపొడి, చక్కెరపొడిని నీళ్లుపోస్తూ కలపాలి. నిమ్మకాయ సైజులో చిన్నచిన్న ఉండలు చేసుకొని పూరీల్లా ఒత్తుకోవాలి. వాటిమీద మొదట నెయ్యి, తర్వాత బియ్యప్పిండి చల్లాలి. పూరీ మధ్యలో నుంచి 'వి' ఆకారంలో కట్‌చేసి రోల్ చేసి పక్కన పెట్టు కోవాలి. కడాయిలో నూనె వేడిచేసి రంగు మారే వరకు రోల్స్‌ని వేయించుకోవాలి. మరోగిన్నెలో పాలని వేడిచేయాలి. కొద్దిసేపటి తర్వాత ముందుగా తయారు చేసుకున్న బాదం పేస్ట్ చక్కెర కలిపి పావుగంట పాటు గరిటెతో కలుపుతూ మరగనివ్వాలి. తయారుగా ఉన్న పూరీల్ని ఒక ప్లేట్‌లోకి తీసుకుని అందులో ఈ పాలుపోసి బాదం, కుంకుమపువ్వుతో గార్నిష్ చేస్తే రుచికరమైన బాదం పాలపూరీ రెడీ అయినట్లే. ❐

మీ ఇల్లు క్షేమమేనా!

బయటకు వెళ్తే దుమ్మూ,ధూళి చెప్పలేనంత కాలుష్యం. అదే మన ఇంట్లో మనం ఉన్నప్పుడు ఎటువంటి కాలుష్యాలూ, రసాయనాలు మన జోలికి రానే రావు. ఇది సర్వసాధారణంగా ప్రతి ఒక్కరికీ ఉండే అభిప్రాయం. అయితే గోడల నుంచి ఫ్లోరింగ్ దాకా, లైట్ల నుంచి కర్టెన్ల దాకా, ఇంట్లో మనం వాడే ప్రతి వస్తువులోనూ మన ఆరోగ్యం ముడిపడి ఉంటుంది.

మనం పీల్చేగాలి, తాగేనీరు, తినే తిండి, వాడే వ్యక్తిగత ఉత్పత్తులూ అన్నీ కొద్దికొద్దిగా టాక్సిక్ కెమికల్స్ కలిగి ఉంటుంటాయి. ఇంటిని శుభ్రంగా, అందంగా, నాగరికంగా తీర్చిదిద్దుకున్నాం కాబట్టి ఏరకంగానూ ఇబ్బంది ఉండదు అని అనుకోవడం పొరపాటు.

ఆస్తమా, ఎలర్జీలు ఉన్నవారికి ఇంట్లోనూ ఆరోగ్య సమస్యలు ఉత్పన్న మవుతుంటాయి. ఇంట్లో అనేక రకాల వాతావరణ సంబంధిత పదార్థాలు కంటికి కనిపించకుండా గాలిలో కలిసి ఉంటాయి. ఈ విషయాన్ని చాలా మంది గుర్తించకపోయినా, అంగీకరించకపోయినా ఇది నిజం.

ఇల్లు మురికిగా, జిడ్డుగా, క్రిమికీటకాలతో ఉన్నప్పుడు కదా సమస్య. ఇంటిని అద్దంలా ఉంచుకున్నప్పుడు కాదు కదా అనుకుంటారు. కాని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా కొన్ని రకాల ఆరోగ్యసమస్యలకు కారణం అవుతుంటాయి. ఒక్కోగదిని పరిగణనలోని తీసుకుంటే ఎక్కడెక్కడ హాని ఉందో తెలుస్తుంది. ఎటువంటి చర్యలు అవసరమో నిర్ణయించుకోవచ్చు.



ఫ్యామిలీ రూమ్

ఎక్కువసేపు కుటుంబ సభ్యులందరూ కలిసి గడిపే గది ఇది. అనేక రకాలుగా ఈ గదిని ఉపయోగిస్తుంటాం. అన్ని గదుల్లోనూ టెలివిజన్ సెట్లు ఉంటున్నా ఎక్కువ సమయం అంటే రోజుకు నాలుగు నుంచి ఆరు గంటల పాటు టెలివిజన్ చూసేది ఈ గదిలోనే.

స్క్రీన్ సమీపంలో ఎక్స్-రే బ్యాండ్‌లో అయోనైజింగ్ రేడియేషన్ కొద్దిగా ఉంటుంది. పవర్‌ఫ్రీక్వెన్సీలు, రేడియో ఫ్రీక్వెన్సీలు, లైట్ ఫ్రీక్వెన్సీలుంటాయి. కాబట్టి టీవీని రక్షితమైన దూరంలో కూర్చుని చూడాలి.

ఎలక్ట్రిక్ వైరింగ్ వస్తువులు

ఆరోగ్యానికి ఎలక్ట్రో బయాలజీ లింక్ అవుతుందంటే అదేమిటో అర్థం కాదు. ఎలక్ట్రిసిటీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందనే పరిశోధనలున్నాయి.

ఇ.ఎం.ఎఫ్ అంటే ఎలక్ట్రోమేగ్నెటిక్ ఫీల్డ్స్‌కు సంబంధించినది. ఎలక్ట్రోమేగ్నెటిక్ రేడియేషన్ లేదా ఇఎంఆర్ అనేది ఈ చర్యకు ఖచ్చితమైన పదం.

ఇ.ఎం.ఎఫ్ అనేది ఎ.సి, మాగ్నెటిక్ ఫీల్డ్స్‌కు సంబంధించినదైతే ఇ.ఎం.ఆర్.ఎ.సి.మాగ్నెటిక్, ఎ.సి,ఎలక్ట్రిక్ ఫీల్డులకు సంబంధించినది. ఈ రెండూ కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసేవే.

బయాలజీ బిల్డింగ్ సందర్భంగా ఇ.ఎం.ఆర్ అని రిఫర్ చేస్తాం. గోడల్లో అన్‌షీల్డ్, అన్‌గ్రౌండెడ్ వైరింగ్, ఫాల్టీ వైరింగ్, ఎలక్ట్రీషియన్ ఫాల్టీ ఇన్‌స్టాలేషన్ వంటి అనేక కారణాలరీత్యా ఎ.సి. ఆఫీసుల్లోనూ, ఇంట్లోనూ కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే మరో వస్తువు ఇది. వాటి కనెక్షన్లు, సౌండ్లు, సిగ్నల్స్, వాటి రేడియో వేవ్, మైక్రోవేవ్ ఫ్రీక్వెన్సీలు మెదడుపై ప్రభావం చూపుతాయి. జ్ఞాపకశక్తి, ఏకాగ్రతల్ని దెబ్బతీస్తాయి. కార్డ్‌లెస్ ఫోన్లకు కాకుండా, మామూలు వాటిని వాడడం మంచిది. వీటిలో ఇ.ఎం.ఆర్. రేడియో ఫ్రీక్వెన్సీలు తక్కువగా ఉంటాయి.

కంప్యూటర్లు: టెలివిజన్ సెట్స్ మాదిరే కంప్యూటర్లు దృఢమైన ఇ.ఎం.ఆర్‌ను ప్రసరింపజేస్తాయి. పైగా కంప్యూటర్‌ను వాడే సమయంలో స్క్రీన్‌కు దగ్గరగా కూర్చోవాలి. కీబోర్డ్‌ను ఎటాచ్ చేయకుండా కనీసం 30 అంగుళాల దూరంలో కూర్చోవడం శ్రేయస్కరం. టేబుల్ ల్యాంప్స్, అప్‌రైట్ ల్యాంప్స్ ఏవివాడినా వాటికి మూడు పిన్నుల ప్లగ్స్ ఉన్నాయా, లేదో చెక్ చేసుకోవాలి. తరచూ వీటికి దగ్గరగా కూర్చుని చదువుకుంటుంటాం. మూడు నుంచి ఆరు అడుగుల దూరానికి జరుపుకో వడం మంచిది. దూరంగా ఉంచడంవల్ల వీటి ప్రభావం కొంతవరకూ తగ్గుతుంది.

కార్పెట్స్: వీటిలో లెక్కలేనన్ని ఆరోగ్య సమస్యలు దాగి ఉంటాయి. ఫైబర్ మెటీరియల్, డైలు, బ్యాకింగ్ గ్లూస్‌వంటి ఎన్నో రకాలవల్ల మరకలు పడకుండా ఇచ్చే ట్రీట్‌మెంట్స్‌వల్ల సమస్యలు వస్తాయి. ❐

శ్రీమద్రామాయణము

ఆధ్యాత్మికం

పరిశీలన, పరిశోధన, పరీక్షలను జరపాలి సత్యాన్ని కనుకొనటానికి. కొన్నివేల, లక్షల ఏండ్లుగా మనిషి వాటిలో నిమగ్నమయ్యాడు. కాబట్టే ఎన్నెన్నో విషయాలు తెలుసుకోగలిగాడు, సృష్టిలోని ఇతర జీవుల కన్నా భిన్నంగా తనకుతాను రూపుదిద్దుకోగలిగాడు. అయితే ఈ అన్వేషణ, పరిశీలన, పరిశోధనలను పాశ్యాత్య దేశాల్లోని వారు బయటి ప్రపంచంలో జరిపితే తూర్పు దేశాల్లోని వారు తమ లోపలి ప్రపంచంలో ప్రత్యేకమైన శ్రద్ధతో నిర్వహించారు. కాబట్టి మనిషి లోతుల్లోని విషయాల్లో తూర్ప దేశాల ప్రముఖులు చెప్పినవి కొంత వరకు సత్యానికి దగ్గరగా ఉంటాయి. అలాగే బాహ్యావిషయాల్లో పాశ్చాత్య ప్రముఖులు, విజ్ఞాన శాస్త్రవేత్తలు చెప్పినవి నిజమై ఉంటాయి. మన భారతదేశ విషయానికొస్తే ఎక్కవ భాగం మన ఋషులు, మహర్షులు అంతర్ముఖులై మనసుకు సంబంధించిన, బుద్ధి అహంకార చిత్రాలకు సంబంధించిన, ఆధ్యాత్మిక విషయాలను, సంబంధించిన విషయాల్లో విశేషమైన కృషి చేసి కొన్ని విలువలను, సత్యాలను కనుగొన్నారు. భోధించారు. అవి ఆనాటికి, ఏనాటికైనా ఉపయోగపడేవే, ఉద్ధరించేవే, అయితే ఈ బాహ్య ప్రకృతిలో వారు ఏమీ పరిశీలించలేదని అర్థం కాదు. బాహ్య ప్రపంచంలోనూ పరిశీలన జరిగింది. అది కొంత వరకే. ఈ ప్రాపంచిక, ప్రాకృతిక విషయాల్లో ఆ మహర్షులు చెప్పింది నిజం కాకపోవచ్చు. మహర్షి అన్న వెంటనే ఇక ఆయన ఏది చెప్పినా పరమసత్యమనే భ్రమలో మనం పడరాదు. ఉదాహరణకు మనం వాల్మీకి రచించిన శ్రీమద్రామాయణము తీసుకొందాం. విశ్వామిత్ర మహర్షి యాగ సంరక్షణార్థం శ్రీరామ లక్ష్మణులను తన వెంట తీసుకు వెళతాడు. దారిలో వారికి ఎన్నెన్నో విషయాలను తెలియజేస్తాడు. వాటిలో సగరుని అశ్వమేధయాగం, ఒకటి. అశ్వాన్ని ఎవరో దొంగిలిస్తారు. నగర మహారాజుకు అరవై వేల మంది పరాక్రమ వంతులైన పుత్రులుంటారు. వారందరు అశ్వాన్ని కనుగొనటానికి ఈ భూమండలమంతా వెతుకుతారు. ఆ అశ్వం దొరకదు. భూమిని త్రవ్వి పాతాళలోకంలో అశ్వం ఉందేమో చూడాలని అనుకుంటారు. 'భూమిని త్రవ్వుతుండగా భూభారాన్ని మోస్తున్న విరూపాక్షమనే దిగ్గజాన్ని చూశారు. ఆ దిగ్గజానికి బాగా అలసట కలిగినప్పుడు తల కొద్దిగా అటు ఇటూ ఆడిస్తుంది. అప్పుడు భూకంపాలు సంభవిస్తాయి. (పుట-51- బాల కాండము-40 వ సర్గ) గమనించండి- ఇది విశ్వామిత్ర మహర్షి చెప్పిందే. వినిన వారు అవతార పురుషులైన శ్రీరామలక్ష్మణులు, గ్రంథస్థం చేసినది వాల్మీకి మహర్షి. ఇదంతా తప్పు అని ఈనాడు మనకు విజ్ఞాన శాస్త్రం తెలియచేస్తుంది. భూకంపాలు రావటానికి కారణాలేవో విజ్ఞానశాస్త్రజ్ఞులు, భూగర్భ శాస్త్రజ్ఞులు చెప్పినదే అని చెబుతారు. కానీ విశ్వామహర్షి, వాల్మీకి మహర్షి చెప్పినది కాదు. నేడు ప్రకృతి శాస్త్రజ్ఞులు, భౌతికశాస్త్రజ్ఞులు, రసాయన శాస్త్రజ్ఞులు, ఖగోళశాస్త్రజ్ఞులు చెబుతున్న చూపుతున్న ఋజువు చేస్తున్న ఎన్నో విషయాలను ఏ మహర్షి చెప్పలేదు. అన్నీ మా వేదాల్లోఉన్నాయని మనం ఎంత గొప్పగా చెప్పుకున్న దంపతులకు సంతానం కల్గకపోతే దోషం స్త్రీలోనే ఉండవలసిన పనిలేదని, పురుషునిలో ఉండవచ్చని ఏమహర్షి అయినా, ఎక్కడైన దాఖలా ఏ ఒక్కరు ఎత్తి చూపినా మొదట సంతోషించే వ్యక్తినే నేను- దశరదునికి పిల్లలు పుట్టలేదంటే మొదట అశ్వమేధయాగం చేయించారు. అయినా పిల్లలు పుట్టలేదు. పుత్రకామేష్ఠియాగం చేయించారు. దశరధునికి ముగ్గురు భార్యలు (కాదు,మూడు వందల యాభై మంది అని అంటారు. కొంతమంది అయోధ్యాకాండములోని 34వ సర్గ- 154వ పుటలోని విషయాన్ని ఉటంకిస్తు) దశరదునికి ఎంత కాలానికి పుత్రసంతానం కలిగిందో ఆయన మాటలనే విందాం- 'ఓ విశ్వామిత్ర మహర్షీ!...అరవైవేల సంవత్సరాలు పుత్ర సంతానం లేని వాడినై పుత్ర కామేష్ఠియాగం చేసి ఈ రాముని పొందాను. పుట 30- బాలకాండము- 20వ స్వర్గ- శ్రీరామద్రామాయణము - రామకృష్ణా మఠం-హైదరాబాద్) దశరధునిలో లోపం ఉంటే ముగ్గురు భార్యలున్నా మూడువందల యాభై మంది వున్నా, మూడు వేల మంది వున్నా సంతానం కల్గదు కదా ఆ విషయాన్ని చెప్పగల్గేది పాశ్చాత్యదేశాల్లో అభివృద్ధి చెందిన మెడికల్ సైన్సు.

అందుకే స్వామీవివేకానంద ప్రాక్పశ్చిమ దేశాల పరస్పర సహకారాన్ని గూర్చి నొక్కివక్కాణించేది. నైతిక, ఆధ్యాత్మిక విషయాలను మన రామాయణ, భరత, భాగవతాల ద్వారా యావత్ ప్రపంచానికి ధారళంగా పంచుదాం, భౌతిక శాస్త్రాల జ్ఞానాన్ని ఇతరుల నుండి నిర్మోహమాటంగా పుష్కలంగా దిగుమతి చేసుకుందాం, అప్పుడే సమస్త మానవ జాతి ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన మనుగడ సాగించగలిగేది సర్వేజనా సుఖినోభవంతు. మనకు తాత్కాలిక, ప్రాపంచిక సుఖ, సంతోషాల కోసం ఇతర దేశాలపై ఆధారపడవలసి వచ్చినా నిత్య సత్యాలన, ఆధ్యాత్మిక ఆణిముత్యాలను ప్రపంచానికి ఇవ్వగల సత్తా ఇచ్చినందుకు భగవంతునికి కోటి వందనాలు.

- రాచమడుగు శ్రీనివాసులు

వారఫలం

మేషం: దేశాంతర ప్రయాణాలు, బంధు దర్శనాలు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ముఖ్యమైన విషయాలలో తొందరపాటు వద్దు. కొత్త వస్తువులు, వస్త్రాలు, కొనుగోలు చేస్తారు.

వృషభం: వినోదములు, ఆందోళనలు, వృధాకాలక్షేపాలు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగు పడుతుంది. ఊహించని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

మిథునం: ఋణాలతో సంచారం చేయుట. ప్రమోషన్స్, మర్యాదలు బంధు మిత్రుల నుండి ఆసక్తికరమైన వార్తలు వింటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

కర్కాటకం: పదవీ అలంకరణలు, ఋణాలు తీర్చుట. ఉద్యోగ భంగం, సామాన్య సంతోషములు. ఋణాలు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. శుభ వార్తలు వింటారు.

సింహం: ఉద్యోగాభివృద్ధి, సౌఖ్యం, ప్రయత్న కార్యసిద్ధి. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది. వస్తులాభాలు పొందుతారు. నూతన విద్యల యందు ఆసక్తి చూపుతారు.

కన్య: కుటుంబ సౌఖ్యం, ప్రమోషన్స్ పొందగలరు. బంధుమిత్ర కలహాలకు అవకాశం. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువులను కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు.

తుల: సాహస యాత్రలు, కుటుంబ సౌఖ్యములు ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు ఏర్పడతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

వృశ్చికం: ధనప్రాప్తి, వ్యాపారమునందు ధనవ్యయం. ఆరోగ్యం అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. పుణ్యక్షేత్ర సందర్శన చేసుకుంటారు.

ధనుస్సు: వృధా ప్రయాణం. అధిక శ్రమకు అవకాశం. ఊహించని అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగాలలో పదోన్నతులు ఉంటాయి. పుస్తకపఠనం యందు ఆసక్తి కనబరుస్తారు.

మకరం: శారీరక బాధ, వృత్తి బాధలు, ఋణబాధలు, మనస్పర్థలకు అవకాశం. నూతన వస్తువులు, వస్త్రాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలుసుకుంటారు.

కుంభం: ప్రమోషన్స్, ధనలాభాలు, సంఘంలో కీర్తి, మర్యాదలకు అవకాశం. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకూ తీరుస్తారు.

మీనం: వస్తువుల నాణ్యత మీద ఆలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. స్వల్ప ధనలాభ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

స్పైడర్ ఈవెంట్ గెస్ట్‌గా స్టూపర్‌స్టార్





స్పైడర్ సినిమాకు సంబంధించి సెప్టెంబర్ 9న చెన్నైలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఆ ప్రత్యేక కార్యక్రమంలో మహేష్ బాబును కోలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నారు. మహేష్ తమిళ్‌లో నటించిన స్ట్రయిట్ సినిమా కావడంతో స్పైడర్‌కు అక్కడ ప్రత్యేకమైన ప్రమోషన్ ప్లాన్ చేశారు. ఈ స్పెషల్ ఈవెంట్‌కు సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యే అవకాశాలున్నాయి. స్పైడర్ సినిమాను తమిళ్‌లో లైకా ప్రొడక్షన్స్ సంస్థ పంపిణి చేస్తోంది. ఇదే బ్యానర్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా 2.0 సినిమాను తెరకెక్కిస్తోంది. ఆ అనుబంధంతో స్పైడర్ స్పెషల్ ప్రమోషన్ ఈవెంట్‌కు రజనీ హాజరయ్యే అవకాశాలున్నాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే మురుగదాస్ సినిమాగా స్పైడర్‌కుతమిళనాట క్రేజ్ ఉంది. రజనీకాంత్ కనుక హాజరైతే తమిళ్‌లో స్పైడర్ సినిమాకు మరింత క్రేజ్‌వస్తుంది. మహేష్ రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ సిఇమాను దసరా కానుకగా సెప్టెంబరు 27న విడుదల చేయబోతున్నారు. హారీష్ జైరాజ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సింగిల్ సూపర్‌హిట్ అయింది.



సాహో సెట్స్ పైకి

రెబల్‌స్టార్ ప్రభాస్ సాహూ సెట్స్ పైకి వచ్చేశాడు. హైదరాబాద్‌లోని రామోజీఫిల్‌మ సిటీలో దాదాపు 5కోట్ల యయంతో నిరి ్మంచిన సెట్‌లో ఈ రోజే యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశాడు ప్రభాస్. సినిమాకి సంబంధించిన కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో ప్లాన్ చేసుకుంది సినిమా యూనిట్. ఇకపోతే ఈ సినిమాలో ప్రభాస్ సరసన జోడీ కట్టనున్న శ్రద్ధా కపూర్ సెప్టెంబర్ నుండి షూటింగ్‌లో పాల్గొననుంది. పాప్యులర్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ కెన్నీ బేట్స్ ఈ సినిమాకి ఫైట్స్ కంపోజ్ చేస్తున్నాడు. యువి క్రియేషన్స్ బ్యానర్‌పూ తెరకెక్కుతున్న ఈ యాక్షన్ అడ్వంచరస్ థ్రిల్లర్ సుజిత్ డైరెక్షన్‌లో తెరకెక్కనుంది.

పవర్‌స్టార్ మూవీ టైటిల్స్‌తో పాట



మొగుడ్స్ పెళ్లామ్స్, దొంగోడి పెళ్లి చిత్రాల సంగీత దర్శకుడు రాజ్‌కిరణ్ స్వతహాగా పవన్‌కళ్యాణ్‌కి అభిమాని. పవన్‌కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన సినిమాల టైటిల్స్‌ను తీసుకుని ఓ పాటను రూపొందించారు. ఇటీవలే ఫిలింఛాంబర్‌లో ఈ పాటను మా అధ్యక్షులు శివాజీరాజా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఫిలింఛాంబర్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సంగర్ వేణు, మోహన్‌గౌడ్, రచయిత మరుధూరి రాజాలతో పాట ఎమ్ జైరామ్, పి.వెంకటేష్, డి.సురేష్ బాబు, డి.సాంబిరెడ్డి, టి.భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ రాజ్‌కిరణ్ మాట్లాడుతూ నేను ఎంతో ఇష్టపడే పవన్ కళ్యాణ్ గారిపై ఈ పాటను రూపొందించడం చాలా ఆనందంగా ఉంది. ఆయన స్ఫూర్తితో ఈ పాటను ప్రజలకు చేరవేసి, వెయ్యిమందికి సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శివాజీరాజా గారు, ఆర్.కె.గౌడ్ గారు తమ చేయూతను అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు.



తారామణి సెన్సేషన్



అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం తారామణి. ఆగస్టు 11న తమిళనాట విడుదలైన తరమణి చిత్రం సెన్సేషనల్ హిట్ అయ్యింది. సినిమా టేకింగ్ కొత్తగా ఉండటం, ప్రస్తుతం యువత టెక్నాలజీ కారణంగా ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటుంది. అనే విషయాలు అందరికీ కనెక్ట్ కావడంతో సినిమా బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రేక్షకులే కాకుండా సినీ విమర్శకులు సైతం సినిమాపై ప్రశంసలు వర్షం కురిపించారు. ఈ చిత్రాన్ని తారామణి పేరుతో డివి సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై డి. వెంకటేష్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. డివి సినీ క్రియేషన్స్ అధినేత డి.వెంకటేష్ మాట్లాడుతూ ముక్కోణపు ప్రేమకథ అన్నారు. ప్రస్తుతం అనువాద కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. వాటిని త్వరలోనే పూర్తిచేసి ఈ నెలాఖరున లేదా సెప్టెంబరు మొదటివారంలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

విజువల్ ఎఫెక్ట్స్‌తో

బాహుబలి తర్వాత తెలుగు ప్రేక్షకుల అభిరుచి పూర్తిగా మారిపోయింది.. సినిమా నిర్మాత విలువలు గొప్పగా ఉండాలని ప్రతిఒక్కరూ ఆశిస్తున్నారు.. ముఖ్యంగా గ్రాఫికల్ వర్క్‌మీద నడిచే సినిమాలైతే హైస్టాండర్డ్స్‌లో ఉంటేనే చూస్తున్నారు.. అందుకే నిర్మాతలు, దర్శకులు విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలుపా టిస్తున్నారు.. వాటి విషయంలో ఖర్చుకు కూడ వెనుకాడటం లేదు. ప్రస్తుతం అనుష్క ప్రధానపాత్రలో జి.అశోక్ నిర్మిస్తున్న భాగమతి విషయంలో కూడ ఇదే జరుగుతోంది. చిత్రీకరణ పూర్తయినా కూడ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ విజువల్ ఎఫెక్ట్స్‌లో కూడ పూర్తి కచ్చితత్వం కోసం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కొన్ని నెలలపాటు సమయాన్ని కేటాయిస్తున్నారు.. ప్రస్తుతం ముంబైలో విఎఫ్ఎక్స్ పనులు నవంబర్ వరకు జరుగుతాయని ఆ తర్వాత డిసెంబర్‌లోసినిమా విడుదలవుతుందిన తెలుస్తోంది. పూర్తి గ్రాఫిక్స్ ఆధారంగా రూపొందిన అరుంధతితో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కేరాఫ్ అడ్రస్‌గా మారిన అనుష్క భాగమతితో మరింత క్రేజ్ సంపాదించుకుంది.



అఖిల్ మూవీ పోస్టర్

అఖిల్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన అక్కినేని అఖిల్. ఏడాది తర్వాత ఇపుడుసెన్సి బుల్‌గా సినిమాలను తీసే దర్శకుడు విక్రమ్ కె.కుమార్ డైరెక్షన్‌లో తన రెండో సినిమా చేస్తున్నాడు.. ఇంకా టైటిల్ ఖారరు కాని ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ఒకటి చెప్పా పెట్టకుండా బయటకు వచ్చేసింది.. అది లీకైనపోస్టరరట.. అయితే లీకైతే ఏముందిలే అంటూ ఇపుడు నాగార్జున స్వయంఆ ఒరిజినల్ సైజ్ పోస్టర్‌ను ట్వీట్ చేశారు..

ఈ పోస్టర్‌లో తన గాళ్‌ఫ్రెండ్ కోసం అఖిల్ మాఫియా దుండగులను కొడుతున్నట్టు కాస్త డిఫరెంట్‌గానే ప్రయత్నం చేశాడు.. ఒక క్లాస్ లుకింగ్ బాయ్.. తన గాళ్ ఫ్రెండ్ కోసం ఫైటింగ్ అపై పెద్ద చేజ్‌లు, ఫైట్లు, బిల్డిండగులు హెలికాప్టర్లు ఇపుడు విక్రమ్ కె.కుమార్ తీస్తున్న సినిమా కూడ ఆ రేంజ్‌లోనే ఉన్నట్టుందని అంటున్నారు.

మాఫియా నేపథ్యంలో హైటెక్ కిల్లర్



మాజీ మిస్టర్ ఆంధ్రా బల్వాన్ హీరోగా మౌనిక హీరోయినిగా వివివి దర్శకత్వంలో సోహ్రాబ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ యాక్షన్ త్రిల్లర్ చిత్రం హైటెక్ కిల్లర్ మాఫియా గ్యాంగ్ ఏ దేశంలో ఉన్నా హైదరాబాద్ అడ్డాగా మారింది. దీనిని ఆధారంగా తీసుకుని ఈ చిత్రం రూపొందించబడింది. చిత్రనిర్మాత మజ్ను సోహ్రాబ్ మాట్లాడుతూ...ప్యాచ్ వర్కు మినహా టాకీను పూర్తిచేసుకున్న ఈ చ్రిరంలో మూడు ఫైట్లు, ఆరు పాటలున్నాయి. సంగీత దర్శకుడు యస్.కె.మజ్ను స్వరపరచిన పాటల బాణీలు శ్రోతలను అలరిస్తాయి. డాన్స్ మాస్టర్ నేతృత్వంలో ఐదు రాత్రుళ్లు తీసిన ఓ రేయిన్ సాంగ్ చిత్రలో హైలెట్‌గా నిలుస్తుందని దసరాకు ఆడియో పాటలను, డిసెంబర్‌లో సినిమాను విడుదల చేస్తామని అన్నారు. సహ నిర్మాత ఎమ్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా కొన్ని కల్పిత పాత్రలతో చిత్రీకరించాం. ఆ బాలగోపాలాన్ని అలరించే విధంగా ఈ చిత్ర ఉంటుందన్నారు. ఇంకా ఈ చి త్రంలో సత్య ప్రకాష్, చందు, అన్నపూర్ణమ్మ, గౌతమ్‌రాజు, ప్రసన్న కుమార్, పావలా శ్యామల, దిల్‌రమేష్, మిమిక్రీ మూర్తి, సంపత్ రామ్, శివ సత్యనారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: యాదగిరి, ఫైట్‌శ్: అవినాష్, డాన్‌శ్: బ్రదర్ ఆనంద్ నిర్మాతలు: మజ్ను సోహ్రాబ్, యమ్.భాగ్యలక్ష్మి. కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, ఆర్ట్, సంగీతం, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎస్.కె.మజ్ను. దర్శకత్వం:వివివి.


ప్రేమ, స్నేహం నేపథ్యం

జి.ఎల్.బి. శ్రీనివాస్ దర్శకత్వంలో ముళ్ళగూరు అనంతరాముడు, ముళ్ళగూరు రమేష్‌నాయుడు 2 ఫ్రెండ్స్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూరజ్‌హీరోగా నటిస్తుండగా రవీంద్రతేజ, సానియా, స్నిగ్ధ, కార్తీక్, సారా, ధన్‌రాజ్ తదితరులు నటిస్తున్నారు. ఇప ్పటికే వరంగల్, బెంగళూరు, అనంతపురంలో మేజర్ షూటింగ్ చేశారు. రెండు పాటల చిత్రీకరణ సైతం జరిగింది. తాజాగా కర్నాటకలోని మడకశిర లొకేషన్‌లో కీలక సన్నివేశాలను, రెండు పాటలను చిత్రీకరించారు. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ చిత్రీకరణ జరిగింది. ఈ నెలాఖరు నుండి జరిగే తదుపరి షెడ్యూల్‌తో చిత్రీకరణ మొత్తం పూర్తవుతుందని దర్శకుడు జి.ఎల్.బి. శ్రీనివాస్ తెలిపారు. నిర్మాత అందిస్తున్న సహకారం వల్ల వేగంగా చిత్రీకరణ జరుగుతోందని చెప్పారు. నేడు యువత ఎన్నో అద్భుతాలు సృష్టిస్తోంది. కాలేజీ రోజుల్లోనే యువతకు భవిషత్తు నిర్దేశకత్వం అవుతుంది. ప్రేమకంటే స్నేహం గొప్పదనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందుతోందని నిర్మాత ముళ్ళగూరు అనంతరాముడు చెప్పారు.



రామ్ రహీమ్ సింగ్ జన్మదిన వేడుకలు

యం.ఎస్.జిమూవీ ఫేమ్ సంత్ గుర్మీత్ రామ్ రహీమ్ 50వ జన్మదిన వేడుకలు హర్యానా రాష్ట్రం, సిర్సా ఓ డేరా సచ్చసౌధ ప్రాంగణంలో ఆగస్టు లక్షలాది యం.ఎస్.జి అభిమానుల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. హర్యానా రాష్ట్ర మంత్రులు, పోలీస్ ఆఫీసర్స్, ఎంతో మంది వి.ఐపిలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తొలుత 120 మంది అనాధలైన, విధవలైన, కులాంతర మతాంతర జంటలకు వివాహం



జరిపించి, ఒక్కో జంటకు 25 వేల ఆర్థిక సహకారం అందించారు. అనంతరం కళాకారుల విన్యాసాలు, వినోద కార్యమ్రాలు, డేరా సచ్చ సౌధ చేస్తున్న సేవ కార్యక్రమాల డాక్యుమెంటరీ ప్రదర్శన అనంతరం డా.ఎం.ఎస్.జి మాట్లాడుతూ ఈ రోజు ఆదర్శ వివాహాలు జరుపుకున్న జంటలకు ఆ ఆశీర్వచనాలు. సమాజంలో కుల, మత, వర్గ బేధాలు తొలగిపోవాలి. ఇప్పటివరకు ఉత్తర భారతంలో చేసిన సేవ కార్యక్రమాలే త్వరలో దక్షిణ భారతంలో ప్రారంభిసా ్తనని ఇందులో భాగంగా తొలుత హైదరాబాద్ నుండి మా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు.

వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలదాడితో కొనసాగలేను.!

రాజీనామా కారణాలు వివరించిన సిక్కా

బెంగళూరు, ఆగస్టు 18: నిరాధారమైన ఆరోపణలు తనపైచేస్తే వ్యక్తిగతంగా తనకు బాధ కలిగించాయని, తనపైనిరాధారమైన ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు ఎక్కువయ్యాయని సిఇఒవిశాల్‌సిక్కా తన బ్లాగ్‌లో వివరించారు సిఇఒగా కొనసాగాలేని సిక్కా అందులో పేర్కొన్నారు. ఆకెరాక భవిష్యత్తులో ముందుకెళ్లేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తనరాజీనామాకు కారణాలను 'మూవింగ్ ఆన్' పేరుతో సిక్కా తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. ఎంతోఆలోచించిన తర్వాత నేనుసిఇఒ, ఎండిపదవికి రాజీనామాచేశాను. గడచినమూడేళ్ల లో ఎంతో సాధించాం.కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాం. అయితే గత కొన్ని రోజులుగా నాపై వ్యక్తిగత విమర్శలు ఎక్కువయ్యాయి.అవన్నీ నిరాధారమే. అయితే ఆరోపణలతో తాను సిఇఒగా కొనసాగాలేనని, అందువల్లే ఎండిసిఇఒ పదవికి రాజీనామాచేసినట్లు వివరించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ నిరాధారమైన వేనని అయితే ఆరోపణలతో సిఇఒగా కొనసాగలేనని అందుకే రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్లు సిక్కావివరించారు. స్టీవ్‌జాబ్స్ చెప్పినట్టునేను నా మనస్సును, నాకలలకే ఫాలోఅవుతానని, ఇపుడు నేను ముందుకెళ్ళాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎక్కడైతే మర్యాదపూర్వకమైన, తనపై నమ్మకం ఉండే వాతావరణం ఉంటుందో అక్కడికి తిరిగి వెళుతున్నట్లు వివరించారు. అక్కడ కొత్తసవాళ్లను స్వీకరిస్తానని, అంతేకాకు నా ప్రియమైన కుటుంబసభ్యులతోనూనేను సమయం గడపాలనుకుంటున్నానని వెల్లడించారు. చాలాకాలంగా నేను నాకుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిందని, ఈ మూడేళ్లకాలంలో ఎప్పుడైనా బాధపడ్డారా అని ఆయన్ను చాలా మందిఅడిగారని ఇపుడు సమాధానం చెపుతుననట్లు సిక్కా వివరించారు. ఒక్కక్షణం కూడా తాను బాధపడలేదని, సమస్యలు వచ్చినపుడు కూడా ధైర్యంగా ముందుకెళ్లానని, ఇన్నాళ్లపాటు సహకారం అందించినందుకు కృతజ్ఞతలని సిక్కా బ్లాగులో రాసారు.



ఇన్ఫోసిస్‌కు విశాల్ సిక్కా రాజీనామా





బెంగళూరు, ఆగస్టు 18: దేశంలో రెండో అతిపెద్ద ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ సిఇఒ, ఎండిగా వ్యవహరిస్తూ వచ్చిన విశాల్ సిక్కా ఒక్కసారిగా రాజీనామా ప్రకటించారు. విధినిర్వహణలో నిరంతరం తనపై విమర్శలు రావడం పట్ల ఆయన ఒక్కసారిగా మనస్తాపానికి గురైనట్లు కనిపిస్తోంది. కేవలం యాజమాన్యంతో ఉన్న అభిప్రాయబేధాలవల్లనే రాజీనామా చేసినట్లు స్పష్టంఅవుతోంది. ప్రస్తుతం సిక్కా స్థానంలో తాత్కాలిక ఎండి, సిఇఒగా యుబిప్రవీణ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. రేపు బోర్డు సమావేశం జరగడానికి ముందే సిక్కా రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. వాటాదారులనుంచి షేర్లను తిరిగి కొనుగోలుచేసే బైబాక్ ప్రతిపాదనపై బోర్డు సమావేశంలోనిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో ఆయన రాజీనామా తీవ్ర సంచలనానికి దారితీసింది. 13వేల కోట్ల విలువైన షేర్లను బైబాక్‌చేసేందుకు ఇన్ఫోసిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. విశాల్‌సిక్కా రాజీనామాను డైరెక్టర్ల బోర్డు ఆమోదించిందని అన్ని స్టాక్ ఎక్చేంజిలకు ఇన్ఫోసిస్ సమాచారం అందించింది. సిక్కాను ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్‌గా నియమించినట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు ఎన్ఆర్ నారాయణమూర్తితో సహా కొందరు ప్రమోటర్లు కొంతకాలంగా ఇన్ఫోసిస్ యాజమాన్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వస్తున్నారు. ప్రధానంగా కంపెనీ సిఇఒ విశాల్ సిక్కాతోపాటు ఇతరత్రా కొందరు టాప్ ఎగ్జిక్యూటివ్ వేతన ప్యాకేజీలను భారీగా పెంచడం, కంపెనీని వీడి పోయిన కొందరి ఉన్నతాధికారులకు భారీ మొత్తంలో వీడ్కోలు ప్యాకేజీలను ఇవ్వడాన్ని ప్రమోటర్లు తప్పుపడుతున్నారు. కంపెనీలో కార్పొరేట్ సుపరిపాలన సక్రమంగా లేదంటూ ఆరోపణలు చేశారు. మరో పక్క మోహన్‌దాస్‌పాయ్ లాంటి ఇతర మాజీ ఉన్నతోద్యోగులు కూడా యాజమాన్య నిర్ణయాలపై నిరసన గళం వినిపించారు. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్‌లోకి మూర్తి పునరాగమనం ఖాయం అన్న ఊహాగానాలు వస్తున్నాయి. కంపెనీలో ఏదైనా బాధ్యతలు చేపట్టాలని నారాయణమూర్తి భావిస్తే పరిశీలించేందుకు తాము సిద్ధమేనంటూ ఇటీవల ఇన్ఫోసిస్ సహఛైర్మన్ రవివెంకటేశన్ వెల్లడించారు. అయితే తాజాగా ఇన్ఫోసిస్‌కు సిఇఒగా రాజీనామా చేయడంతో స్టాక్ మార్కెట్లపై ప్రభావం తీవ్రంగా చూపించింది. ఇన్ఫోసిస్ షేర్లు ఎక్కువ ప్రభావితం అయ్యాయి. రూ.30వేల కోట్ల భారం షేర్లువాటా విలువలు నష్టపోయినట్లు నిపుణులఅంచనా. సిక్కా రాజీనామా వార్తవెలువడిన వెంటనే మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. సెన్సెక్స్ అప్పటికప్పుడు 400 పాయింట్లు నష్టపోతే నిఫ్టీ కూడా 9800 మార్కు దిగువకు వచ్చేసింది. మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడిపెరిగింది. గురువారం నాటికి 2,34,554.78 కోట్ల మార్కెట్ విలువలున్న కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ శుక్రవారం ట్రేడింగ్‌లో 2,07,553.94 కోట్లకు పడిపోయింది. అంటే సుమారుగా 30వేలకోట్లకుపైబడి నష్టం వాటిల్లినట్లు అంచనా. ఐదేళ్లకాలానికి కొనసాగే అవకాశం ఉంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
టైటాన్	627.50	1.05
హెచ్‌సిఎల్	876.20	0.97
ఐటిసి	281.80	0.84
టెక్‌మహీంద్ర	427.55	0.74
అంబుజాసిమెంట్స్	274.75	1.70
జెఅండ్‌కెబ్యాంకు	81..70	1.62
మదర్‌సన్‌సుమి	325.45	0.43
టిసిఎస్	2512.85	1.32
ఎసిసి	1799.90	1.31
బాటాఇండియా	677.10	0.25
భారతిఎయిర్‌టెల్	421.60	1.21

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఇన్ఫోసిస్	923.10	-9.60
సన్‌ఫార్మా	470.00	-3.81
జెట్‌ఎయిర్‌వేస్	579.95	-1.75
నాట్కోఫార్మా	752.80	-2.56
కోల్‌ఇండియా	243.30	-1.52
అశోక్‌లేలాండ్	103.70	-1.52
గ్లెన్‌మార్క్	611.00	-1.46
జిందాల్‌స్టీల్	136.50	-2.29
లూపిన్	940.75	-1.40
ఇక్రా	3851.00	-2.21
ఫెడరల్‌బ్యాంకు	108.55	-1.36

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (19 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	393	Kolkata
బెంగళూరు	380	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	18 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29680	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27800	27130
వెండి .999 (కేజి)	41933	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	27100
వెండి .999 (కేజి)	41921	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41948	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29720	29030
22 క్యారెట్లు (10గ్రా)	27840	27150
వెండి (కేజి)	41956	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29670	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27790	27120
వెండి .999 (కేజి)	41933	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41933	41072

కొత్త సిఇఒగా ప్రవీణ్‌రావు

బెంగళూరు, ఆగస్టు 18: విశాల్‌సిక్కా రాజీనామాతో ఇన్ఫోసిస్ తాత్కాలిక ఎండి సిఇఒగా ప్రవీణ్ రావు బాధ్యతలు చేపడుతున్నారు. బెంగళూరు వర్సిటీనుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ప్రవీణ్ 1986లో ఇన్ఫోసిస్‌లో చేరారు. సుదీర్ఘ కాలంలో కంపెనీలో సేవలందిస్తున్న ప్రవీణ్ పలు కీలకపదవుల్లో పని చేశారు. మేనేజ్‌మెంట్ సర్వీసెస్, రీటైల్, కన్సూమర్ ప్యాకేజ్ గూడ్స్‌కు హెడ్‌గా యూరప్‌కు డెలివరీహెడ్‌గా వ్యవహరించారు. ప్రస్తుతంసిఒఒగాబాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన్ఫోసిస్ బిపిఒకు ప్రెశిడ్ఛైర్మన్‌గా ఉన్నారు. సిఐఐ జాతీయ మండలిలోను, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు కాగా చరిత్రలోనే తొలిసారిగా ఇన్ఫోసిస్ షేర్లుతిరిగి కొనుగోలుకు సమాయత్తంఅవుతున్న నేపథ్యంలోసిక్కారాజీనామాతీవ్రప్రభావం చూపించింది.



హెల్త్ బీమాకు తెలంగాణ కీలక మార్కెట్

ఆదిత్యబిర్లా హెల్త్‌బీమా సిఇఒ మయాంక్ భత్వాల్

సికింద్రాబాద్, ఆగస్టు 18: తెలంగాణలో తన వ్యాపార నెట్‌వర్క్‌ను మరింతగా ఆదిత్యబిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ విస్తరిస్తోంది. కేవలం హెల్త్ బీమా కోసం సికింద్రాబాద్‌లో పూర్తిసేవల కార్యాలయాన్ని ప్రారంభించింది. సమీకృత ఆరోగ్యబీమా పరిష్కారాల ద్వారా ఆరోగ్యకరజీవితం ప్రోత్సహించడంపై కంపెనీ దృష్టిసారించిందని సిఇఒ మయాంక్ భత్వాల్ వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణలో ఆరోగ్యబీమా పట్ల అవగాహన పెరుగుతున్నదన్నారు. సంస్థ కీలక మార్కెట్లలో ఒకటిగా ఆదిత్య బిర్లా హెల్త్‌బీమాకు తెలంగాణరాష్ట్రం నిలిచిందన్నారు. హెల్త్‌ఫస్ట్ సిద్ధాంతంతో రూపొందించిన ఆరోగ్యబీమాలో ఆరోగ్యకరజీవితాన్ని అందిస్తుందని ఆయనఅన్నారు. కంపెనీ పథకాల్లో హెల్త్‌యాక్టివ్, పూర్తిస్థాయి ఇన్‌సెంటివైజ్, వెల్‌నెస్‌ప్రోగ్రామ్ హెల్త్ యాక్సియస్, ఆకిన్‌కేర్ మేనేజ్‌మెంట్‌ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉంటాయని మయాంక్ భత్వాల్ వివరించారు.తెలంగాణ మార్కెట్లలో తమ సంస్థకు కొత్తగా ప్రారంభించిన అత్యధిక ప్రయోజనాల బీమా పథకాలను అందిస్తున్నట్లు వివరించారు.

మార్కెట్లకు ఇన్ఫోసిస్ షాక్!

నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

ముంబయి, ఆగస్టు 18: స్పెయిన్‌లో బార్సిలోనా లో ఉగ్రదాడి, భారత్‌లో ఇన్ఫోసిస్ ఎండిసిఇఒ పదవికి విశాల్‌సిక్కా రాజీనామా వంటిప్రతికూల అంశాలను మార్కెట్లను భారీగాదెబ్బతీసాయి. ప్రధానంగా దిగ్గజ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ సిఇఒ పదవికి సిక్కా అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఇన్ఫోసిస్ కౌంటర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఈ స్టాక్ పతనంతో కుప్పకూలాయి. ఐటిరంగం మొత్తం రెండుశాతం పతనం అయింది. ఇన్ఫోసిస్ సూచి భారీ పతనం కావడంతో మార్కెట్లు వెనకడుగు వేసాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 446పాయింట్లు పతనం అయి 31,349.13 వద్ద నిలిచింది. నిఫ్టీ సైతం 117 పాయింట్లు తిరోగమించి 9787వద్ద నిలిచింది. ఐటితోడు ఫార్మా, రియాల్టీ, బ్యాంకింగ్, మెటల్‌రంగాలు సైతం 0.7నుంచి 1.7 శాతం క్షీణించాయి. ఎఫ్ఎంసిజి రంగం మాత్రం 0.8 శాతం పుంజుకుని నష్టాలను కట్టడి చేసింది. గడచిన మూడు రోజుల్లోను రూ.4600 కోట్ల విలువైన స్టాక్స్ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారు. గురువారం కూడా నగదు విభాగం లో రూ.981 కోట్లు పెట్టుబడులు వెనక్కి వచ్చాయి. మరోవైపు ఎఫ్‌పిఐలకు ధీటుగా గత మూడు రోజుల్లో దాదాపు రూ.5వేల కోట్లను పెట్టుబడులు పెట్టిన దేశీయ ఫండ్స్ గురువారం రూ.828 కోట్లకుపైగా విలువైన స్టాక్స్‌ను కొనుగోలు చేయడం శుభపరిణామం. ఐటి సెన్సెక్స్‌లో టెక్ సూచి 2.79శాతం, ఐటిసూచి 3.59శాతం హెల్త్ కేర్ 1.87శాతం, రియాల్టీ 1.42శాతంచొప్పున దిగజారాయి. ఆయిల్ అండ్ గ్యాస్ సూచి ఒక్కటే 0.81శాతం పెరిగింది. ఎఫ్ఎంసిజి 0.27శాతం పెరిగింది. సెన్సెక్స్‌లో భారీ నష్టపోయిన సంస్థల్లో ఇన్ఫోసిస్ 9.98శాతం, సన్ ఫార్మా 3.86శాతం, ఎస్‌బిఐ 2.23శాతం, కోల్ ఇండియా 1.9శాతం, టాటామోటార్స్ 1.83 శాతం నష్టపోతే లాభాల్లో ఉన్నవాటిలో టిసిఎస్ 1.69శాతం, పవర్ గ్రిడ్ 1.64శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 163 శాతం, భారతి ఎయిర్‌టెల్ 1.02శాతం, ఎంఅండ్ఎం 0.63శాతం లాభపడ్డాయి. విదేశాలకు ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేసే సంస్థలు కూడా దిగజారాయి. నిఫ్టీ ఫార్మాసూచి 1.7శాతం దిగజారింది. బ్యాంకుషేర్లు కూడా భారీగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్ వల్ల మార్కెట్లు మొత్తం పతనంఅయ్యాయి. ఆసియా మార్కెట్లపరంగా చూస్తే డాలర్‌పటిష్టంపై సందేహాలు వ్యక్తం అయ్యాయి. తన ఆర్థిక అజెండాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పూర్తిచేయగలరా అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయి. ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైటప్రాంతంలో0.5శాతం దిగజారాయి. ఉత్తరకొరియా, అమెరికా రాష్ట్రాలుమధ్య నెలకొన్న వివాదాలు ఇందుకు మరికొంత కారణం అయ్యాయి. జపాన్‌నిక్కీ 1.2శాతందిగజారింది. యెన్‌మారకంవిలువలు పెరిగాయి.



పసిడికి అంతర్జాతీయ మార్కెట్ల మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: అమెరికా సెంట్రల్‌బ్యాంకు ఫెడరిజర్వు ఈ ఏడాది ఇకపై ఫండ్‌రేటును ప్రస్తుత ఉన్న1-1.25శాతంకు మించి పెంచే అవకాశం లేదన్న అంచనాలు బంగారానికి బలం ఇచ్చాయి. అంతర్జాతీయంగా కమోడిటీ ఎక్స్చేంజి న్యూయార్క్‌లో ఔన్స్ 3.1గ్రాముల బంగారంధర 12డాలర్లు పెరిగి 1295 డాలర్లకు చేరింది. న్యూఢిల్లీ మార్కెట్లో పుత్తడి తిరిగి రూ.30వేల స్థాయిని దాటేసింది. 99శాతంల స్వచ్ఛత ఉన్న పదిగ్రాముల బంగారం కొత్తఢిల్లీలో రూ.30,050 వద్ద ముగిసింది. ముంబైస్పాట్ మార్కెట్‌లో 99.9 శాతం బంగారం 305 పెరిగి 29,110కి పెరిగింది. 99.5 స్వచ్ఛతధర కూడా అదేమొత్తంలో పెరిగి 28,960కిచేరింది.వెండికిలో ఒక్కంటికి రూ.745 పెరిగి రూ.39,000కు చేరింది. చివరి సమాచారం అందేసరికి ఫ్యూచర్స్ మార్కెట్‌మల్టీ కమోడిటీ ఎక్చేంజిలో పసిడి కాంట్రాక్టుధరలు రూ.200 లాభంతో రూ.29,150వద్ద ట్రేడ్‌అయింది. వెండి రూ.250లాభంతోరూ.39,100వద్ద ట్రేడవుతోంది.

ఇన్ఫోసిస్ మార్కెట్ విలువల్లో రూ.30వేల కోట్ల పతనం

ముంబయి, ఆగస్టు 18: ఇన్ఫోసిస్ సిఇఒ ఎండిగా విశాల్‌సిక్కా రాజీనామా చేయడంతో కంపెనీ మార్కెట్ విలువలురూ.30వేలకుపైబడి పతనం అయ్యాయి. తదుపరి సిఇఒ ఎండిగా సిఒఒయుబిప్రవీణ్‌రావును ఏర్పాటుచేసి కంపెనీ సిక్కాను ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్‌గా నియమించినట్లు వెల్లడించింది. దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి సేవల కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్‌లో నెలకొన్న హఠాత్పరిణామాలకు సంస్థషేర్లు భారీగా దెబ్బతిన్నాయి. అయితే ఇన్ఫోసిస్‌ప్రవీణ్‌రావు స్థానంలో శాశ్వత ఎండిసిఇఒను నియమిస్తుందని వెల్లడించింది. కంపెనీ డైరెక్టర బోర్డు, సంస్థ వ్యవస్థాపకులు ఎన్ఆర్‌నారాయణమూర్తిల మధ్య తీవ్ర అభిప్రాయబేధాలు పొడసూపిన సంగతి తెలిసిందే. సెన్సెక్స్ ఒక్కసారిగా 400 పాయింట్లకుపైబడి పతనం అయింది. కొత్తసిఇఒ ఎండి వచ్చేంతవరకూ ఇన్ఫోసిస్‌లో కొంత అనిశ్చితి నెలకొంటుందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఆర్థికవేత్త అపూర్వప్రసాద్ వెల్లడించారు. కంపెనీని మరింత ముందుకు నడిపించేందుకు వీలు కలగని విధంగా తనపై వ్యక్తిగత విమర్శల దాడులు, ఆరోపణలు కారణంగానే తాను వైదొలుగుతున్నట్లు సిక్కా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాలతో ఇన్ఫీషేర్లు 13శాతం దిగజారాయి. 52 వారాల కనిష్టస్థాయికి చేరి రూ.884కుచేరాయి. ప్రవీణ్‌రావు ఇకపై అనేక కొత్త సవాళ్లు ఎదుర్కొనాల్సి ఉంటుందని, ఎందుకంటే సిక్కా పదవిలోనికి వస్తున్నారని, భారత్ ఐటి రంగం ఇపుడిపుడే మందకొడి వృద్ధితో ఉందని, వీసా ఆంక్షల నేపథ్యం ఇప్పటికీ బాధిస్తున్నదని నిపుణులు చెపుతున్నారు. ఈపరిణామాలు కంపెనీ భవిష్యత్తు వృద్ధిని పెంచలేవని జియోజిత్ ఆర్థికసేవల సంస్థ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త అధిపతి గౌరంగ్‌షా వెల్లడించారు. వాటాదారులు, చిన్న పెద్దవారితోపాటు ఉద్యోగులపై కూడా ఎక్కువ ప్రభావం పడుతుందని అన్నారు. సిక్కా రాజీనామా ఐటిరంగానికి పెద్ద దెబ్బ అని కొందరునిపుణులు చెపుతున్నారు. ఏంజెల్‌బ్రోకింగ్ సంస్థ ఆర్థికవేత్త శరబ్‌జిత్ కౌర్ నంగ్రా మాట్లాడుతూ కంపెనీపై ఈ ప్రభావం కొన్నాళ్లు సాగుతుందన్నారు. అయితే దేశీయబ్రోకరేజి సంస్థ కంపెనీ షేర్లను కొనుగోలుచేయవచ్చని టార్గెట్ రూ.1179గా వెల్లడించింది. ఇన్ఫోసిస్ షేర్లు 9.60శాతం క్షీణించి 923.10 రూపాయలుగాట్రేడ్‌అయ్యాయి. అంతకుముందురోజు 1021.15రూపాయలుగా కొనసాగిన సంగతి తెలిసిందే.



ఫోనిక్స్‌గ్రూప్‌తో 'కాల్‌హెల్త్' భాగస్వామ్యం

హైదరాబాద్, ఆగస్టు 18: హెల్త్‌కేర్‌రంగంలో స్టార్టప్‌కంపెనీగా ఉన్నకాల్ హెల్త్‌కంపెనీ ఫోనిక్స్‌గ్రూప్‌తో భాగస్వామ్యం చేసుకుంది. మొదటిసారిగా కాల్‌హెల్త్ లాంజ్‌ను ఏర్పాటుచేసింది. వెల్‌నెస్, నివారణ, చికిత్స సంరక్షణపరంగా సింగిల్‌పాయింట్ హెల్త్‌కేర్ కేంద్రంగా కాల్‌హెల్త్ నిలిచింది. ఐటి, ఐటిసేవల వ్యాపారకేంద్రం ఫోనిక్స్ అవాన్స్‌సెజ్ గచ్చిబౌలిలో ప్రారంభించింది. పలు కంపెనీల్లో పనిచేస్తున్న 20 వేల మందికిపైగా ఉద్యోగులకు వ్యక్తిగతంగా ఆరోగ్యసంరక్షణ సేవలుఅ ందిస్తోంది. ఫోనిక్స్‌గ్రూప్ చుక్కపల్లి సురేష్, సినీనటులు అక్కినేని నాగార్జున, అమల అక్కినేనితోపాటు కాల్‌హెల్త్‌సిఇఒ హరిథలపల్లి పాల్గొన్నారు. కంపెనీలు ఉద్యోగులపై చేసే ఖర్చుమొత్తంలో రెండుశాతం అతితీవ్రమైన రోగాలకారణంగా కలిగే వైకల్యం విధులకు హాజరుకాకపోవడం వంటివాటివల్ల నష్టపోతున్నారు. 35-64 సంవత్సరాలవ ధ్య వయసులవారిలో కార్డియో వాస్క్యులర్ రోగాలకారణంగా మరణిస్తున్నట్లు కాల్‌హెల్త్ సిఇఒ వివరించారు. 2030 నాటికి 17.9 మిలియన్ సంవత్సరాలు ఈ విధంగా నష్టపోతుందని హెల్త్‌కేర్ సంస్థలు అంచనావేసాయన్నారు. ముందస్తు చికిత్సల ప్యాకేజ్‌లను ఐటి సెజ్ ఉద్యోగకలు అందిస్తున్నారు. రక్తపోటు, ఎత్తు, బరువు, బిఎంఐ, బ్లడ్‌షుగర్ వంటివి నిర్వహిస్తారు. ఫోనిక్స్ సెజ్ ఉద్యోగులకు మాత్రమే పరిమితం కాకుండా ఉద్యోగుల కుటుంబసభ్యులకు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఉద్యోగులుకు 50శాతం వరకూ ఆరోగ్యఖర్చులు ఆదాచేసుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఫోనిక్స్‌గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ సెజ్ ఉద్యోగులకు మరింత సేవలందించేందుకు వీలుగా ఈ భాగస్వామ్యం చేసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ అన్ని మార్గాలకు కాల్‌హెల్త్ ఒక్కటే మార్గమని భావించి ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు.



సిఇఒ ఎండిగా విశాల్ సిక్కా పనికిరారా?

నారాయణమూర్తి ఇ-మెయిల్ సంచలనం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఇన్ఫోసిస్ సిఇఒ, ఎండి బాధ్యతలకు సిక్కారాజీనామా చేసిన తర్వాత భారత్ కార్పొరేట్‌రంగంలో ఒక్కసారిగా తీవ్రస్థాయి చర్చలు జరిగాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి,విశాల్‌సిక్కా సిఇఒగా పనికిరారని ఓఇమెయిల్‌లో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సిఇఒ కంటే సిటిఒ పదవే విశాల్‌సిక్కాకు సరిపోతుందని బోర్డులోని పలువురు స్వతంత్రడైరెక్టర్లు తనతో అన్నట్లు నారాయణమూర్తి ఈనెల వ తేదీ ఒక ఇమెయిల్‌లో పేర్కొనట్లు వార్తలు వెలువడ్డాయి. సహఛైర్మన్ రవి వెంకటేశన్‌తో సహాముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లు విశాల్‌సిక్కాగురించి తనకు పలుమార్లు ఫిర్యాదు చేశారని వివరించారు. సిక్కాలో సిఇఒ లక్షణాలు లేవని, సిటిఒ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ లక్షణాలున్నాయని వారంతా తనతో అన్నట్లు నారాయణమూర్తి పేర్కొన్నారు. బోర్డులోని కనీసం ముగ్గురు డైరెక్టర్ల అభిప్రాయమేనని ఇది తన అభిమతం కాదని ఆమెయిల్‌లో మూర్తి ఉటంకించినట్లు ఇన్ఫోసిస్ వర్గాలుచెపుతున్నాయి. అయితే తదనంతరం నారాయణమూర్తి మరో ఇమెయిల్‌లో విశాల్‌సిక్కాపై తనకు ఎలాంటి వ్యతిరేకతలేదని, ఆయనతో సమయాన్ని గడపడం ఎంతోసంతోషంగా ఉందని అన్నారు ఆయన పనితీరుపై తాను ఎప్పుడూ వ్యాఖ్యానించలేదని, ఇన్ఫోసిస్ పాలనపైనే తన బాధ అంతానని, ప్రస్తుత బోర్డులో లోపాలు ఉన్నాయని తాను విశ్వసిస్తున్నట్లు మూర్తి వెల్లడించారు. అయితే అభిప్రాయబేధాలవల్లనే తాను వైదొలిగినట్లు విశాల్‌సిక్కా పేర్కొన్నసంగతి తెలిసిందే. తనపై నారాయణమూర్తి చేసిన ఆరోపణల కారణంగానే సిక్కా వైదొలిగారని ఇన్ఫోసిస్ వర్గాలు చెపుతున్నాయి.



అపెక్స్‌ఫ్రోజెన్‌ఫుడ్స్ 22న ఐపిఒ

హైదరాబాద్, ఆగస్టు 18: అభివృద్ధి చెందినమార్కెట్లు అమెరికా, బ్రిటన్,యూరోపియన్ దేశాల్లో విస్తరించిన అపెక్స్ ఫ్రోజె న్‌ఫుడ్స్ ఐపిఒకు వస్తోంది. ఈనెల 22వ తేదీ ఐపిఒ ప్రారంబిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇష్యూధర రూ.171-175లుగా ప్రకటించింది. కంపెనీ కస్టమర్లు ఫుడ్ కంపెనీలు, రిటైల్‌ఛైన్స్, రెస్టారెంట్లు, క్లబ్‌స్టోర్లు, పంపిణీదారులకు సెల్ఫ్ స్టేబుల్, రెడీటుకుక్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నట్లు వివరించింది. ఎగుమతులు, అమ్మకాల్లో అమెరికా వాటా 82శాంగా ఉంటే యుకె, ఇతర యూరోపియన్‌దేశాల వాటా 17.8శాతంగా ఉంది. ఐపిఒద్వారా లభించిన మొత్తాలను కొత్తగాష్రింప్ ప్రాసెసింగ్‌యూనిట్ నెలకొల్పేందుకు వినియోగిస్తున్నట్లు వివరించారు. తూర్పుగోదావరి జిల్లాలో 20వేల మెట్రిక్‌టన్నుల సామర్థ్యంతో కొత్తప్లాంట్ ఏర్పాటుచేస్తున్నారు. 2013-17 ఐదేళ్ల మధ్యకాలంలో రాబడులు 29.10శాతం చొప్పున సంఘటిత వృద్ధిని సాధించి 709.68 కోట్లుగా ఉన్నాయి. నెట్‌వర్క్ రిటర్నులు 25.22శాతంగా ఉన్నాయి. రూ.10 ముఖవిలువకలిగిన 87వేల ఈక్విటీషేర్లను ఐపిఒకు జారీ చేస్తోంది. బుక్ బిల్డింగ్ మార్గం ద్వారా ఒక్కో ఈక్విటీ వాటాకు 171-175 ధరలతో 148.77 కోట్ల రూపాయలనుంచి 152.25 కోట్ల రూపాయలు సమీకరించేలక్ష్యంతో ఉంది. తాజాగా 72,50 లక్షల ఈక్విటీ వాటాలు విడుదలచేయడంతోపాటు ప్రమోటర్, ప్రమోటర్‌గ్రూప్‌సభ్యులు 14.50లక్షల షేర్లను అమ్మకంచేస్తున్నారు. బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్‌గా కార్వీ ఇన్వెస్టర్ సర్వీసెస్ నిలిచింది. ఈ ఐపిఒ పబ్లిక్ చందాలకోసం 22న ప్రారంభించి ఇదేనెల 24వ తేదీ ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు చందాలకోసం 21వ తేదీ తెరుస్తామని కంపెనీ ప్రకటించింది. షేర్లు బిఎస్ఇ,ఎన్ఎస్ఇల్లో కూడా జాబితా అవుతున్నాయి. కంపెనీ మొత్తం రామబడులు 255.48 కోట్ల రూపాయలుగా ఉంటే అదికాస్తా 2017 నాటికి 709.68 కోట్లకుపెకరిగింది. 25.22శాతం రిటర్నులు పెరిగాయి. 1337.69 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి. కొత్తగా ఏర్పాటుచేస్తున్న ష్రింప్ ప్రాసెసింగ్‌యూనిట్ ఏర్పాటుచేసేందుకు వినియోగిస్తుంది. కాకినాడలో 940 ఎంటిపిఎ పూర్తిచేసిన ఉత్పత్తులశుద్ధి యూనిట్ ఉంది. బాపట్ల వద్ద ఆరువేల టన్నుల శుద్ధి సామర్థ్యం ఉన్న యూనిట్ ఉంది. ఆక్వా సాగుపరంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఫీడ్స్‌కొనుగోలుకుసైతం రాయితీలు ప్రభుత్వం నుంచి అందుతున్నాయి. పసిఫిక్ ఆసియా ప్రాంతంలోని వైట్‌లెగ్‌రొయ్యల ఎగుమతుల్లో 77-79శాతం ఆంధ్రప్రదేశ్‌కు ఉందని అపెక్స్‌ఫ్రోజెన్‌ఫుడ్స్ అధినేతలు వివరించారు.



ఎల్ఇడి నెట్‌వర్క్ విస్తరణలో 'ఓరియంట్'

హైదరాబాద్, ఆగస్టు 18: ఓరియంట్ ఎలక్ట్రిక్ కంపెనీ తననెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తోంది. దేశంలోనే 24.8 కోట్ల ఇళ్లలో ట్యూబ్‌లైట్ల స్థానంలో ఎల్ఇడి బ్యాటెన్స్‌ను ఏర్పాటుచేయడం ద్వారా సుమారు నాలుగువేల కోట్ల కిలో వాట్ల విద్యుత్ మిగులు రూ.24వేల కోట్ల నిధులు ఆదాచేయగలిగినట్లు ఓరియంట్ వెల్లడించింది. సికెబిర్లాగ్రూప్‌నకు చెందిన 1.6 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు సంస్థ అయిన ఓరియంట్ తన ఎల్ఇడి పోర్టుఫోలియోను బ్యాటెన్స్ ఉత్పత్తులకు మళ్లించింది. ఎల్ఇడి బ్యాటెన్స్‌వల్ల 80 శాతం విద్యుత్ ఆదా అవుతుందని, కొత్తగా వస్తున్న ఎల్ఇడి బ్యాటెన్స్‌లో కాంతివంతమైన హైల్యూమెన్ పరిజ్ఞానం ఉపయోగిస్తున్నట్లు చౌకులు, స్టార్టర్ల ఇబ్బందులుండవని కంపెనీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ పునీత్ థావన్ వెల్లడించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో లైటింగ్ బిజినెస్‌లో ఓరియంట్ తనకంటూ ప్రత్యేకస్థానంలో ఉందని, ప్రస్తుత విస్తరణ వల్ల ఎల్ఇడి పోర్టుఫోలియోరంగంలో మా సంస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. విడుదల చేసిన రెండేళ్లలోనే మార్కెట్‌లో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న సాంప్రదాయక లైట్లతో పోలిస్తే ఈరంగంలో ఎల్ఇడి బ్యాటెన్స్ వాడకం వల్ల విద్యుత్, ఇటు డబ్బు కూడా ఆదాయ అవుతుందన్నారు. ఎల్ఇడిల వల్ల ఏడాది రూ.480 రూపాయలు సొమ్ము పరంగా ఆదా అవుతుందని, ఏడాదికి 80 కిలోవాట్ల విద్యుత్ ఆదాతోపాటు ఏడాదికి 0.03టన్నుల బొగ్గుపులుసువాయు ఉద్గారాలను సైతం తగ్గించగలమని పునీత్ వెల్లడించారు. ఓరియంట్‌ఎల్ఇడిబ్యాటెన్స్ 5,10,8,20,22 వాట్లరేంజ్‌లో ఒక అడుగు, 2 అడుగులు, నాలుగు అడుగుల పొడవుతో ఉన్నాయని. రూ.350 నుంచి రూ.750ల ధరల్లో లభిస్తున్నట్లు పునీత్ వివరించారు. ఓరియంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెటర్ ఎంఎస్‌ధోని వ్యవహరిస్తున్నారు.



స్వైప్ నుంచి ఎలైట్ 4జి

హైదరాబాద్, ఆగస్టు 18: దేశీయ మొబైల్స్‌సంస్థ స్వైప్ ఇండియా తాజాగా ఎలైట్ 4జి ఫోన్‌ను మార్కెట్‌కు తెచ్చింది. కేవలం ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే రూ.3999లకు లభిస్తుందని కంపెనీప్రకటించింది. మొదటిసారిగా స్మార్ట్‌ఫోన్‌ను గొరిల్లా గ్లాస్‌తో ఉత్పత్తిచేసింది. వన్ జిబి రామ్ నిల్వ ఉన్న ఫోన్లు అతితక్కువ ధరకు లభిస్తున్నాయి. ఐదు అంగుళాల ఎఫ్‌డబ్ల్యుజిఎ డిస్‌ప్లేతోపాటు గొరిల్లాగ్లాస్ ఏర్పాటు చేసింది. 1.3జిహెచ్‌జడ్ క్వాడ్‌కోర్‌ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 6 వ్యవస్థతో పనిచేస్తుంది,4జి వోల్టే ఆధారిత ఎలైట్ 4జిమొబైల్ ఫోన్లు అంతర్గత నిల్వ సామర్థ్యం 8జిబిగా ఉంటుంది. 8ఎంపి,5ఎంపి కెమేరాలు సంస్థ వ్యవస్థాపకులు సిఇఒ శ్రీపాల్ గాంధీ మాట్లాడుతూ అత్యంత వేగంగా ప్రజలు 4జికి మారుతున్నందున కంపెనీ అందుబాటు ధరలోనే 4జిసేవల ఫోన్‌ను మార్కెట్‌కు తెచ్చిందన్నారు. సెల్ఫీలకుసైతం ఈఫోన్ అందు బాటులో ఉంటుందని అన్నారు. శరవేగంగా వృద్ధి చెందుతున్న స్మార్ట్‌ఫోన్ మార్కెట్లకు స్వైప్ ఎలైట్ 4జిమంచి మార్కెట్‌వాటాను తెస్తుందని అన్నారు.



టూవీలర్లలో బజాజ్, హోండాలకే డిమాండ్

డ్రూమ్ ఆన్‌లైన్ సేల్స్ అధ్యయనం

హైదరాబాద్, ఆగస్టు 18: ఆటోమొబైల్ రంగంలో ఎక్కువగా మార్కెట్ వాటాలు అంటే అమ్మకాలు కస్టమర్ల ఆసక్తి కనబరుస్తున్న వాటిలో బజాజ్, హోండా కంపెనీలే ఎక్కువ ఉన్నట్లు డ్రూమ్ ఆన్‌లైన్ సేల్స్ నివేదిక వెల్లడించింది. డ్రూమ్స్‌మొత్తం అమ్మకాల్లో 44శాతం ద్విచక్రవాహనాలున్నాయని కంపెనీ వివరిం చింది. టూవీలర్ల కొనుగోళ్లలో ఢిల్లీ, పుణె నగరాలు ముందంజలో ఉన్నాయన్నారు. 29శాతం మంది కస్టమర్లు బైక్‌కోసం బజాజ్‌ను నమ్మకంగా ఎంచుకుంటున్నట్లు తెలిపారు. స్కూటర్ల జాబితాలో హోండా, యమహా బ్రాండ్లు 59శాతం నమోదయ్యాయి. సూపర్‌బైక్‌ల జాబితాల్లో హార్లే డేవిడ్సన్, కెటిఎం, హోసంగ్ కంపెనీలు ముందంజలో ఉన్నా యి. ద్విచక్రవాహనాల ధరల్లో సగటున రూ.30వేల నుంచి రూ.40వేల మధ్యలో ఉండగా, స్కూటర్ల ధర సగటున రూ.31,564గా ఉన్నట్లు అంచనా. బైక్‌ల ధర రూ.40,208 గా నమోదయింది. డ్రూమ్ ఆన్‌లైన్ వ్యవస్థాపకులు సందీప్ అగర్వాల్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపరంగా భారత్‌లో రోజురోజుకూ మార్కెట్ పెరుగుతున్న దన్నారు. 44శాతం కొనుగోలుదారులు ఎక్కువగా నలుపురంగు బైక్‌లను కొనుగోలు చేస్తున్నారు. 20శాతం మంది తెలుపురంగు వాడుతున్నారు. ఢిల్లీ, పుణె, ముంబై, బెంగళూరు, లూథియానా నగరాల్లో అగ్రస్థానంలో ఉంటే, అహ్మదాబాద్, జైపూర్, ఘజియాబాద్, ఆగ్రా, హైదరాబాద్ వంటివి వృద్ధి చెందుతున్న నగరాల్లో నిలిచాయని అగర్వాల్ వెల్లడించారు.



పాతబస్తీలో నిరాటంకంగా అరబ్‌షేక్‌ల దాష్టీకాలు

గల్ఫ్ దేశాల్లో విదేశీయుల వివాహాలపై కఠిన చట్టాలు ఉన్నా ఆగని దారుణాలు

ఖాజీలు, దళారుల సహకారంతో ఓవైపు కాంట్రాక్ట్ వివాహాలు, మరోవైపు కన్యాశుల్క పెళ్లిళ్లు

షేక్‌ల విశృంఖల కామకేళికి బలవుతున్న అమాయక బాలికలు, యువతులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: హైదరాబాద్ పాతబస్తీలో అరబ్ షేక్‌ల దాష్టికాలు నిరాటంకంగా కొనసాగుతూనే వున్నాయి. అటు గల్ఫ్ దేశాల్లో విదేశీయుల వివాహంపై కఠిన చట్టాలు చేసినా, ఇటు ఇండియాలో అరబ్బుల అడ్డగోలు వ్యవహారాలపై మరిన్ని ఆంక్షలు వున్నా పేదరికంలో మగ్గుతున్న అమాయక యువతులు, మైనర్ బాలికలు షేకుల విశృంఖల కామకేళికి సమిధలవుతూనే వున్నారు. మూడు దశాబ్దాల క్రితం అమీనా అనే బాలికను ఓ ఏరోస్టేస్ షేక్ బారి నుండి కాపాడిన ఉదం తం మొదలుకొని తాజాగా ఓ మైనర్ బాలికను ఓమన్ దేశానికి చెందిన 65 ఏళ్ల వృద్ధుడు కన్యాశుల్క వివాహం చేసుకుని తన దేశానికి తీసుకువెళ్లి చిత్ర హింసలకు గురిచేసిన వైనం వరకు అనేకఘటనలు పాతబస్తీలో సంచలనం రేపుతూనే వున్నాయి. పాతబస్తీలో నెలకొన్న ఈ పరిస్థితులకు దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో వుండడం ఒక కారణమైతే ఖాజీలు, దళారుల ధనాశ మరో కారణంగా చెప్పాలి. ఒకప్పుడు షేక్‌లు ఇక్కడి అమ్మాయిలను పెళ్లి చేసుకుని తమ దేశాలకు తీసుకు వెళ్లి కొంతకాలం తరువాత మోజు తీరిపోయి, వారిని వదిలివేసే పరిస్థితి వుండేది. ఐదేళ్ల క్రితం దీనికిబదులు కాంట్రాక్ట్ వివాహాలు తెరపై కొచ్చాయి. వీటిపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో మళ్లీ కన్యాశుల్కం వివాహాలు మొదలైందని చెప్పాలి. హైదరాబాద్‌కు 400 ఏళ్ల పైబడిన చరిత్ర వుందనేది అందరికి తెలిసిందే. హైదరాబాద్‌లో సగ భాగం వున్న పాతబస్తీకి కూడా అంతటి ఘన చరిత్ర వున్నా ఇవేవి ఇక్కడి అమాయక బాలికలు, యువతులను అరబ్ షేక్‌ల కామ దాహానికి బలి కాకుండా నిలువరించలేక పోతున్నాయి. పాతబస్తీ అంటేనే దారిద్ర్యం, బీదరికం, నిరక్ష రాస్యత, నిరుద్యోగం అనే దానికి పర్యాయపదంగా మారిందన్న విషయం విదితమే. సరిగ్గా ఈ అంశాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్న షేక్‌లు ఇక్కడి అమ్మాయిలను, యువతులను పెళ్లిల పేరిట వంచిస్తూ తమ జల్సాలకు యధేచ్ఛగా వాడుకుంటున్నారు. పాతబస్తీకి చెందిన ముస్లింలు పాకిస్తాన్‌తో పాటు గల్ఫ్ దేశాలకు చెందిన వారిని వివాహం చేసుకోవడం అనేది 1900 నుంచి కొనసాగుతోంది. మొదట్లో పాకిస్తాన్ వరకే వున్న ఈ సంప్రదాయం ఆ తరువాత గల్ఫ్ దేశాలకు కూడా పా కింది. 1980 దశకం వరకు అంతా సాఫీగానే వున్నా ఆ తరువాతే షేక్‌ల అడ్డగోలు వ్యవహారాలు మొదలయ్యాయని చెప్పాలి. గల్ఫ్ దేశాల్లో చాలా మంది షేక్‌లు బడా బాబులేనన్న సంగతి తెలిసిందే. అపార సంపదకు తోడు కోరింది చిటికలో సమకూర్చే వంది మాగధులు తోడుగా వుండడంతో చాలామంది షేక్‌లు బహు భార్య త్వానికి అలవాటు పడ్డారు. అయితే గల్ఫ్ దేశాల్లో ద్వితీయ, తృతీయ వివాహం విషయంలో అనేక ఆంక్షలు వుండడంతో చాలా మంది షేక్‌లు పాతబస్తీ వైపు దృష్టి సా రించారని చెప్పాలి. సరిగ్గా ఈ క్రమంలోనే పాతబస్తీలోని కొందరు దళారులు, ఖాజీలు షేక్‌లకు అనుకూలంగా వ్యవహరించడం మొదలు పెట్టారు. 1980 దశకం నుంచి మొదలైన ఈ వ్యవహారం నేటికీ నిరాటంకంగా కొనసాగుతుండడం బాధకరంగా చెప్పాలి. మసీదుల్లో పెద్దలుగా వ్యవహరించే కొందరు, పెళ్లిలు చేసే ఖాజీలు ఇంకొందరు కలిసి దళారులతో బేరమాడుతూ షేక్‌లకు అమ్మాయిలను ఎరగా వేస్తున్నారు. పాతబస్తీలో కొనసాగుతున్న ఈ అడ్డగోలు వ్యవహారం ఒక పద్ధతి ప్రకారం నడుస్తుండడం గమనార్హం. ముందుగా దళారులు ఆయా ప్రాంతాలలో బీదరికంలో వున్న కుటుంబాలను ఎంచుకుంటారు. ఒకే కుటుంబంలో ఐదారు మంది అమ్మాయిలు వివాహం కాకుండా వుంటే వారిని టార్గెట్ చేస్తారు. ఆనక కుటుంబంలోని పెద్దని కలుస్తారు. మీ ఇంట్లో ఒక అమ్మాయిని మాకు పరిచయం వున్న షేక్‌కు ఇచ్చి వివాహం చేస్తే మీ ఇంట్లో కష్టాలు తొలగిపోతాయి, అని నమ్మ బలుకుతారు. ఇందుకుగానూ రెండు నుంచి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని నమ్మిస్తారు. అసలే బీదరికంలో వుంటూ తిండికి కూడా కనాకతిగా వున్న ఆ కుటుంబ పెద్ద దళారుల మాటలను నమ్ముతాడు. అనంతరం ఇంట్లో పెళ్లి కాకుండా వున్న అమ్మాయిల్లో అందంగా వున్న ఓ యువతి లేదా బాలికను దళారులు ఎంచుకుంటారు. దీనితరువాత ఆ అమ్మాయి ఫోటోను తీసుకుని షేక్‌కు చూపి వివాహానికి ఒకే చేస్తారు. ఈ తతంగం ముగిసిన తరువాత వివాహం చేసుకోబోయే షేక్ నుంచి దళారులు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తారు. ఇందులో ఒక లక్ష రూపాయలు అమ్మాయి కుటుంబానికి ఇచ్చి మిగతా సొమ్మును తాము నొక్కేస్తారు. దీని తరువాత దళాలు వివాహం చేయాల్సిన ఖాజీలతో కలిసి రెండవ అంకానికి తెరతీస్తారు. ముందుగా అరబ్‌షేక్‌ను తాము పెళ్లి చేసే ప్రాంతానికి రహస్యంగా తీసుకువస్తారు. ఇదే సమయంలో అతనితో వివాహం జరగబోయే బాలిక లేదా అమ్మాయిని తీసుకువచ్చి తూతూ మంత్రంగా నాలుగు మాటలు వల్లించి పెళ్లి అయిపోయిందని చెప్పేస్తారు. అనంతరం వివాహం జరిగినట్లు ఓ అనధికార ధృవపత్రం ఇస్తారు. దీని తరువాత షేక్ తాను వివాహం చేసుకున్న కుటుంబానికి మరికొంత సొమ్ము చెల్లించి తన భార్యతో హైదరాబాద్‌లోనే కొంతకాలం గడిపి ఆ తరువాత వీలు చూసుకుని తన దేశానికి తీసుకుపోతుంటాడు. ఈ క్రమంలోనే ఐదేళ్ల క్రితం కాంట్రాక్ట్ వివాహాలు తెరపైకి వచ్చాయి. కొందరు షేక్‌లు ఇక్కడి యువతులను వివాహం చేసుకుని ఏడాది పాటు కాపురం చేసి ఆ తరువాత విడాకులు ఇచ్చేసి వెళ్లిపోతారు. ఈ తరహా వివాహాలు చేసుకున్న పలువురు యువతులు గుప్త రోగాల బారిన పడడం, ఇందులో కొందరు మరణించిన ఉదంతాలు కూడా వుండడంతో దీనిపై రెండేళ్లక్రితం పోలీసులు ఉక్కుపాదం మోపి పలువురు షేక్‌లను, దళారులను, ఖాజీలను అరెస్టు చేశారు. దీంతో కాంట్రాక్ట్ వివాహాల స్థానే మళ్లీ కన్యాశుల్క వివాహాలు మొదలయ్యాయి. ఈ తరహా వివాహాలు చేసుకున్న తరువాత షేక్‌లు ఇక్కడి అమ్మాయిలను తమ దేశాలకు తీసుకుపోతారు. తమ దేశానికి తీసుకువెళ్లిన తరువాత ఇక్కడి అమ్మాయిల పరిస్థితి ఆయాదేశాల్లో దారుణంగా వుంటుందని అనేక ఉదంతాలు తేటతెల్లం చేశాయి. ఇక్కడి యువతిని పెళ్లి చేసుకున్న షేక్‌కు ఇదివరకే అక్కడ అనేకమంది భార్యలు లెక్కకు మించిన సంతానం వుండడంతో అతన్ని పెళ్లి చేసుకున్న మహిళ ఒక బానిసగా బతకాల్సిన పరిస్థితి వుంటుంది. కొన్నిసార్లు షేక్‌ను పెళ్లాడిన యువతిపై లైంగిక దాడులు జరుగుతాయి. ఇంకొన్నిసార్లు ఆమెను బహిరంగ మార్కెట్లో అమ్మకానికి పెట్టిన ఉదంతాలు కూడా వున్నాయి. ఇలా అరబ్ షేక్‌లను వివాహం చేసుకుని గల్ఫ్ దేశాలకు వెళ్లిన పాతబస్తీకి చెందిన అనేకమంది యువతులు దారుణమైన పరిస్థితులను చవిచూసి చివరకు తమ గోడును కుటుంబ సభ్యులకు విన్నవించి పోలీసుల సహకారంతో ఇళ్లకు చేరుకున్న ఘటనలు అనేకం వున్నాయి. తాజాగా వెలుగు చూసిన ఓమన్ దేశానికి చెందిన వృద్ధ షేక్ ఉదంతం కూడా ఈ కోవలోకి చెందినదే కావడం గమనార్హం. 65 ఏళ్ల ఈ వృద్ధుడు వాస్తవానికి ఆ దేశంలో ఓ బిచ్చగాడు. కానీ తనను తాను షేక్‌గా నమ్మించి కొందరు దళారులకు కమీషన్ ఇచ్చి పాతబస్తీకి చెందిన మైనర్ బాలికను వివాహం చేసుకుని తన దేశానికి తీసుకువెళ్లి బానిసగా మార్చాడు. ఆ బాలికపై సదరు వృద్ధుడి కుమారులు, మనవళ్లతో పాటు అనేకమంది లైంగిక దాడికి పాల్పడడం గమనార్హం. దీంతో ఆ బాలిక తనగోడును కుటుంబ సభ్యులకు వెళ్లబోసుకోగా, వారు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు ఈ వివాహం జరిపిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవ హారంలో బాలిక తండ్రితో పాటు మేనత్త ప్రధాన నిందితులు కావడం గమనార్హం. బాధిత బాలికను నాలుగురోజుల్లో ఇక్కడికి రప్పిస్తామని పోలీసులు చెప్పారు. ఇదే సమయంలో నిందితులను అరెస్టు చేస్తామని తెలిపారు.

ఎన్ని చట్టాలున్నా కొనసాగుతున్న షేక్‌ల అరాచకాలు

ఇదిలావుండగా అరబ్ షేక్‌లు పాతబస్తీకి చెందిన అమాయక యువతులను వివాహం చేసుకోవడం, కొంత కాలం జల్సా చేసిన తరువాత ఇక్కడే వదిలి వెళ్లడం లేదా తమ దేశాలకు తీసుకువెళ్లి బానిసలుగా మారుస్తున్న ఉదంతాలు నిరాటంకంగా కొనసాగుతూనే వున్నాయి. గల్ఫ్ దేశాలకు చెందిన వారు ఇతర దేశాలకు చెందిన వారిని వివాహం చేసుకోరాదని కఠిన నిబంధనలు వున్నా షేక్‌ల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. ఇక్కడ వివాహం చేసుకుంటున్న మహిళలను తమ దేశానికి తీసుకుపోయాక పనివారుగా చూపుతున్న షేక్‌లపై అటు గల్ఫ్ దేశాల ప్రభుత్వాలు, ఇటు ఇక్కడి సర్కారు ఏమీ చేయలేక పోవడం చెప్పుకోదగ్గ అంశం. ఇక ఇండియాలో అరబ్ షేక్‌ల వివాహాలపై అనేక ఆంక్షలు వున్నా అవేవి వారి అడ్డగోలు పెళ్లిలను ఆపలేక పోతున్నాయి. షేక్‌లపై నిఘా లేక పోవడం, వారు ఇండియాకు వస్తున్న సమయంలో ఎం దుకు వస్తున్నారనే దానిపై వివరాలు సేకరించడంలో పోలీసులు విఫలమవడంతో ఈ తరహా దారుణాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పాలి. తాజా ఉదంతం తరు వాతైనా షేక్‌ల దాష్టికాలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం



తిరంగ యాత్రలో భాగంగా బిజెవైఎం ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం, తదితర బిజెపి నేతలు

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం అన్నారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజలను ఏరకంగా హింసించారో.. మన మహిళల ఆత్మగౌరవంను ఎలా దెబ్బతీశారో చరిత్ర చెబుతోందని ఆయన గుర్తు చేశారు. తిరంగ యాత్రలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వారి వివరాలను గ్రామ స్థాయిలో సేకరించి వారికి తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మా పూర్వీకులు ఇక్కడి వారేనని, వారికి ఇక్కడి నిజాం పాలన ఎలా ఉండేదో తెలుసని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ నాడు రజాకార్ల చేతిలో ఎందరో అమాయకులు బలయ్యారన్నారు. దేశభక్తులం అని చెప్పుకునే కాంగ్రెస్ తెలంగాణ అమరులకు ఏం గౌరవం ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. తరుచుగా తాను తెలంగాణకు వస్తానని..పార్టీ పటిష్టపరిచే కార్యక్రమంలో పాల్గొంటానని హన్స్‌రాజ్ గంగారాం వెల్లడించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ఓటమి ఖాయమని అభిప్రాయపడ్డారు. విమోచన దినోత్సవాన్ని అధికారంకంగా నిర్వహించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను ప్రభుత్వం మభ్యపెడతుందన్నారు. బీజేపీ నగర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు, బీజేవైఎం నగర అధ్యక్షులు వినయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చత్తీస్‌గఢ్‌లో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలి

పౌర హక్కుల సంఘం డిమాండ్



శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 18 ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్ ప్రజాస్వామిక హక్కుల వాతావరణాన్ని నెలకొల్పాలని, కేంద్ర రిజర్వు పోలీసులు చేస్తున్న అత్యాచారాలను నిలిపివేయాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఎన్ఎండిసిని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలను విరమించుకోవాలని సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉపాధ్యక్షుడు వి.రఘునాద్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పిఎం రాజు తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో ముఖంద్ స్టీల్ కంపెనీ 1992లో ప్రారంభమైందని ఈ కంపెనీని ఎన్ఎండిసిగా మారేందుకు రైతుల నుంచి ప్రభుత్వం భూములను గుంజుకుని వారికి ఏలాంటి నష్ట పరిహారం చెల్లించడం లేదని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఎండిసిని ప్రైవేటీకరించరాదని రైతులు చేస్తున్న ఉద్యమానికి వారు మద్దతు ప్రకటించారు. రైతులు కోల్పోయిన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించాలని, ఏకరంకు 60 వేల నుంచి లక్ష రూపాయలు వరకు నష్టపరిహారం చెల్లించాలని, బస్తర్ జిల్లాలోని ఒక గ్రామంలో బాలికల వసతి గృహంలో 111వ బెటాలియన్‌కు చెందిన వంద మంది సిఆర్‌పిఎఫ్ బలగాలు రక్షా బంధన్ పేరుతో చోరబడి రాఖీలు కట్టించుకుని ఆయుధాలు ధరించి డ్యాన్సులు చేశారని వారు ఆరోపించారు. బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన సిఆర్‌పిఎఫ్ బలగాలపై కేసులు నమోదు చేయాలని, చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 12,13 తేదీలలో ఛత్తీస్‌ఘడ్‌లోని పలు అంశాలను సేకిరంచి నిజనిర్ధారణ నివేదికను తయారు చేయడం జరిగిందని వారు వివరించారు.

పిల్లల మరణాలకు కారణం ఏమిటో స్పష్టంగా చెప్పండి

యుపి సిఎం ఆదిత్యనాథ్‌కు హైకోర్టు అక్షింతలు

అలహాబాద్, ఆగస్టు 18 : గోరఖ్‌పూర్‌లోని బిఆర్‌డి మెడికల్ కళాశాలలో చిన్నారులు పెద్ద సంఖ్యలో మృతి చెందడంపై అలహాబాద్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. పిల్లల మరణానికి గల కారణం ఏమిటో స్పష్టంగా చెప్పాలని శుక్రవారం అలహాబాద్ హైకోర్టు యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

బిఆర్‌డి మెడికల్ కళాశాల ఆసుపత్రిలో ఈనెల 10,11 తేదీల్లో కేవలం 48 గంటల వ్యవధిలోనే 30 మంది చిన్నారులు మృతి చెందారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. చిన్న పిల్లల మరణాలకు జ్వరాలే కారణమని ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నియమించి కమిటీ వెల్లడించింది. దీంతో అలహాబాద్ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. ఈ



దుర్ఘటనపై దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ జయాశంకర్ తివారీతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. సామాజిక కార్యకర్త, న్యాయవాది డా.నూతన ఠాకూర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆక్సీజన్ అందక పోవడం వల్లనే పెద్ద ఎత్తున మరణాలు చోటుచేసుకున్నట్లు మీడియాలో వెలుగుచూసిన వాస్తవాలను మరుగుపరచేందుకు ప్రభుత్వ ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయనీ, దోషులను కాపాడే ప్రయత్నాలు జరుగుతు న్నాయని నూతన్ ఠాకూర్ తన పిటిషన్‌లో ఆరోపించారు.

వాస్తవాలు వెలుగుచూసి, దోషులకు శిక్ష పడాలంటే న్యాయవిచారణకు ఆదేశించాలని కోర్టును పిటిషన్‌దారు కోరారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయ రాదంటూ హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలయ్యేలా చూడాలని కూడా నూతన్ ఠాకూర్ కోర్టును కోరారు.

ఢిల్లీ యువతిపై అత్యాచార ఘటనలో నలుగురి అరెస్టు

నిందితులకు రెండు వారాల రిమాండ్

హైదరాబాద్, (పంజగుట్ట) ఆగస్టు 18, ప్రభాతవార్త: హైదరాబాద్‌ను చూసేందుకు వచ్చిన ఢిల్లీ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డ ఓ వ్యకితో పాటు అతనికి సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన ఓ యువతి ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌కు వచ్చి బంజారాహిల్స్‌లోని ఓయో హోటల్‌లో బస చేసింది. నగరాన్ని చూసేందుకు వచ్చిన ఆ యువతిపై అదేరోజు అర్ధరాత్రి దాటిన తరువాత అదే హోటల్‌లో బసచేసిన వంశీకృష్ణారెడ్డి (32) అనే యువకుడు తుపాకి చూపించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ యువతి బస చేసిన గదికి పక్కనే వున్న మరో గదిలో దిగిన వంశీకృష్ణారెడ్డి పథకం ప్రకారం ఆ యువతిని మద్యం మత్తుకు గురిచేసి అత్యాచారానికి ఒడిగట్టాడు. నెల్లూరు జిల్లాకు చెందిన రియల్టర్ అయిన ఇతను ఆ యువతిపై అత్యాచారం చేయగా ఆ సమయంలో ఇతని సహచరులు నెల్లూరుకే చెందిన షబ్బీర్ (45), మహేందర్‌రెడ్డి (30), అశోక్ (26)లు సహకరించారు. అత్యాచారం చేసిన తరువాత దీనిపై ఎవరికైనా ఫిర్యాదు చేస్తే చంపేస్తానని ఆ యువతిని వంశీకృష్ణారెడ్డి బెదిరించాడు. దీంతో ఆ యువతి మొదట భయపడి ఆ తరువాత తన సహచరులతో కలిసి గురువారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి వంశీకృష్ణారెడ్డితో పాటు అతని అనుచరులను శుక్రవారం నాడు అరెస్టు చేశారు. వీరిపై ఐపిసి 376, 354, 342, 506, రెడ విత్ 109 సెక్షన్లు నమోదు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా దీనిపై విచారించిన న్యాయమూర్తి వీరిని రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం అందరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

23న సిబిఐ ఎదుట హాజరుకా వాల్సిందే ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ కేంద్రమంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ నెల 23న సిబిఐ ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఐఎన్ఎక్స్ కేసులో తనను కావాలని ఇరికించారని కార్తీ చిదంబరం చేసిన వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అభివృద్ధి మండలి(ఎఫ్ఐపిబి) అనుమతుల పేరుతో తనను వేధిస్తున్నారని ఆయన వాదించారు. తన తండ్రి కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరంను రాజకీయంగా లక్ష్యం చేసుకుని ఇదంతా చేస్తున్నారన్న కార్తీ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

కార్తీ తరఫు న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం వాదిస్తూ ప్రధాన రాజకీయ నేతల



బంధువులను లక్ష్యంగా చేసుకోవడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. తాను అమాయకుడినని కార్తీ చేస్తున్న వాదనలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జెఎస్ ఖేహర్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. సిబిఐ ఎదుట హాజరు కానక్కర్లేనంత మంచివాడినని చెప్పాలనుకుంటున్నారా అంటూ నిలదీసింది. దీనిపై స్పందించిన కార్తీ సిబిఐ ఎదుట హాజరుకావడంపై తనకు భయం లేదని, అయితే తనకు రక్షణ కావాలని కోరారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు సిబిఐ ఎదుట హాజరయ్యేటప్పుడు న్యాయవాదిని తీసుకు వెళ్లేందుకు అనుమతిచ్చింది. అయితే విచారణ సమయంలో వినికిడి దూరంలో న్యాయవాదిని ఉంచుకోకూడదని స్పష్టం చేసింది.

వీసాల పేరుతో మోసం

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 18 ప్రభాతవార్త: విదేశాల్లో ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తానని చెప్పి ఆమాయకుల వద్దనుంచి ఓ వ్యక్తి రూ.30లక్షల వసూలు చేసి పరారైన సంఘటన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎం గౌరీ అనే వ్యక్తి పంజాగుట్టలో గల్ఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ పేరుతో ఓ కన్సల్టెన్సీని ప్రారంభించాడు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తానని ప్రకటనుల ఇచ్చి వంద మంది నుంచి ఒకొక్కరి వద్ద రూ.30వేలు వసూలు చేశాడు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అడ్రస్‌కు కన్సల్టెన్సీ నుంచి వచ్చినవన్నీ పత్రాలు ఫేక్ అంటూ లెటర్‌లు రావడంతో అభ్యర్థులు ఖంగుతిన్నారు. దీంతో బాదితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హౌరా - కన్యాకుమారి ప్రత్యేక రైలు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని హౌరా నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. విజయవాడ మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుందన్నారు. హౌరా నుంచి కన్యాకుమారి (05906) రైలు ఈ నెల 19న శనివారం హౌరాలో 6:05 గంటలకు బయలుదేరి రెండవ రోజు 9:50 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది. ఒక ఎసీ టు టయర్, మూడు ఎసీ త్రి టయర్, పదకొండు స్లీపర్‌క్లాస్, నాలుగు జనరల్ సెకండ్ క్లాస్, రెండు లగేజీ బోగీలతో బర్ధమాన్, దుర్గాపూర్, అసన్‌సోల్, ఆద్ర జంక్షన్, బంకుర, మిధన్‌పూర్, హిజ్జి, బాలసోరి, భద్రాఖ్, కటక్, భువనేశ్వర్, కుర్ధారోడ్, బ్రహ్మాపూర్, పలాస, శ్రీకాకుళంరోడ్, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, ఎలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కట్‌పాడి, జోలార్‌పేట, సలీమ్, ఎరోడ, తిరుపూర్, కోయంబత్తూర్, పల్‌ఘాట్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనూర్, కోల్లం, త్రివేండ్రం, నాగర్‌కాయల్‌స్టేషన్ మీదుగా బయలుదేరుతుంది.

కేటరింగ్ తనిఖీల్లో 16.5లక్షలు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన క్యాటరింగ్ నిర్వహణపై చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో 16.5 లక్షల రూపాయలను జరిమానా రుసుం కింద వసూలు చేసింది. క్యాటరింగ్ యూనిట్లతో పాటు సంస్థల స్థాపనలో ప్రత్యేక తనిఖీలను రైల్వే అధికారులు నిర్వహించారు. జూలై 26వ తేదీ నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు ఈ తనిఖీలను నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో అక్రమంగా క్యాటరింగ్ నిర్వహిస్తున్న పలు సంస్థల పై కేసులు నమోదు చేయడంతో జరిమానా కింద 16,34,791 రూపాయలను వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక తనిఖీల్లో 397 యూనిట్లను తనిఖీ చేసి 5,21,190 రూపాయల జరిమాను విధించినట్లు చెప్పారు. 199 చిన్న గది కార్లను కూడా తనిఖీ చేశారు. వీటిపై 3,83,595 రూపాయల జరిమానాగా విధించారు. అనధికారిక క్యాటరింగ్‌లపై 934 కేసులు నమోదు వీరి నుంచి 7,30,006 రూపాయలను జరిమానా కింద వసూలు చేసినట్లు చెప్పారు.

అదనపు స్టాప్‌ల ఏర్పాటుకు రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం


హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక స్టాప్‌లను ఏర్పాటు చేశారు. ఈ స్టాప్‌ల ఏర్పాటుకు రైల్వే మంత్రిత్వశాఖ నుంచి ఆమోదం లభించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ప్ర యోగాత్మకంగా చేపట్టిన అదనపు స్టాప్‌ల ఏర్పాటు ఆరు నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు. ప్రత్యేక స్టాప్‌ల వద్ద రైళ్లు రెండు నిమిషాల పాటు ఆగి తిరిగి బయలుదేరుతాయని తెలిపారు. ప్రధానంగా చెన్నయ్ ఎగ్మోరే - జోదాపూర్ - చెన్నయ్ ఎగ్మోరే (22663, 22664), హెచ్ఎస్.నాందేడ్ - సంత్రగచ్చి - హెచ్ఎస్.నాందేడ్ (12767, 12768) ఎక్స్‌ప్రెస్‌లు చంద్రాపూర్ వద్ద స్టాప్‌ను ఏర్పాటు చేశారు. ఇది సెప్టెంబర్ 4వ తేదీ నుంచి అమ లవుతుందన్నారు. అదే విధంగా అహమాబాద్ - చెన్నయ్ - అహమాబాద్ (12655, 12656) నవ జీవన్ ఎక్స్‌ప్రెస్‌ను పుల్‌గాన్ వద్ద రెండు నిమిషాలు ఆగి తిరిగి బయలుదేరుతుంది. ఈ ప్రత్యేక స్టాప్ ఈ నెల 31 నుంచి అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.

రూపు మార్చుకుంటున్న స్వైన్ ఫ్లూ

ఎలాంటి వాతావరణానికైనా తట్టుకునే వైరస్- తెలంగాణలో హై అలర్ట్

శంషాబాద్ విమానాశ్రయంలో స్క్రీనింగ్ సెంటర్ - చికున్‌గున్యాపైన దృష్టి సారించిన ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: స్వైన్ ఫ్లూ రూపుమార్చుకుంటోంది. ఇప్పటిదాకా కేవలం చలి తీవ్రతకు మాత్రమే విజృంభించే లక్షణం కలిగి ఉన్న ఈ వైరస్ ఎలాంటి వాతావరణంలోనైనా ప్రభావం చూపేవిధంగా తయారవుతోంది. ఇప్పటి వరకూ కాలిఫోర్నియా స్ట్రెయిన్‌గావ్యాప్తిలో ఉన్న ఈ వైరస్ ఇప్పుడు మిషిగాన్ స్ట్రెయిన్‌గా కొత్త అవతార మెత్తుతోంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలుగు చూస్తున్న ఈ తరహాకేసులతో వైద్యులు సైతం ఆశ్చర్య పోతున్నారు. ఈ మార్పుపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు లోతుగా అధ్యయనం చేస్తు న్నారు. దీనిపై నిమ్స్‌డైరెక్టర్ డా.మనోహర్‌ను ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించారు. దేశంలో తొలి సారిగా 2009లో హెచ్1 ఎన్1 అనే ఇన్‌ఫ్లూయింజా అనే వైరస్ వెలుగులోకి వచ్చినప్పుడు భారీ స్థాయిలో ప్రాణనష్టం వాటిల్లింది. ఇది ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుని మిషిగాన్ స్ట్రెయిన్‌గా రావడంతో ప్రజలపై ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపుతుందనేది వైద్యవర్గాలలో ఆందోళన కలిగిస్తోంది. అయితే, ఈ వైరస్ చలికాలంలోమరింత తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉండ టంతో



అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. కాగా, గతంలోనూ వేసవికాలంలో స్వైన్ ఫ్లూకారక వైరస్ విజృంభించింది. ఇదిలా ఉండగా, ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 1520 స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా, గడచిన 14 రోజుల్లోనే 42 మందిలో గుర్తించడం గమనార్హం. వీటిలో ఇప్పటికే 17 మంది మృత్యువాత పడగా, ఈ సంఖ్య రాజధాని హైదరాబాద్‌లోనే అధి కంగా ఉండటం ప్రస్తావనార్హం. ఈ నేపథ్యంలో తెలం గాణలో వైద్య, ఆరోగ్యశాఖ హై అలర్ట్ ప్రకటించింది. ఈ మేరకు ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు వురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చేవారి ద్వారా ఈ వైరస్ భారీగా వేగంగా విస్తరించే అవకాశం ఉన్నందున శంషాబాద్ విమానాశ్రయంలోనే అత్యాధునిక స్క్రీనింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మరోవైపు, స్వైన్ ఫ్లూవ్యాధి విజృంభించకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలలోని ప్రధాన ఆసుపత్రులు మొదలు గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వైన్ ఫ్లూకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుతున్నారు. ఆసుపత్రికి వచ్చే ఎవరినైనా అన్ని పరీక్షలు నిర్వహించాలనీ, ఒకవేళ స్వైన్ ఫ్లూ లక్షణాలు కనిపించిన పక్షంలో రక్త నమూ నాలను ఐపిఎంకు పంపడంతో పాటు ఆ వ్యక్తి వివరాలను ప్రత్యేకంగా ఉంచాలని వైద్యా సిబ్బం దికి,సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తి ప్రైవేటు ఆసుపత్రిలో చేరడానికి అంగీకరించనిపక్షంలో రాజధానిలోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కోరుతున్నారు. అన్ని ఆసుపత్రులలోని వైద్యులు కూడా స్వైన్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బోధనా కళాశాలలు, జిల్లా,ఏరియా ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నారు. అవసరమైనన్ని మెడికల్ కిట్లు ప్రైవేటు ఆసుపత్రులలో కూడా పంపిణీ చేశారు. అలాగే, వ్యాధి నిర్ధారణకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగానే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత వర్షాకాల సీజన్ కావడంతో ప్రభుత్వం చికున్‌గున్యాపై సైతం దృష్టి సారించింది. గత ఏడాది హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో 71 చికున్‌గున్యా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది కేవలం గత నెలలోనే 13 కేసులు నమోదు కావడం గమనార్హం. వీటిలోనూ ఎక్కువగా హైదరాబాద్‌లోనే పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో చికున్‌గున్యా నియం త్రణపై కూడా ప్రజల్లో విస్తృత అవగాహన కలిగిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆసుపత్రులు, కమ్యూనిటీ, అర్బన్ హెల్త్ సెంటర్లలో నిర్ధారణ కిట్లతోపాటు మందులను సైతం అందుబాటులో ఉంచింది.

బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక

జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశంలో కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త: జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరుగకుండా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక డ్వామా హాల్‌లో బాల్య వివాహాల నిరోధంపై నిర్వహించిన జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా ఆయనతో పాటు జిల్లా ఎస్పి జివిజి అశోక్‌కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్-2 సయ్యద్ ఖాజా మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లాలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తోందన్నారు. యంగ్ లైన్స్ అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలో కృష్ణా జిల్లా తరువాత అనంతపురం జిల్లాలోనే బాల్యవివాహాలు జరుగుతున్నట్లు గుర్తించారని ఆయన వివరించారు. ఇది ఆందోళనకర అంశమని, బాల్య వివాహాల నిరోధానికి వెంటనే పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాల నిరోధానికి సంబంధించి 442 కేసులు జిల్లాలో నమోదు చేసి అగ్రస్థానంలో వున్నా ఇది సంతోషించే అంశం మాత్రం కాదని, అసలు బాల్య వివాహాలే జరుగకుండా చూడటమే మన బాధ్యత అంటూ భావించా లన్నారు. ఐసిడిఎస్, పోలీస్, రెవెన్యూ, విద్యా శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిరోధంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఈఅంశంలో కీలకపాత్ర పోషించాలని ఆదేశించారు. డ్రాపౌట్ రేట్ చాలా తక్కువగా వుందని, పిల్లలందరూ బడికి వెళ్తున్నారు కాబట్టి చదువు నేర్పడంతో పాటు ఈఅంశంపై కూడా విద్యార్థులను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు చైతన్పర్చి పర్యవేక్షించాల్సిందిగా ఆయన ఆదేశించారు. జిల్లాస్థాయిలో ఈఅంశంపై వర్క్‌షాపు నిర్వహించాలని ఐసిడిఎస్‌ను ఆదేశించారు. అదేవిధంగా మండలాల్లో కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని, పాఠశాలల్లో పిల్లల మధ్య కూడా ఈఅంశంపై చర్చ సాగేలా చూడాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని, తహసీల్దార్, సూపర్‌వైజర్, పోలీస్, సర్పంచులు బాల్య వివాహాల నిరోధానికి కలిగిన అధికారాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. ప్రతి సిడిపిఓ కూడా ఇలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా, జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని, 1098, 100కు ఫోన్ చేసి సమాచారం అందించినా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయానికి కూడా సమాచారం ఇవ్వవచ్చునన్నారు. ఇప ్పటికే బాల్య వివాహాలు రద్దు అయిన వారికి పునరావాసం కల్పిస్తామని, నిర్భయ నిధులు విడుదలయ్యాయని, వాటిని కూడా బాధిత మహిళల కోసం వినియోగిస్తామన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ వెనుకబాటుతనం, ఆర్థిక పరిస్థితులు, అవగాహన లేమి కారణంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన తెచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని, పోలీస్‌శాఖ నుండి వందశాతం వాటిని నిరోధించేలా చర్యలు చేపడ్తామన్నారు. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా భావించి ప్రతి ఒక్కరు వాటి నిరోధానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, మొదట నిరోధించడానికి తరువాత వాటిని రద్దు చేయడంపై కూడా దృష్టిని సారించాలన్నారు. బాల్య వివాహానికి బాధ్యులైన వారందరు కూడా శిక్షార్హులేనని, 2 సంవత్సరాల జైలుశిక్ష, దాదాపు లక్ష రూపాయల జరిమానా, లేదా రెండూ కలిపి విధించే అవకాశం వుందన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఈకేసులకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. జెసి-2 మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో ముందుగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ ఫ్యాకల్టీ డాక్టర్ పృథ్వీకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యంగ్‌లైన్ సంస్థ సర్వే ఫలితాలను వివరించారు. రాష్ట్రంలో 26శాతం బాలికలకు 18 ఏళ్లలోపే వివాహాలు జరుగుతున్నాయని, 40 శాతం బాలికలు 18 ఏండ్లకే తల్లులు అవుతున్నారని, బాలురలో 72 శాతం మంది నిర్ణీత వయస్సు కంటే ముందే పెళ్లిళ్లు చేసుకుంటున్నారని వివరించారు.

రాష్ట్రంలో కృష్ణా, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నం జిల్లాలు బాల్య వివాహాల్లో మొదటి నాలుగు స్థానాల్లో వున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి శ్యామల, డిఆర్‌డిఏ పిడి వెంకటేశ్వర్లు, ఎస్‌ఎస్‌ఏ పిఓ సుబ్రహ్మణ్యం, డిపిఓ సుధాకర్‌రెడ్డి, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన భక్తులతో

శ్రీవారి హుండీ రూ.3.01 కోట్లు ఆదాయం

తిరుమల,ఆగస్టు 18 ప్రభాతవార్త: కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని దర్శనానికి విచ్చేసిన భక్తుల రద్దీ శుక్రవారం కూడా కొనసాగింది. ఉదయం 5గంటలకు సర్వదర్శనానికి వైకుంఠం-2లోని 28కంపార్టుమెంట్లులో భక్తులు వుండి 8గంటలు కేటాయించారు..సాయంత్రానికి ఈ రద్దీ కొనసాగుతుండటంతో వైకుంఠం-2లోని 31కంపార్టుమెంట్లుభక్తులతో నిండిపోయి స్వామివారి దర్శనానికి 10గంటలు కేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలకు 50,744మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించారు. రాత్రివరకు 78వేలమందికి దర్శన భాగ్యం కల్పించారు. పెరిగినభక్తులతో శ్రీవారిహూండీ ఆదాయం 3.01కోట్లు చేకూరింది.

అధ్యాపకుడు హార్షవర్ధన్‌రెడ్డికి జపాన్ ఆహ్వానం



తిరుపతి,ఆగస్టు 18 ప్రభాతవార్త: తిరుపతికి సమీపంలోని శ్రీ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఎంబిఏ విభాగాధిపతి ఎన్‌బి హార్షవర్ధన్‌రెడ్డికి జపాన్ ఆహ్వానం అందింది. సెప్టెంబర్ 2వతేదీ టోక్యోలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం అందింది. మీయిజి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "గ్లోబల్ బిజినెస్ లీడర్‌షిప్ అండ్ సస్టయినబులిటి"అనే అంశంపై జరిగే సదస్సులో పాల్గొనమని కోరుతూ నిర్వాహకులు డాక్టర్ సోయియాన్‌కిమ్ లేఖపంపారు. ఈ సదస్సులో ఆయన ఇన్నోవేషన్ అండ్ సస్టయినబులిటి త్రూగ్రీన్ బిజినెస్"అనేఅంశంపై పరిశోధనపత్రం సమర్పిస్తారు. సమాజంలో పర్యావరణంపై అవగాహన పెరుగుతున్నందున పర్యావరణ అనుకూల ఉత్పత్తుల ఆవిష్కరణ ద్వారానే వ్యాపారరంగంలో స్థిరత్వం సాధ్యమన్న భావాత్మక విశ్లేషణతో హార్షవర్ధన్‌రెడ్డి ప్రసంగం చేయనున్నారు. గతంలో ఆయన ఇంగ్లాండ్,మలేషియా, ఇండియాలో జరిగిన 9 అంతర్జాతీయ,10జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.

అధ్వాన్నపు రోడ్లతో ప్రజల అవస్థలు..పెరుగుతోన్న ప్రమాదాలు!

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో అర్‌అండ్‌బి రోడ్లను అన్ని హంగులతో నిర్మిస్తామంటున్న ఆశాఖ తీరు..రోడ్ల పరిస్థితిని చూస్తే తేటతెల్లం అవుతోంది. ప్రధాన రోడ్డలోనే గుంతలు..కంకర తేలి ఉండటం లాంటి నాణ్యత ప్రమాణాల్లేని తీరు విమర్శలకు తావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 26 వేల 837 కిలోమీటర్ల అర్‌అండ్‌బి రోడ్లు ఉన్నాయి. వీటిలో 16 జాతీయ రహదారులు 2 వేల 592 కిలోమీటర్లు..42 రాష్ట్ర రహదారులు 3 వేల 152 కిలోమీటర్లు.. ప్రాంతీయ రోడ్డు 21 వేల 93 కిలోమీటర్లు ఉన్నాయి. అర్‌అండ్‌బి శాఖ అధికారులు చెబుతున్న మాటలకు..క్షేత్రస్థాయిలో ఉన్న రోడ్లకు ఏమాత్రం పొంతనలేదని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. మరో పక్క ఇలాంటి రోడ్లపై ప్రయాణిస్తుంటే తరుచు ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలను సైతం కోల్పోతున్నారని కూడా వారు వాపోతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కోటి వాహనాలు ఉన్నాయి. 2016లో 22 వేల 815 రోడ్డు ప్రమాదాలు జరిగి 7,227 మంది మృతి చెందారు. మరో 23 వేల మంది గాయాలబారిన పడ్డారు. ఈ ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం 2015లోనే రోడ్డు భద్రతా కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. పోలీసు, ఆర్‌అండ్‌బి, విద్యాశాఖలు కలిపి ఈ ప్రమాదాల నివారణకు 'లీడ్ ఏజెన్సీ' ఏర్పాటు చేశాయి. అంతేకాక రోడ్డు భద్రతకు ఒక నూతన విభాగం ఏర్పాటుకు తెలంగాణ సర్కార్ చర్యలు తీసుకుంటోంది. దీనిలో ఎక్సైజ్‌శాఖ, అర్‌అండ్‌బి, రవాణా, పోలీసు శాఖలు ఉంటారు. కాగా రోడ్డు ప్రమాదాలు జరగకండా చేసిన వాహనాల తనిఖీల్లో 2016లో 20 లక్షల 71 వేలు కేసులు నమోదు చేసి..6609 లైసెన్స్‌లు రద్దు చేసి..30 కోట్ల జరిమాని వసలూలు చేశారు.

అలాగే 2017లో ఇప్పటి వరకు 12 లక్షల కేసులు నమోదు చేసి 15.58 కోట్లు జరిమానా వసూలు చేశారు. వీటితోపాటుగా హైవేల మీద అనుమతు లేని లిక్కర్ షాపులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. వీటితో పాటుగా ప్రాథమిక, ఉన్నత విద్యా విధానంలోని సిలబస్‌లతోపాటు అదనపు తరగతుల్లో రోడ్డు ప్రమాదాల మీద పాఠాలు పొందుపర్చాలన్నారు. ఇంతుకు ఓ ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించాలని వారు కోరుతున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి పిల్లకలు రోడ్డు భద్రత, నిబంధనల అనుకరణకు శ్రీకారం చుట్టాలనాను. ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఎస్‌సిఈఆర్‌టితో అధికారులు, విద్యవేత్తలు చర్చలు జరుపుతున్నారు.

ప్రమాద బాధితుల ప్రాణరక్షణకు 2, 3 లెవల్లో కామారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ హైదరాబాద్‌ల్లో ఉన్న ట్రామా కేర్ సెంటర్లను విస్తరించారు. కొత్తగా మరో 10 ట్రామకేర్ సెంటర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. వేగ ప్రమాదాల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్పీడ్ బ్రేకర్స్, మలుపు గుర్తులు ఏర్పాటు చేశారు. 22 ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో మరమ్మతులు చేశారు. మొత్తం 111 ప్రమాద ప్రాంతాలను గుర్తించారు. ఇవికాకుండా ఇంకా ప్రమాదాల నివారణకు వెహికిల్ కమ్యూనికేషన్ విధానం పెంచాలనీ, వాహన వినయోగం తగ్గించి..సైక్లింగ్, బైక్‌లను వినియోగించి సమీప ప్రాంతాలకు ప్రయాణం చేయాలని సూచిస్తున్నారు. టూవీలర్.. ట్యాక్సీల వాడకాన్ని పెంచాలనీ తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా..కాలుష్యం, రద్దీ తగ్గుతుందని కూడా రవాణా శాఖ రంగ నిపుణులు సూచిస్తున్నారు. సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేసి హైదరాబాద్ లాంటి జంట నగరాలతోపాటు..రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ తదితర ముఖ్య పట్టణాల్లో ఐటి హబ్స్, విద్యాలయాల్లోప్లి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. కొత్త రేడియల్ రోడ్స్‌ల్లో సైకిల్ ట్రాక్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఆడవాళ్లంటే అంత చులకనా?

మహిళానేతల సూటిప్రశ్న

మద్యంషాపు తీయకుంటే రేణిగుంట బంద్‌కు పిలుపునిస్తాం: మైనార్టీనేతలు

రేణిగుంట ఆగస్టు 18 ప్రభాతవార్త: ఆడవాళ్ళంటే ప్రభుత్వాధికారులకు చులకనైపోయామని మద్యంషాపు ఎత్తివేయాలని దీక్షలు చేపట్టిన మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. పద్మాటాకీస్ వద్ద సంతకు వెళ్లేమార్గంలో పెట్టిన మద్యంషాపును అక్కడినుండి తొలగించాలంటూ మహిళలు చేస్తున్న దీక్ష శుక్రవారానికి తీవ్రస్థాయికి చేరుకుంది. దీక్షలో కోఆప్షన్‌మెంబర్ మహబూబ్‌భాషా మరికొంతమంది మాలాంకృతులై కూర్చున్నారు. వీరికి వైకాపా సీపీయం సీపీఐ పలుప్రజాసంఘాల మద్దతు లభించింది. ముస్లింలకు అతిపవిత్రమైన శుక్రవారం కావడంతో మహిళలు దీక్షాశిభిరంలోనే నమాజు చేశారు. నమాజు ముగిసిన తరువాత మైనార్టీనేతలు జీకేమునీర్, అమానుల్లా, తదితరులు ఐదుమసీదుల ముత్తవల్లీలతో కలిసి దీక్షాశిభిరం వద్దకు చేరుకుని తమపూర్తిస్థాయి మద్దతును తెలిపారు. మద్యంయాజమాన్యానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ మద్యందుకాణం ఎత్తకుంటే గాంధీబొమ్మసెంటర్‌లో సభపెడతామని హెచ్చరించారు. అంతేకాకుండా రేణిగుంట బందుకు పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. తామంతా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకులం కాదనీ ఐతే ప్రజలకు తమమద్దతు ఉంటుందనీ పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు మంచిపద్ధతి కాదని మద్యంషాపు యాజమాన్యానికి చురకంటించారు. వెంటనే మద్యంషాపును అక్కడినుండి తొలగించాలని డిమాండ్‌చేశారు. లేకుంటే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. సీపీయం పార్టీ ఓవిరమణ, వైకాపానేతలు అత్తూరుహరిప్రసాద్‌రెడ్డి, సుజాత, సీపీఐనేతలు తులసీరాజన్, మైనార్టీనేతలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరన్న మానం కాపాడాడు

తస్లిమ తల్లి అక్కున చేర్చుకుంది..

రేణిగుంట ఆగస్టు 18 ప్రభాతవార్త: కామాందులకాటుకు బలికావాల్సి అభంశుభం తెలియని ఓ మతిస్థిమితంలేని యువతిని రేణిగుంటకు చెందిన పాత్రికేయుడు సత్యరాజ్ కాపాడి పోలీసులకు అప్పగించగా ఆ యువతిని అభయక్షేత్రం నిర్వహకురాలు తస్లిమ అక్కున చేర్చుకుంది. వివరాల్లోకి వెళితే ఓ మతిస్థిమితం లేని యువతి రేణిగుంట బజారులో ఒంటరిగా తిరగడాన్ని గుర్తించిన రామచంద్రపురం మండలానికి చెందిన ఓ యువకుడు పసిగట్టాడు. రేణిగుంటకు చెందిన మరో యువకుడితో జతకట్టి ఆ యువతిని ఎలాగైనా పాడుచేయాలన్న ఉద్దేశంతో తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా రేణిగుంటకు చెందిన సత్యరాజ్ అనే విలేకరి వారి పన్నాగాన్ని గుర్తించాడు. ఆమెను ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చిన సత్యరాజ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ మదన్‌మోహన్ వీరిరువురిని అదుపులోకి తీసుకున్నాడు. యువతిని సిఐ నాగరాజు ఆదేశాలతో స్టేషన్‌రైటర్ ముద్దుకృష్ణ పర్యవేక్షణలో అభయక్షేత్రంలోని తస్లిమకు అప్పగించారు. ఇద్దరి యువకులని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాత్రికేయ విలువలతో పాటు మానవత్వం చాటుకున్న సత్యరాజ్‌ను పలువురు అభినందించారు.

రాష్ట్రవ్యాప్తంగా 300 కోట్ల రూపాయల మందులు పంపిణీ

డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

రేణిగుంట ఆగస్టు 18 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వైద్యసేవల మౌళికసదుపాయాల అబివృద్ధి సంస్థ సంవత్సరానికి 300కోట్ల విలువైన ఔషధాలు అన్నీ ప్రభుత్వ, భోదన, జిల్లా, ప్రాథమిక వైద్యశాలలద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వైద్యసేవల మౌళికసదుపాయాల అభివృద్ధి సంస్థ రాష్ట్రపాలక సంచాలకులు డాక్టర్‌సిపాయిసుబ్రమణ్యం అన్నారు. రాజధాని నగరమైన అమరావతిలో సంస్థ కార్యాలయంనందు రాష్ట్రవైద్య శాఖామంత్రులు డాక్టర్‌కామినేనిశ్రీనివాస్ డాక్టర్‌సిపాయిసుబ్రమణ్యంచేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్‌సిపాయిసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివైద్య భవనాల నిర్మాణం, వైద్యపరికరాల సేకరణ, మందులసరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్ శాఖ పరిధిలో ఉన్న ఆయుర్వేద, హోమియో, యునాని, వైద్యకళాశాలలు, భోదనావైద్యశాలలు, ఇతరవైద్యశాల భవననిర్మాణాలు చేపడతామన్నారు. ఔషధాలు, పరికరాల సరఫరా సేకరణ విధానాల్లో మార్పులు తీసుకొచ్చి వైద్యసేవలు తగిన సమయాల్లో రోగులకు అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. ఇవన్నీ రాబోయేకొద్దినెలల్లో పూర్తవుతాయన్నారు. తమిళనాడులాంటి ఇతరరాష్ట్రాల్లో పాటిస్తున్న ప్రమాణాలకంటే రాష్ట్రంలో వైద్యరంగంనందు మెరుగైన ప్రమాణాలు అందిస్తూ నూతన విధాన రూపకల్పన చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. తనకు ఇంతగొప్ప పదవిని అంతకంటే పెద్దభాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు తన అభినందనలు తెలియజేశారు. ఆయన అడుగుజాడల్లో ఆయన మార్గదర్శంలో ముందడుగు వేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ నూతనఅధ్యక్షుడు లక్ష్మీపతి, సభ్యులు నారాయణరావు, ఉపాధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాద్, ఇండియన్‌మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజారావు, చీఫ్‌ఇంజనీరింగ్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ప్రసాద్, జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



అమరావతిలో మంత్రి కామినేనిశ్రీనివాస్‌తో డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం

అహిర్ యాదవ్ కులాన్ని బిసిలుగా గుర్తించండి

బిసి కమిషన్‌కు ఓవైసి వినతి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో దశాబ్దాలుగా స్థిరనివాసం ఉంటున్న సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన పలు కులాలలను వెంటనే బీసీలుగా గుర్తించాలని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బిఎస్ రాములు, సభ్యులు వి.కృష్ణమోహన్ రావు, జె గౌరీశంకర్‌లను కలిసి వినతి పత్రం సమర్పించారు. రెండువందల ఏళ్ళకు పైగా ఉన్న అహీర్ యాదవ్, గవిలి, సారొల్లు, తదితర కులాలను జీసీ జాబితాలో చేర్చాలని కోరారు. సామాజికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటుతనం ఆధారంగా కులాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుండడాన్ని అసదుద్దీన్ కమిషన్ దృష్టికి తెచ్చారు. ఇతర అనేక ప్రాంతాల నుండి వచ్చిన వారు హైదరాబాద్ నగరంలో దశాబ్దాలుగా స్థిరనివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నారని, ఆయా కులాలను గుర్తించక పోవడం ఏమిటని ఆయన అనాన్రు. మాతృభాష హిందీ అయినంత మాత్రాన ఆ నెపంతో ఆయా కులాలను వెనుకబడిన తరగతులుగా గుర్తించక పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. చాలా కులాలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని వారిని వెంటనే బీసీలుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

నాటిన మొక్కలు బతికేలా రక్షణ చర్యలు

- వచ్చే ఏడాది హరితహారం కోసం నర్సరీలు సిద్ధం చేయాలి
- అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత
- వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీశాఖ అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: వర్షాల్లో అసమానతలు, డ్రై స్పెల్ కొనసాగుతున్న ప్రాంతాల్లో హరితహారం మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లాల అటవీ అధికారులకు ఆ శాఖ ఉన్నతాధికారులు సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణం నేపథ్యంలో ఇప్పటికే నాటిన మొక్కల పరిస్థితులపై సమీక్షించారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాకంటేషన్‌లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు చనిపోతే వెంటనే మార్చి కొత్తవి నాటాలని ఆదేశించారు. ఒకేచోట ఎక్కువ మొక్కలు నాటిన ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటుకు తక్షణ చర్యలకు ఆదేశించారు. గ్రీన్ బ్రిగేడ్‌ల ఏర్పాటును కొనసాగిస్తూ రక్షణ చర్యల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే ఏడాది హరితహారంకోసం ఇప్పటి నుంచే నర్సరీల్లో మొక్కల పెంపకం మొదలు పెట్టాలని, డివిజన్‌కు కనీసం లక్ష మొక్కలు తగ్గకుండా పెద్ద మొక్కలు పెంచాలని ఆదేశించారు. వచ్చే హరితహారం కోసం బయట ప్రాంతాలు, నర్సరీల నుంచి మొక్కలు కొనడం ఉండదని, వీలైనన్ని రకాలు, మంచి ఎత్తులో వచ్చేలా అటవీశాఖ నర్సరీల్లోనే పెంచనున్నట్లు వెల్లడించారు. రహదారుల వెంట ఇరువైపుల చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్‌కు అన్ని వర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ వస్తోందని క్రమంగా ఈ రకమైన ప్లాంటేషన్ పెంచాలని సూచించారు. రోడ్ల వెంట రావి, మర్రి, గుల్‌మోహార్, పెల్టా ఫామ్ చెట్లను నాటాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించినట్లు వెల్లడించారు. అటవీశాఖ మంత్రి జోగు రామన్న జిల్లాల పర్య టనల్లో హరితహారం మొక్కలను పర్యవేక్షిస్తారని, ఎప్పటికప్పుడు తగిన చర్యలు సూచిస్తున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడిం చారు. అర్బన్ ఫారెస్ట్ పార్కులను వీలున్నన్ని పట్టణప్రాంతాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రాంతాల ప్రజలు నిత్యం వాడేందుకు నీలుగా వీటిని రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అటవీ సంపద రక్షణ, వేట నియంత్రణ చర్యలపై చర్చించారు. ఇప్పటికే పెట్టిన కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని, కేంద్ర ప్రభుత్వ వైల్డ‌లైఫ్ క్రైమ్ కంట్రోల్ బోర్డుకు ఎప్పటికప్పుడు కేసుల వివరాలు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అవసరమైన అటవీ భూమిపై ఈ నెల 26న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలి పారు. 215 రోడ్ల నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమతులపై చర్చించనున్నారు. వాటర్‌గ్రిడ్, కాలేశ్వరం ప్రాజెక్టులు, అటవీ భూమి బదలాయిం పుల పురోగతిపై సమీక్ష చేపట్టనున్నారు. ఈ సమావేశంలో అటవీ సంరక్షణ అధికారి పికె ఝూ, ప్రధాన అటవీ సంరక్షణ అధికారి (వైల్డ్‌లైఫ్) డాక్టర్ మనోరంజన్ భాంజా, అదనపు అటవీ సంరక్షణ అధికారులు, అన్ని జిల్లాల అటవీ అధికారులు పాల్గొన్నారు.

'సింగరేణి కార్మికులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న కెసిఆర్'

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: సింగరేణి కార్మికుల ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కహామీ నెరవేర్చలేదని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గాంధీభవన్‌లో టిపిసిసి సింగరేణి సబ్ కమిటీ సమావేశం జరిగింది. మాజీ విప్ గండ్ర వెంకటరమణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉత్తమ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులను టిఆర్ఎస్ మోసం చేసిందని రాబోయే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాల విషయంలో టిఆర్ఎస్ పెద్ద ఎత్తున మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎలాంటి లేదన్నారు. ఎన్నికల వస్తుండడంతో ఆదరబాదరగా వారసత్వ ఉద్యోగాల జీవో ఇచ్చారని, తిరిగి తెలంగాణ జాగృతి వారితో కోర్టులో కేసు వేయించి అది కొట్టివేసేలా కుట్రలు చేశారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలోనూ ఇలాగే మోసం చేశారని అన్నారు. కార్మికుల ఇళ్లు కట్టిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇలా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. అనంతరం సబ్‌కమిటీ చైర్మన్ గండ్ర వెంకటరమణరెడ్డి, కన్వీనర్ జనక్‌ప్రసాద్‌లు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 21న ఎన్నికల షెడ్యూల్డ్ వచ్చాక వినాయక నిమజ్జనం అయిపోగానే టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సింగరేణి యాత్ర చేపడతారని వివరించారు. ఈ యాత్రలో జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, వనమా వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ అనుబంధ బొగ్గగని కార్మిక సంఘం ఓడిపోవడం తథ్యమని, ఐఎన్‌టియుసి విజయం కాయమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, టిపిసిసి ఉపాధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, రేగ కాంతారావు, అధికార ప్రతినిధి గోసుల శ్రీనివాస్ యాదవ్, ఘంట సత్యనారాయణరెడ్డి, ఆర్.ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లధనం వెలికితీస్తున్నారా.. బయటకు పంపిస్తున్నారా.. : సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: దేశం నుంచి బయటకు వెళ్ళిన నల్లధనాన్ని వెనక్కి తెప్పించి ప్రజలలందరికీ పంపిణీ చేస్తానని ప్రకటన చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం ఆరో పించింది. నల్లధనా న్ని వెలికి తీస్తున్నారా లేక దేశం నుంచి బయటకు పంపిస్తున్నారానే అనుమానాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడైన ఆదాని కుటుంబం దేశం నుంచి నల్లధ నాన్ని వివిధ రూపాల్లో బయటకు తరలించిందని ఆరోపించారు. ఈ విషయాన్ని ఎకనామిక్, పొలిటికల్ వీక్లీ పరిశోదన నివేదిక బట్టబయలు చేసిందన్నారు. ఇంతకన్నా పెద్ద కుంభకోణం దేశంలో మరోకటి లేదనే విమర్శించారు. నల్లధనాన్ని విదేశాలకు తరలిస్తున్న ఆదాని కుటుంబంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోలే ఇది ప్రధాని కనుసన్నల్లోనే జరిగినట్లు భావించాల్సి వస్తుందన్నారు. నల్లధనాన్ని వెలికితీస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న భారత ప్రభుత్వం ఆదాని కుటుంబంపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల నల్లధనాన్ని వెలికి తెచా ్చమని కేంద్రం ప్రకటించి ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. 65 లక్షల కోట్ల రూపాయల నల్లధనం వివిధ రూపాల్లో విదేశాల్లో ఉన్నట్లు అనేక సంస్థలు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల నల్లధనం వెలికి వస్తుందని ప్రకటించి కేంద్రం ఆబా సుపాలైందని ఎద్దేవా చేశారు. నోట్ల రద్దుతో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులపై ప్రభావం పడి ఉత్పత్తి రేటు తగ్గిపోయిందన్నారు. ఉన్న ఉద్యోగాలు పోయి నిరుద్యోగం పెరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా మరో దొడ్డి దారిన దేశం బడా కార్పొరేట్ సంస్థలు వివిధ రూపాల్లో నల్లధనాన్ని తరలిస్తూనే ఉన్నాయన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి తీవ్ర కలిగిస్తున్నాయన్నారు. ఆదాని కుటుంబానికి సంబంధించిన సాక్ష్యాదారాలతో సహా నివేదికలు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపో వడంతో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దేశీయ ఉత్పత్తికి నష్టం కలిగిస్తున్న నల్లధనం తరలింపును ఆరికట్టేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ తొమ్మిదిన జాతీయ స్థాయిలో లోక్ అదాలత్

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కోర్టుల్లో దీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం ప్రతీ ఏడాది సెప్టెంబర్ నెలలో నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్ ఈసారి సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన జరుగుతుందని ఎపి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి, జిల్లా సెషన్స్ జడ్జి బి.ఆర్ మధు సూదన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌అదాలత్ నిర్వహణకోసం తెలంగాణతోపాటు ఎపిలోని అన్నికోర్టులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. ఇదే సమయంలో బీమా సంస్థలు, బ్యాంకులతో మాట్లాడుకుని ఇందులో పాల్గొనేలా చూడాలని ఆయన కోరారు. ఈ లోక్ అదా లత్‌ను కోర్టు కేసులు ఎదుర్కొంటున్న ప్రజలు వాడుకోవాలని ఆయన కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం ఈ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విండీస్‌తో డే-నైట్ టెస్టులో

సెంచరీలతో కదం తొక్కిన రూట్, కుక్



బర్మింగ్‌హామ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి డే-నైట్ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ 156బంతుల్లో 21ఫోర్ల సాయంతో 118పరుగులు చేసి సెంచరీతో చెలరేగగా, మాజీ కెప్టెన్ అలెస్టర్ కుక్ 186బంతుల్లో 18ఫోర్ల సాయంతో సెంచరీ సాధించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 3 వికెట్లు కోల్పోయి 348 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ స్టోన్‌మన్ (8), వెస్ట్‌లె (8) స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. దీంతో 39 పరుగులకే ఇంగ్లాండ్ 2 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రూట్‌తో కలిసి కుక్ అదుభుతమైన ఇన్నింగ్స్ నిర్మించాడు. దీంతో లంబచ్ విరామానికి ఇంగ్లాండ్ 2 వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేసింది. లంచ్ విరామ అనంతరం వీళ్లిద్దరూ విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎందుర్కొని స్కోరు బోర్డుని పరుగెత్తించారు. ఈ క్రమంలోనే రూట్ 139 బంతుల్లో 13వ టెస్ట్ సెంచరీ పూర్తి చేసుకోగా, టీ విరామం తర్వాత అలెస్టర్ కుక్ కూడా సెంచరీ నమోదు చేశాడు. టెస్టుల్లో అలెస్టర్ కుక్‌కి ఇది 31వ సెంచరీ. తొలి రోజు 136 పరుగుల వద్ద జో రూట్ అవుటవ్వగా, కుక్ మాత్రం 153 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

భారత్ పర్యటనకు వచ్చే ఆస్ట్రేలియా జట్టులో

స్టార్క్‌కు దక్కని చోటు



సిడ్నీ: సెప్టెంబర్ 17 నుంచి భారత్, ఆస్ట్రేలియాల మధ్య మొదలయ్యే వన్డే, టీ20 సిరీస్ కోసం భారత పర్యటనకు వచ్చే జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా శుక్రవారం ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా 5 వన్డేలు, 3 టీ20లు ఆడనుంది. వన్డే, టీ20 మ్యాచ్‌ల కోసం విడివిడిగా జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. జేమ్స్ ఫాల్కనర్, నాథన్ కౌల్టర్ నీల్‌లు మరోసారి టీమ్‌లోకి వచ్చారు. గాయంతో బాధపడుతున్న ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్‌కు భారత పర్యటనలో చోటు దక్కలేదు. గాయం నుంచి కోలుకున్నప్పటికీ నవంబర్‌లో ప్రారంభకానున్న యాషెస్ సిరీస్ కోసం స్టార్క్‌కు విశ్రాంతి కల్పించినట్లు బోర్డు ప్రతినిధులు తెలిపారు.

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 11వరకు భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఈ సిరీస్ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన మోయిసెస్ హెన్రిక్స్, మిచెల్ స్టార్క్, క్రిస్ లిన్, జాన్ హేస్టింగ్స్, జేమ్స్ పాటిన్‌సన్‌లకు జట్టులో చోటు దక్కలేదు. మరోవైపు పేసర్లు జేమ్స్ ఫాల్కనర్, నాథన్ కౌల్టర్ నైల్, ఆల్‌రౌం డర్లు ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్ వన్డే జట్టులో చోటు కల్పించింది. వన్డే, టీ20 జట్లకు స్టీవ్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఐదు వన్డేల సిరీస్‌కు చెన్నై, బెంగుళూరు, నాగపూర్, ఇండోర్, కోల్‌కతా ఆతిథ్యమిస్తుండగా, టీ20 సిరీస్‌కు హైదరాబాద్, రాంచీ, గౌహతి ఆతిథ్యమిస్తున్నాయి. ప్రస్తుతం కోహ్లీసేన లంక పర్యటనలో ఉండగా, ఆస్ట్రేలియా జట్టు బంగ్లాదేశ్ పర్యటనలో ఉంది.

వన్డే జట్టు: స్టీవ్‌స్మిత్ (కెప్టెన్), వార్నర్ (వైస్ కెప్టెన్), ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్స్, జేమ్స్ ఫాల్కనర్, అరోన్ ఫించ్, హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూవేడ్, అడమ్ జంపా.

టీ20 జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), వార్నర్ (వైస్ కెప్టెన్), జాసన్ బెహ్రెన్ డోర్ఫ్, డాన్ క్రిస్టియన్, నాథన్ కౌల్టర్ నైల్, కమిన్, అరోన్ ఫించ్, ట్రావిస్ హెడ్, మోయిస్ హెన్రిక్స్, మ్యాక్స్‌వెల్, టిమ్ పైని, కేన్ రిచర్డ్‌సన్, అడమ్ జంపా

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి: దినకర్‌బాబు

ప్రారంభమైన రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు



శుక్రవారం క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శాట్స్‌ఎండి ఎ.దినకర్‌బాబు, చిత్రంలో భారత ఖోఖో సంఘం కోశాధికారి వై.శ్రీనివాస రావు తదితరులు

ఫతేమైదాన్,ఆగస్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ ఖోఖో సంఘం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో 51వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల, మహిళల, ఖోఖో పోటీలు శుక్రవారం ప్రారంభమైయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ శాట్స్ ఎండి ఎ.దినకర్‌బాబు విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడ అయినా ఖోఖోను అందులో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఖోఖోను చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతంలో క్రీడలకు పెద్దపీట వేయడం జరుగుతుందని చెప్పారు. వివిధ జిల్లాల్లో నూతన స్టేడియాలను నిర్మించేందుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. త్వరలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జిల్లాల్లో కోచ్‌లను నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సరూర్ నగర్ స్టేడియాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఖోఖో క్రీడలకు తెలంగాణ శాట్స్ సహకరిస్తుందని శాట్స్ ఎండి దినకర్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భారత్ ఖోఖో సంఘం కోశాధికారి, తెలంగాణ ఖోఖో సంఘం కార్యదర్శి వై.శ్రీనివాస్‌రావు, రంగారెడ్డి జిల్లా క్రీడల అధికారి ఇ.వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు వై.మహేందర్ రావు, సంయుక్త కార్యదర్శులు కె.రామక్రిష్ణ, శ్యామ్ ప్రసాద్, కోశాధికారి ఎన్.క్రిష్ణమూర్తి, ఖమ్మం ఖోఖో సంఘం కార్యదర్శి వీర లంకయ్య, రంగారెడ్డి జిల్లా పియిటీల సంఘం అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఈ పోటీల పర్యవేక్షకులు శాట్స్ కబడ్డీ కోచ్ జ్యోతి శ్వర్, తెలంగాణ పూర్వ 10 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నారు.

మొదటి రోజు పోటీలలో రంగారెడ్డి, కరీంనగర్ శుభారంభం: సరూర్ నగర్ స్టేడియంలో జరుగుతున్న 51 సీనియర్ ఖోఖో చాంపియన్ షిప్‌లో పురుషుల, మహిళల విభాగాల రెండింటిలోనూ రంగారెడ్డి, కరీంనగర్ జట్టు శుభారంభం చేశావి. ఇక్కడ జరిగిన మహిళల మ్యాచ్‌లో కరీంనగర్ 17-2తో ఆదిలాబాద్‌పై, నిజామాబాద్ 9-5తో ఖమ్మంపై, నల్గొండ 5-4తో వరంగల్‌పై, రంగారెడ్డి 13-1తో మెదక్‌పై, మహబూబ్ నగర్‌పై 9-2తో విజయాలు సాధించావి. పురుషుల విభాగంలో రంగారెడ్డి 12-6తో నల్గొండపై, కరీంనగర్ 19-5తో మెదక్‌పై, హైదరాబాద్ 10-7తో మెదక్‌పై, వరంగల్ 11-10తో ఆదిలాబాద్‌పై గెలుపొందాయి.



రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న శాట్స్‌ఎండి దినకర్‌బాబు తదితరులు

తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

ఫతేమైదాన్,ఆగస్టు 18 ప్రభాతవార్త: సెంట్ పాస్ హై స్కూల్‌లో 31వ సెంట్‌పాస్ వార్షిక తెలంగాణ రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలను శాట్స్ ఎండి డాక్టర్ ఎ.దినకర్‌బాబు ప్రారంభించారు. ప్రతి ఏటా ఈ పోటీలను సెంట్‌పాస్ విద్యాసంస్థ వారు ఘనంగా నిర్వహిస్తున్నారని శాట్స్ ఎండి దిన కర్‌బాబు మాట్లాడుతూ అన్నారు.

టేబుల్ టెన్నిస్ క్రీడా అత్యుత్తమ ప్రధాన్యత క్రీడని ఆయన అన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడలకు మన రాష్ట్రంలో మంచి ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, కార్యదర్శి ప్రకాశ్ రాజ్, సెంట్‌పాస్ ప్రిన్సిపాల్, రాయప్పరెడ్డి, కె.రామక్రిష్ణ, లక్ష్మీకాంతరావు, కె.సంజీవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆ వ్యాఖ్యలు బాధ కలిగించాయి: బోల్ట్



లండన్: ఇటీవల లండన్ వేదికగా ముగిసిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో తన ఆఖరి పరుగులో ఉసేన్ బోల్ట్ అభిమానులను నిరాశపరిచినే సంగతి తెలిసిందే. 4ఇన్‌టూ100 రిలే రేసులో ఆఖరి అంచెలో పరుగెత్తిన బోల్ట్ గాయంతో ట్రాక్‌పై అనూహ్యంగా కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీంతో స్వర్ణంతో కెరీర్‌కు వీడ్కోలు పలకాలన్న బోల్ట్ ఆశలు నెరవేరలేదు. ఈనేపథ్యంలో తన గాయంపై వస్తున్న అనుమానాలపై ఉసేన్ బోల్ట్ సోషల్ మీడియాలో స్పందించాడు. చివరి రేసులో ఉసేన్ బోల్ట్ ట్రాక్‌పై కుప్పకూలిపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తూ వ్యాఖ్యలు చేశారు.

ఈ వ్యాఖ్యలు ఉసేన్ బోల్ట్‌కు ఎంతో బాధ కలిగించాయట. దీంతో తన గాయానికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్‌లను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. గాయం వల్ల రేసు పూర్తి చేయలేకపోయాను. కోలుకోవడానికి మూడు నెలల సమయం పడుతుంది. సాధారణంగా నా వైద్య నివేదికలను వెల్లడించను. కానీ గాయం నిజం కాదంటూ వస్తున్న వదంతులకు ముగింపు పలకాలనే ఇలా చేస్తున్నా, అని ఉసేన్ బోల్ట్ పేర్కొన్నాడు. నా అభిమానులను నేనెప్పుడూ మోసం చేయాలని అనుకోలేదు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో చివరిసారిగా నా అభిమానుల కోసం పరుగెత్తాను. మీ మద్దతుకు ధన్యవాదాలు. గాయం మానేంత వరకు విశ్రాంతి తీసుకుని తర్వాత జీవితానికి స్వాగతం పలుకుతాను అని బోల్ట్ అందులో పేర్కొన్నాడు.

21 నుంచి బ్యాడ్మింటన్ ప్రపంచ కప్

సిద్ధమైన భారత్ షట్లర్లు

పి.వి.రమణ/స్పోర్ట్స్ ప్రతినిధి: గ్లాస్గో వేదికగా ఆగస్టు 21 నుంచి జరగనున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు భారత షట్లర్లు సిద్ధమయ్యారు. ఈసారి టోర్నీలో అందరి దృష్టి భారత్‌పైనే ఉంది. రియో ఒలింపిక్స్‌లో పివి సింధు రజత పతకం సాధించడం....ఇటీవల అంతర్జాతీయ టోర్నీల్లో పురుష షట్లర్లు పతకాలు సాధించడంతో ప్రపంచం మొత్తం భారత షట్లర్ల వైపే చూస్తున్నారు. క్రికెట్‌లో ప్రపంచకప్‌కు ఎంతటి ప్రాధాన్యం ఉంటుందో బ్యాడ్మింటన్‌లో ప్రపంచ ఛాంపియన్‌సిప్స్‌కూ అంతే క్రేజ్ ఉంటుంది. ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులు ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో పోటీ పడతారు. నాలుగు దశాబ్దాల ఘన చరిత్ర ఉన్న ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా ఐదు పతకాలే నెగ్గడం విశేషం. దీనిని బట్టి ఈ టోర్నీ సత్తా ఏంటో ఇప్పటికే మీకు తెలిసి ఉంటుంది. ఈ మధ్య కాలంలో భారత షట్లర్లు అంతర్జాతీయ ఈవెం ట్లలో అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ప్రపంచం మొత్తం భారత బ్యాడ్మింటన్‌పై దృష్టిసారించేలా చేశారు. ఈసారి ప్రపంచబ్యాడ్మింటన్ ఛాంపి యన్స్ నకు భారత్‌నుంచి 21మంది బరిలోకి దిగుతున్నారు. ఈ మెగా టోర్నీకి ఇంత పెద్ద సంఖ్యలో షట్లర్లు అర్హత సాధించడం ఇదే తొలిసారి. అలాగే (పురుషులు, మహిళల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్) విభాగాల్లో క్వాలిఫై అయిన కొద్ది దేశాల్లో భారత్ ఒకటి. కిదాంబిశ్రీకాంత్, సాయి ప్రణీత్, అజయ్ జయరామ్, సమీర్ వర్మ ప్రపంచ ఛాంపియన్ షిప్స్ అర్హత సాధించారు. ఇక మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్,పివి సింధు, రితుపర్ణదాస్,తన్వీలాడ్‌బరిలో ఉన్నారు.

2011 నుంచి వరుసగా పతకాలు సాధిస్తున్న భారత ఆటగాళ్లు: 2011లో జరిగిన ఈ టోర్నీలో గుత్తా జ్వాల-అశ్విని పొన్నప్ప డబుల్స్‌లో కాంస్యం సాధించారు. ఆతర్వాత ప్రతీసారి భారత్ పతకం నెగ్గుతూనే వస్తోంది. 2013, 2014లో పివి సింధు కాంస్యం సాధించగా, 2015లో సైనా నెహ్వాల్ రజతంతో మెరిసింది. ప్రపంచ ఛాంపియన్ షిప్స్‌లో వరుస పతకాల తర్వాత సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతంతో చరిత్ర సృష్టించింది. ఇక, ఈ ఏడాది ఆరంభంలోనే సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ సిరీస్ గెలిచి కెరీర్ బెస్ట్ రెండో ర్యాంక్‌కు దూసుకెళ్లింది. చివరకు ఐదో ర్యాంక్‌తో ఈ ఛాంపియన్‌షిప్స్‌లో బరిలో దిగనుంది. ఇక సైనా ప్రస్తుతం ఫామ్‌లో లేదు. ప్రస్తుతం 16వ ర్యాంకులో ఉన్న ఆమెకు మళ్లీ టాప్ క్లాస్ క్రీడాకారిణిగా నిరూపించేందుకు ఇదే మంచి సరైన సమయం. ఇక ఈటోర్నీకి అర్హత సాధించిన యువ ప్లేయర్లు రితుపర్ణదాస్,తన్వీలాడ్ 46,93 ర్యాంకుల్లో కొనసాగు తున్నారు. మహిళల సింగిల్ లో సైనా, సింధుపైనే ఎక్కువగా ఆశలున్నాయి.

పురుషుల సింగిల్స్ పతకం సాధించి 25 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతారా?

ఇక పురుషుల విషయానికొస్తే ఈ ఏడాది అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ఈసీజన్‌లో పురుష షట్లర్లు మూడు గ్రాండ్ ప్రీ టోర్నమెంట్లతో సహా ఏకంగా ఆరు టైటిళ్లు సాధించారు. ఇందులో రెండు సూపర్ సిరీస్‌లున్నాయి. మూడు అంతర్జాతీయ టోర్నీ ఫైనల్స్‌ల్లో భారత ఆటగాళ్లు పోటీపడ్డారు. రియో తర్వాత నిలకడ తప్పిన కిదాంబి శ్రీకాంత్ వెంటవెంటనే రెండు టైటిళ్లతో మళ్లీ తన ఫామ్‌ని అందిపుచ్చుకున్నాడు. ఒకానొక దశలో 31వ ర్యాంకుకు పడిపోయిన శ్రీకాంత్ అద్భుత ఆటతీరుతో మళ్లీ టాప్-10లోకి దూసుకెళ్లాడు. మరో తెలుగు తేజం సాయి ప్రణీత్ కూడా ఈసీజన్ బాగా కలిసొచ్చింది. ఇక, అజయ్ జయరాం సీజన్‌మొత్తం నిలకడగారాణిస్తున్నాడు. ప్రస్తుతం టాప్-20లో కొనసాగుతున్నాడు. సమీర్ వర్మ టాప్-30లో కొనసాగుతున్నాడు. 1983లో దిగ్గజ షట్లర్ ప్రకాశ్ పదుకొణె కాంస్యం నెగ్గిన తర్వాత పురుషుల విభాగం నుంచిఇప్పటిదాకా భారత్‌కు పతకంరాలేదు. 25ఏళ్లపతక నిరీక్షణకు ఈ సారైనా మనషట్లర్లు ముగింపుపలుకుతారో లేదా ఇంకో 3రోజులు ఆగాల్సిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.